తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం  fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

24-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 237 పేజీలు: 10+4 వెల: 6.50



ఆదివారం గత వారం పుస్తకాలపై విహంగ వీక్షణం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


## మిస్ ఇండియా-యూనివర్స్‌గా రియా సింఘా

జైపూర్‌లో జరిగిన పోటీల్లో జయకేతనం

2లో





# సమష్టి శక్తిలోనే మానవాళి విజయం

## ఐరాస 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'సదస్సులో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్23:** మానవాళి విజయం యుద్ధభూమిలో లేదు... సమిష్టి శక్తిలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచ శాంతి,అభివృద్ధికగాను, అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవసరమన్నారు. న్యూయార్క్‌లని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'ను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు.ప్రపంచ భవిష్యత్తు గురించి అంతర్జాతీయ సమాజం చర్చిస్తునన వేళ... మానవ కేంద్రీకృత విధానాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ క్రమంలో తన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మొత్తం ప్రపంచంతో పంచుకునేందుకు భారత్ సిద్ధం గా ఉందని తెలిపారు. సుస్థిరాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే మానవ సంక్షేమం,ఆహారం,ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరాన్ని ప్రధాని మోడీ గుర్తు చేశారు. భారత దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చినట్లు తెలిపారు. తద్వారా సుస్థిరాభివృద్ధి విజయం సాధిం చవచ్చని నిరూపించామన్నారు. ఈ విజయ అనుభవాలను గ్లోబల్ సౌత్‌తో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

# త్వరలోనే నామినేటేడ్ పదవులు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళికి మహిళలకు ఇంటింటికి మూడు ఉచిత సిలెండర్లు ఇస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.స్త్రీలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగానాలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తామన్నారు.ఆడబిడ్డ భరణం కార్యక్రమాన్ని వెంటనే అమలులోకి తెస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే బలమని, వారి త్యాగాలను మర్చిపోలేమని అన్నారు.త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చేపడతామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు,గ్రామస్థాయి పార్టీ నేతలతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని నేతలకు సూచించారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేయనున్నట్లు వెల్లండించారు.గత ప్రభుత్వం తిరుమల లడ్డూప్రసాదంతో జంతు కొవ్వ >>2

## విద్యాసాగర్ రిమాండ్ రిపోర్టులో

# ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

ఎ-2గా పిఎస్ఆర్, ఎ-3గా క్రాంతి రాణా, ఎ-4గా విశాల్ గున్నీలు

ఎ-4, ఎ-5లుగా ఎసిపి హనుమంత రావు, సిఐ ముత్యాల సత్యన్నారాయణ



కుక్కల విద్యాసాగర్, పిఎస్ఆర్, క్రాంతిరాణా, విశాల్ గున్నీ(ఫైల్)

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** కాదంబరి జత్వానీ కేసులోఎట్టకేలకు తీగ లాగితే డొంక కదిలింది.ముంబయి సినీ నటి జత్వానీని వేధించి,ఆమె ఒక ప్రముఖ పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును 'పెద్ద తలకాయల' హుకుంతో ఉపసంహరించుకునేలా చేసిన ఐపిఎస్ అధికారులలో తొలుత 2వ నింది >>2

# మైనార్టీ పథకాలకు కొత్తరూపు

## ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజుంలకు రూ. 5 వేలు గౌరవ వేతనం

### కడప హజ్ హౌస్, గుంటూరులో క్రైస్తవభవనం, నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు

## సమీక్షలో సీఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చిన పనథకాలు, ఎన్నికల్లో ప్రకటించిన హామీల నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా పథకాల రూపకల్పన చేయాలని వీటి కోసం పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని సీఎం ఆదేశించారు. మైనారిటీ సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్లు కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీకానాలు, ఒతర నిర్మాణాలు పూర్తి చేయ్యాలని సీఎం ఆదేశించారు. ప్రారంభం కాని పనులను రద్దు చేసి పున సమీక్ష చేయాలని సూచించారు. కడపలో హజ్ హౌస్ కోసం నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.24 కోట్లు మంజూరి చేసి అందులో రూ.15కోట్లు ఖర్చుచేసిందని 80 శాతం నిర్మానం పూర్తి అయ్యిందని అధికారులు తెలిపారు. ఈ హజ్ హౌస్ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. మైనారిటీ విభాగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శిక్షణా సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే గుంటూరు క్రిస్టియన్‌భవన్‌కు నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.16కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించగా ఆ పనులు పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చే ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్స్‌ను రీస్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇకపోతే వక్ఫ్ బోర్డు ల్యాండ్ అభివృద్ధికి అధికారులు ప్రతిపాదించగా సీఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్‌బోర్డు ల్యాండ్స్‌ను అభివృద్ధి చేయాలని అందులో ఆవర్గానికి చెందిన వారే భాగస్వాములుగా >>2

## అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల

2లో

100 ఎకరాల్లో ఏర్పాటు: సీఎం చంద్రబాబు

## శివారెడ్డి హత్య కేసు

2లో

## ఏడుగురికి రెండు జీవిత కాలం కఠిన కారాగారం






సోమవారం న్యూయార్క్‌లో ఇంజినీరింగ్ సిఇఒల సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోడీ

## విద్యాసాగర్ రిమాండ్ రిపోర్ట్‌లో ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

>> తునిగా పిఎస్ఆర్ ఆంజనేయులు,3వ నిందితునిగా క్రాంతి రాణా తాతా, 4వ నిందితునిగా వెస్ట్ జోన్ ఏసిపి హనుమంతరావు, 5వ నిందితునిగా అప్పటి ఇబ్రహీంపట్నం మాజీ సిఐ ముత్యాల సత్యన్నారాయణ, 6వ నిందితునిగా మరో ఐపిఎస్ ఆఫీసర్ విశాల్‌గున్నీలను చేరుస్తూ పోలీసులు సోమవారం విజయవాడ న్యాయస్థానంలో దాఖలు చేసిన రిమాండు రిపోర్టులో పేర్కొన్నారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన కుక్కల విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో అరెస్ట్ చేసి అతనిని ఆదివారం న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా వచ్చే నెల 4 వరకు రిమాండును విధించారు. అతనిని విజయవాడకు తీసుకురాగనే ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలను నిర్వహింపచేసారు. అనంతరం 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఇంటి వద్ద హాజరుపర్చారు. విదా్యసాగర్‌తో అప్పటి విజయవాడ సిపి క్రాంతి రాణా తాతా,పిఎస్ఆర్ ఆంజనేయులు,మరో ఐపిఎస్ ఆఫీసర్ విశాల్‌గున్నీలు కుమ్మక్కయ్యారని, దానిలో భాగంగానే జత్వానీని అక్రమంగా అరెస్ట్ చేసారని, కుట్రలో భాగంగా జత్వానీపై తప్పుడు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయడానికి ముందే విమానం టిక్కెట్లు ముంబాయికి రిజర్వ్ చేశారని, దీని ప్రకారం ముందస్తు ప్రణాళిక ప్రకారమే నటి కాదంబరిపై కేసు నమోదు చేసినట్లు స్పష్టమవుతోందని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నట్లు సమాచారం. అనంతరం ఫిబ్రవరి 3న జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారని కూడ అందులో పేర్కొన్నారు.కీలక నిందితుడైన విద్యాసాగర్ నకిలీ ల్యాండ్ డాక్యుమెంట్లు సృష్టించాడని, దానిపై జత్వానీ సంతకం లేదని, ఆమెకు తెలియకుండానే ఆమె బ్యాగులో డాక్యుమెంట్లను ఉంచారని,దీనితో ఆమెపై అక్రమంగా కేసు బనాయించారని స్పష్టమవుతోందని పేర్కొన్నట్లు తెలియవచ్చింది. ఏది ఏమైనప్పటికి ఈ కేసులో మరి కొంత మంది పోలీసు అధికారులు కూడ సదరు ఐపిఎస్ అధికారుల ఆదేశాల మేరకు వ్యవహరించి ఇందులో ఇరుకున్నట్లు తెలియవస్తోంది. ఇక తదుపరి తమ వంతేనేమోననే ఆందోళనలో ఒక ఎస్ఐతో పాటు జత్వానీపై విచారణలో ఆమెపై దాడికి పాల్పడ్డ మరో మహిళా ఎస్ఐ కూడ ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్నట్లు సమాచారం. మరి కొద్ది రోజులలో ఇప్పటికే రిమాండు రిపోర్టులో పేర్కొన్న ఐపిఎస్ అధికారులందరిపై ఏ విధంగా అరెస్ట్‌కు పావులు కదపాలా అనే విషయంపై సీనియర్ పోలీసు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.ఇక తదుపరి ఆ ముగ్గురు ఐపిఎస్ అధికారుల అరెస్టేనా అని వీరి ఆదేశాల మేరకు వీరికి సహకరించిన పోలీసుల లోనే చర్యలు నడుస్తున్నట్లు సమాచారం.

## వరదబాధితులకు పరిహారం పెంపు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆగస్టు,సెప్టెంబరు నెలల్లో సంభవించిన భారీ వర్షాలు,వరదలకు నష్టపోయిన వారికి రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ(ఎస్‌డీఆర్ఎఫ్) నిర్దేశించిన మొత్తం కంటే ఆర్థిక సాయాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్‌డీఆర్ఎఫ్ నిర్దేశించిన మొత్తం కంటే అదనంగా ఆర్థిక సాయం అందించేందుకు వీలుగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను మార్చుతూ రెవెన్యూశాఖ ఉత్తర్వులిచ్చింది.ఈ నెల 17న సీఎం చంద్రబాబు చేసిన ప్రకటనకు అనుగుణంగా వరద ముంపు బాధితులకు సాయం చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా ఈ ఉత్తర్వులు జారీ చేసారు.179 గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఇళ్ళు పూర్తిగా నీట మునిగిన బాధితులకు ఎస్‌డీఆర్ఎఫ్ నిర్దేశించిన రూ.11వేలకు బదులుగా రూ.25వేలు ఇర్థిక సామం చేయనున్నారు.

మొదటి ఫ్లోర్‌లో ఉన్న ముంపు బాధితులకు రూ.10వేలు,వరదలకు ధ్వంసమైన దుకాణాలకు రూ.25వేలు,వ్యవసాయ పంటలకు హెకార్టుకు రూ.25వేలు చొప్పున ఆర్థిక సాయం చేయనున్నారు. వరదలు, వర్షాలు కారణంగా ఇళ్ళు ధ్వంసమైన వారికి కుడా గృహనిర్మాణ పథకాల కింద ఇంటిని నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## శివారెడ్డి హత్య కేసు: ఏడుగురికి రెండు జీవిత కాలం కఠిన కారాగారం

**శిక్షపడిన వారిలో ఐదుగురు స్వయాన అన్నదమ్ములు.. అందరూ రౌడీషీటర్లు..**

**అందులో సాకే బాలకృష్ణ, సాకే రమేష్ గతంలో 4 హత్య కేసులు, నాలుగు మానభంగం, బాంబుల కేసులలో నిందితులు, సాకే అశోక్ ఫోక్సో కేసులో నిందితుడు**

**ప్రాసిక్యూషన్ తరపున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి**

**అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి హత్య కేసులో 7 మందికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 10వేలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసులోని ముద్దాయిలు తెలుగుదేశం పార్టీ వారు కావడం వలన జిల్లాలో ఈ కేసుకు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళితే, అనంతపురం రూరల్ మండలం కంబదూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి (హతుడు) వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో శ్రీ మోక్షన్ పేరుతో ప్యూరిఫైడ్ డ్ర ఇంకింగ్ వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ ప్రశాంతంగా జీవనం చేస్తూ, వార్డు మెంబర్‌గా గెలిచి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నాడు. శివారెడ్డి హత్య జరగకముందు 5 నెలల క్రితం అనగా 15-10-2017 తేదీన కందుకూరు గ్రామంలో పీర్ల పండుగ జరిగింది. అదే గ్రామానికి చెందిన బోయ సాకే బాలకృష్ణ అతని కుటుంబ సభ్యులు పీర్ల పండుగ సందర్భంగా అలాయ్ (సావిసోన్) త్రొక్కుతున్నారు. అదే సమయంలో శివారెడ్డి నీటి సరఫరా నిమిత్తం నీళ్ల ట్యాంక్ ఆటోను తీసుకొని గ్రామంలోకి వస్తుండగా, బాలకృష్ణ అతని, తమ్ముళ్లు దారి ఇవ్వకుండా అడ్డుకొని శివారెడ్డితో గొడవ పెట్టుకున్నారు. ఆ గొడవలో శివారెడ్డికి అతని తమ్ముడు నరసింహారెడ్డికి, బాలకృష్ణకు గాయాలైనాయి. ఆ గలాటా సందర్భంలో బాలకృష్ణ పంచ ఊడిపోయింది. డ్రాయర్ లేని క ఆరణంగా అతనికి గ్రామంలో అవమానం జరిగింది. ఆ తర్వాత ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. తదనంతరం ఇరు వర్గాలు రాజీ పడి లోక్ అదాలత్ ద్వారా కేసు కొట్టి వేయించుకున్నారు. అయితే బాలకృష్ణ గ్రామంలో పీర్ల పండుగ రోజున తనకు జరిగిన అవమానాన్ని మనసులో పెట్టుకుని, కక్ష పెంచుకుని, శివారెడ్డిని చంపుతానని బాలకృష్ణ ప్రచారం చేసుకుంటూ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. 30-03-2018 తేది సాయంత్రం 5:30 గంటల సమయంలో శివారెడ్డి అనతి క ఉమారుడు భాను ప్రకాష్‌రెడ్డి వారి పొలంలో గడ్డి కోసుకొని దానిని మోటారు సైకిల్‌పై వేసుకొని, భాను ప్రకాష్‌రెడ్డి మోటారు సైకిల్ నడుపుతుండగా శజవారెడ్డి మ ద్యలో గడ్డి మోపు వేసుకొని ఇంటికి పోతుండగా, దారిలో అంకె భృముడు పొలం వద్ద బోయ సాకే బాలకృష్ణ అతని చిన్నతమ్ముడు విక్రం ఎదురుగా మోటారు సైకిల్‌లో వచ్చి ఆపగా, భాను ప్రకాష్‌రెడ్డి ఆపకుండా ముందుకు పోతుండగా, బాలకృష్ణ తమ్ముళ్లు రమేష్, అశోక్, సూర్యనారాయణ అను వారు మరొక మోటారు సైకిల్‌పై వచ్చి భాను ప్రకాష్‌రెడ్డి మోటార్ సైకిల్‌ను గుద్దినారు. అప్పుడు భాను ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి కింద పడగా, బాలకృష్ణ, విక్రం, సూర్యనారాయణలు తమ వద్ద ఉన్న వేట కొడవళ్లు తీసుకొని విచక్షణా రహితంగా నరికినారు. మా నాన్నను చంపొద్దని భాను ప్రకాష్‌రెడ్డి వేడుకొనగా, అతనిని కూడా చంపేందుకు బాలకృష్ణ తమ్ముళ్లు బోయ సాకే భాస్కర్, సాకే విజయ్, బాలకృష్ణ కొడుకు సాకే హరిలు వేట కొడవళ్లతో వెంటపడినారు. భాను ప్రకాష్‌రెడ్డి అరుపులు విని పక్క పొలంలో ఉన్న, భాను ప్రకాష్ చిన్నాన్న నరసింహారెడ్డి, నాగిరెడ్డి, సతీష్‌రెడ్డిలు అక్కడికి రాగానే సదరు వ్యక్తులు కేకలు వేసుకుంటూ మిమ్మల్ని కూడా చంపుతాం నా కొడకల్లారా అని అరుచుకుంటూ వేట కొడవళ్లతోపాటు మూడు మోటార్ సైకిళ్లలో పారిపోయినారు. శివారెడ్డి తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే చపిఓయాడు. భానుప్రకాష్ రెడ్డి ఇటుకలపల్లి పోలీస్‌స్టేసన్‌లో ఫజర్యాదు చేయగా, అది క్రైం నెంబర్ 26/2018గా ఐపిఎస్ సెక్షన్ 147, 148, 307, 302 ఆర్/డబ్ల్యూ, 149గా నమోదైంది. ఆ తర్వాత పోలీసులు కేసు దర్యాప్తు చేసి, చంపిన వారిపైన, వారికి ఆర్థికంగా సహాయం చేసి, ఆశ్రయం కల్పించిన వారిపైన మొత్తం 12 మందిపై ఐపిసి సెక్షన్ 147, 148, 120(బి), 307, 302, 109 ఆర్/డబ్ల్యూ, 149, ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్ 25(1బి) (స్మాల్ బి) కింద చార్జి షీటు దాఖలు చేసినారు. అందులో సాకే విక్రం, సాకే హరిలు మైనర్లు కావడం వల్ల వారిపై జువైనల్ కోర్టులో కేసు నడుస్తోంది. మిగిలిన 10 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజయ్‌కుమార్/ఎ6, తలారి సూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9, బోయ సాకే ఓబులమ్మ/ఎ10, బుక్కే ప్రభాకర్‌నాయక్/ఎ11, బొగ్గు ప్రసాద్/ఎ12 అను వారిపై అనంతపురం జిల్లా సెక్షన్స్ కోర్టులో ఎస్‌సి, 74/2022గా కేసునమోదై, ప్రాసిక్యూషన్ తరుపున 12 మంది సాక్షులను విచారించగా, పై వారిలో 7 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజయ్ కుమార్/ఎ6, తలారిసూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9 అను వారిపై నేరు రుజువు కావడంతో వారికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శజక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి 10వేలు రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు.

## మిస్ ఇండియా యూనివర్స్‌గా రియాసింఘా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఈ యేడాది మిస్ యూనివర్స్ ఇండియా 2024 కిరీటాన్ని గుజరాత్‌కి చెందిన రియా సింఘా దక్కించుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్ వేదికగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో రియా సింఘా విజయకేతనం ఎగురవేశారు. ఫైనల్లో మొత్తం 51 మందితో పోటీ పడి ఈ కిరీటాన్ని సొంతం చేసుకుంది రియా. 2015లో మిస్ యూనివర్స్ ఇండియాగా కిరీటాన్ని దక్కించుకున్న ఊర్వశి రౌతేలా ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా వ్యవహరించడం విశేషం. ఊర్వశి చేతుల మీదుగానే 'తాజ్‌మహల్ కిరీటం' పొందింది రియా.



సోమవారం ఢిల్లీ సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న అతిశీ

## పక్కన ఖాళీ కుర్చీతో.. సిఎంగా బాధ్యతలు చేపట్టిన అతిశీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఢిల్లీ నూతన సిఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చుని బాధ్యతలు చేపట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను ఆప్ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆతిశీ రామాయణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావిస్తూ రామాయణంలో రాజ్యాన్ని వదిలిపెట్టి రాముడు వనవాసానికి వెళితే ఆయన పాదుకలకు పట్టం కట్టి పాలించిన భరతుడిలా ఢిల్లీ ప్రభుత్వ బాధ్యతలు చేపట్టానని సిఎం అదిశీ పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అతిశీ ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గతంలో కేజ్రీవాల్ ఉపయోగించిన కుర్చీని పక్కన పెట్టుకుని తాను మరో కుర్చీలో ఆసీనులయ్యారు. ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్‌దేనని చెప్పారు. నాలుగు నెలల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మరోమారు కేజ్రీవాల్‌కు పట్టం కడతారని, ఈ కుర్చీలో మరోమారు ఆయనను కూర్చోబెడతారని తనకు విశ్వాసం ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ రామాయణంలో భరతుడితో తనను తాను పోల్చుకున్నారు. రాముడు వనవాసం వెళితే ఆయన తరపున ప్రతినిధిగా పాలనాబాధ్యతలను భరతుడు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.

ప్రస్తుతం తాను కూడా అదేవిధంగా బాధ్యతలు చేపట్టానని వివరిం చారు. నాలుగు నెలల తర్వాత కేజ్రీవాల్ తిరిగి సిఎంవోకు వస్తారని, అప్పటి వరకు పాలన కుంటుపడకుండా తాను చూసుకుంటానని అతిశీ చెప్పుకొచ్చారు.

## అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని ఏపి సిఎం చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన న్యాయ శాఖపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు బెంచి ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. మంత్రి వర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటు పైనా సిఎం సమీక్ష నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా 100 ఎకరాల్లో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియను ఏ మాత్రం ఆలస్యం కాకుండా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. అంతకు ముందు మైనార్టీ సంక్షేమ శాఖపై ఏపీ సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ పథకాల పునర్వవస్థీకరణపై చర్చించారు. కడప హజ్ హౌస్,గుంటూరు క్రిస్టియన్ భవన్‌ను పూర్తి ఏయాలని అధికారులను సిఎం ఆదేశించారు. నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

## మైనారిటీ పథకాలకు కొత్తరూపు

>> ఉండేలా చూడాలని అన్నారు. వక్ఫ్ బోర్డుకు ఆదాయం తేవడంతో పాటు భూముల అభివృద్ధి పలాలు ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. అదేవిధంగా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం అంగీకారం తెలిపారు. ప్రభుత్వ శాఖలు మత కార్యక్రమాల్లో అనవసర జోక్యం చేసుకోవద్దని వారి గౌరవాలకు భంగం కలగకుండా ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సీఎం సూచించారు. ఇమామ్‌లకు మౌజంలకు నెలకు గౌరవ వూతనం కింద రూ.10వేలు, 5 వేలు ఆర్థిక సాయం హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.1లక్ష సాయం ఇచ్చే కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారు. క్రిస్టియన్లకు స్మశాన వాటికలు కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలు చెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ ఎండి ఫరూక్ అధికారులు పాల్గొన్నారు.

## త్వరలోనే నామినేటేడ్ పదవులు: సిఎం చంద్రబాబు

>> వినియోగించారు.ప్రజల మనో భావాలు దెబ్బతీసిందని,దోషులను వదలిపెట్టమని హెచ్చరించారు.గత ప్రభత్వం తప్పుతు సరిదిద్దుతూ వ్యవస్థలు చక్కబెడుతున్నట్లు చంద్రబాబు చెప్పా రు.ప్రజల సెంటిమెంట్‌తోను ఆడుకునే స్థాయికి వైకాంగ్రెస్ పార్టీ దిగజారింది.నేరం చేయడం, తప్పించుకోవడానికి ఎదురుదాడి చేయడం వారికి అలవాటుగా మారింది. ఇలానే వదిలేస్తే అబద్దా లను పదేపదే చెప్పి ప్రజలను మోస్తారు. అధికారం చేపట్టగానే తిరుమల నుంచి ప్రక్షాళన మొదలు పెట్టాం, తిరుమల గోవింద నామస్మరణే వినపడాలన్నారు. తిరుమల ఏ నినాదాలు వినపడకూడదని ఆదేశించామన్నారే. 2029 నాటికి తెలుగుదేశం పార్టీను తిరుగలేని శక్తిగా మారుస్తాం అన్నారు.నామినేటేడ్ పోస్టుల భర్తీ కసరత్తు చేస్తున్నాం, పార్టీ కోసం కష్టపడిన వారికి నామిననేటేడ్ పదవులు, కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం, కార్యకర్తలకు ప్రమదా బీమాను రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచామ న్నారు. కార్యకర్తలు స్వతహగా ఎదిగేలా వారికి ఎంపవర్‌మెంట్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమం తరువాత సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ నీచ రాజకీయాలను గమనించి ప్రజలు అసహ్యపడుతన్నారన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 24-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.12.39
మృగశిర రా.9.53
వర్జ్యం : లేదు
దు.ఉ.8.30-9.18,
(2) రా.11.01-11.49
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం** :రాజకీయ, పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**వృషభం** : ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి కీలక సమాచారం.

**మిథునం**: ఇతరుల విషయంలో జోక్యం తగదు. విద్యార్థులు అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం** : కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు ముమ్మరంచేస్తారు.

**సింహం**: రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి పట్టింది బంగారంగా వుంటుంది.

**కన్య** : కాంట్రాక్టులు పొందుతారు. సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు. సంతానం నూతన ప్రయత్నాలు పొందుతారు.

**తుల** : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం**: ఉద్యోగాలలో చికాకులు ఎదురైనా అధికమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు**: కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధన లాభం పొందుతారు.

**మకరం**: చిరకాల సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య, వాహనాల విషయాలలో చాలా జాగ్రత్త అవసరం.

**కుంభం**: సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు. విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**మీనం** : శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నిబంధనల మేరకే బదలీలు: డి.సిఎం పవన్



**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ బదిలీలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు తన పేషీ అధికారులతో సమీక్షించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షలో పంచాయితీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్స్,జిల్లా పంచాయితీ అధికారులు,జడ్పి సిఈఓ,డీఎల్‌డీఓ బదిలీల ప్రక్రియలో మాతృశాఖలో ఉన్న అధికారులకు పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు, నిబంధనలు పాటించడంతో ఇప్పటి వరకూ ప్రాధాన్యత లేని స్థానాల్లో ఉన్నవారికి ఇప్పుడు సరైన పోస్టింగ్ లభించినట్లు పవన్ తెలిపారు. దీనికోసం పారదర్శకంగా కసరత్తు చేసిన ఉన్నతాధికారులను ఆయన అభినందించారు. అదే విధంగా బదిలీల ప్రక్రియపై వచ్చిన ,కథనాలను., వాటిపై స్పందనను అధికారులు డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకువచ్చారు. అయితే వీటిని సమగ్రంగానే అధ్యయనం చేయాలన్నారు.నిబంధనలను అతిక్రమించి బదిలీలు చేస్తే చర్యలు తప్పవన్నారు.ప్రతి అంవాన్ని సీరియస్ తీసుకోవాలన్నారు.పొరపాట్లుకు అవకాశాలుండకూడదన్నారు.ఒక నిబంధనను నిర్దేశించిన తరువాత ఆ పరిధి దాటకూడదన్నారు.దీని వలన మన నిబద్ధతను అనుమానించే పరిస్థితులు వస్తాయన్నారు.సమాచారం పబ్లిక్‌లోకి వెళ్ళేటప్పుడు కచ్చితంగా ఉండాలన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 23/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 766803
2nd Prize Rs.7000/- 53994
3rd Prize Rs.3500/-
25063 29218 55910 62800 68531
77559 79630 92092 94345 96365
4th Prize Rs.200/-
1105 1496 3007 3022 4563
5851 5980 7218 9304 9508
5th Prize Rs.100/-
0520 1634 1899 3525 3821
4611 4969 5008 7405 8707
6th Prize Rs.50/-
0023 2021 3247 4436 6429 8350
0065 2402 3291 4756 6611 8398
0558 2408 3298 4838 6764 8480
0650 2455 3337 4979 6852 8494
0683 2456 3340 5013 6875 8608
0738 2697 3443 5062 6888 8709
0852 2723 3531 5207 7019 8851
0998 2761 3640 5278 7068 8917
1030 2902 3683 5534 7133 9013
1101 2984 3763 5542 7530 9252
1103 3075 3886 5569 7587 9296
1253 3102 4027 5623 7748 9441
1342 3147 4151 5746 7928 9617
1369 3165 4191 5897 8016 9893
1423 3174 4271 6008 8098 9999
1884 3224 4278 6369 8257
1987 3240 4323 6385 8295

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 532324
2nd Prize Rs.7000/- 89464
3rd Prize Rs.3500/-
02254 12438 31018 37407 49402
53128 74895 81913 82738 90180
4th Prize Rs.200/-
4023 4115 4469 5287 5308
5533 6817 8028 8567 9620
5th Prize Rs.100/-
1641 1850 2231 2860 2893
3234 4754 6142 9257 9793
6th Prize Rs.50/-
0114 1743 3353 4771 6475 8590
0185 1760 3389 4783 6501 8599
0188 1864 3748 4966 6663 8666
0256 2240 3753 5063 7007 8711
0527 2350 3901 5122 7151 8833
0625 2524 4014 5289 7216 8950
0863 2586 4070 5344 7248 9009
0888 2596 4278 5345 7382 9243
1032 2815 4294 5388 7441 9369
1074 2823 4319 5484 7476 9624
1090 2931 4388 5601 7570 9900
1092 2967 4496 5627 7863 9701
1295 2992 4612 5952 7949 9818
1324 3079 4685 5989 8043 9894
1369 3203 4713 6076 8106 9935
1551 3288 4736 6139 8385
1645 3345 4742 6389 8413

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 559109
2nd Prize Rs.7000/- 59674
3rd Prize Rs.3500/-
00186 02195 03216 05376 26171
48591 51909 68241 75812 78337
4th Prize Rs.200/-
0021 0245 1067 1113 1212
1312 3037 3419 6977 9488
5th Prize Rs.100/-
0484 1210 1233 3042 3409
3814 4456 4572 4966 5939
6th Prize Rs.50/-
0034 2172 4205 5708 7060 8921
0067 2476 4212 5746 7106 9051
0124 2668 4615 5796 7131 9182
0318 2722 4653 5850 7233 9220
0428 2778 4759 5903 7250 9337
0802 2821 4791 5904 7496 9340
0811 2856 4808 5921 7682 9342
0841 2917 4906 6072 7772 9440
1158 3141 4908 6122 7842 9464
1444 3172 4982 6187 7871 9603
1616 3254 5128 6331 7899 9605
1640 3353 5146 6372 8054 9642
1752 3410 5219 6380 8078 9655
1914 3521 5318 6544 8174 9938
1914 3740 5488 6922 8672 9953
1963 3852 5632 7007 8675
1999 3999 5706 7038 8807

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 107020
2nd Prize Rs.7000/- 41344
3rd Prize Rs.3500/-
19129 20917 21274 35680 44480
47975 70018 71489 81641 87813
4th Prize Rs.200/-
1182 2657 2935 3772 3980
4380 6172 7076 7819 8913
5th Prize Rs.100/-
2617 3225 3429 6354 6359
7173 7182 7766 9080 9893
6th Prize Rs.50/-
0067 1175 3090 5135 6933 8792
0139 1220 3149 5224 7154 8806
0241 1241 3177 5309 7257 8863
0286 1595 3334 5326 7279 8993
0297 1670 3370 5568 7357 9032
0394 1893 3382 5730 7392 9171
0401 1901 3474 5738 7572 9260
0426 1913 3685 5910 7577 9303
0651 2086 3775 5963 7651 9446
0660 2102 4026 5999 7679 9579
0660 2121 4040 6041 7761 9720
0700 2357 4125 6171 7964 9917
0784 2664 4519 6259 8192 9924
0820 2665 4542 6374 8347 9945
0923 2694 4571 6718 8351 9961
1062 2776 4636 6747 8515
1131 2969 4942 6809 8595

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 977976
2nd Prize Rs.7000/- 76531
3rd Prize Rs.3500/-
10723 17225 19250 24281 33295
36868 51048 57032 79682 90369
4th Prize Rs.200/-
0536 1956 3099 3188 3825
6518 7080 8118 8503 9620
5th Prize Rs.100/-
0847 2133 2283 2664 4712
6965 8213 9230 9480 9775
6th Prize Rs.50/-
0073 1639 4088 5300 7161 8509
0145 1652 4151 5394 7186 8516
0215 1665 4159 5472 7188 8711
0225 2244 4414 5656 7243 8920
0525 2358 4567 5708 7344 8929
0570 2457 4637 5746 7383 9103
0640 2528 4641 5973 7389 9125
0642 2684 4642 6235 7414 9160
0678 2763 4740 6414 7535 9228
0700 2890 4848 6444 7599 9409
0707 3092 4861 6491 7619 9428
1033 3123 4897 6546 7893 9445
1036 3294 4965 6867 8019 9584
1074 3303 5121 6885 7935 9861
1232 3660 5162 6947 8223 9888
1402 3726 5203 7117 8301
1472 3928 5281 7157 8333

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 369340
2nd Prize Rs.7000/- 47825
3rd Prize Rs.3500/-
03921 24787 32509 46069 69673
78620 91438 92203 92916 96669
4th Prize Rs.200/-
0976 3113 4500 4670 5236
6346 7088 7797 7863 8381
5th Prize Rs.100/-
0427 1270 1346 1394 1983
6206 6619 7116 7446 9172
6th Prize Rs.50/-
0112 1478 2860 5190 6833 8355
0168 1570 3070 5199 6891 8369
0252 1643 3079 5313 6898 8478
0321 1722 3296 5477 7049 8652
0413 1761 3378 5694 7068 8880
0525 1774 3794 5698 7330 9063
0613 1841 3858 5855 7365 9138
0631 2183 3897 5868 7376 9308
0751 2198 3971 5932 7462 9342
0994 2265 4283 5995 7562 9486
0912 2279 4350 6005 7641 9708
0973 2317 4449 6415 7838 9887
1064 2359 4451 6418 7901 9916
1069 2557 4455 6480 7924 9929
1088 2622 4811 6482 8091 9962
1205 2724 4970 6590 8145
1396 2791 5007 6782 8302

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 432724
2nd Prize Rs.7000/- 07141
3rd Prize Rs.3500/-
11151 19341 22257 27260 31312
31670 37551 55525 70114 80040
4th Prize Rs.200/-
0011 0098 0629 0660 4044
4767 7130 7876 8182 8830
5th Prize Rs.100/-
2009 2644 4461 4745 5019
5641 5906 6714 8892 9295
6th Prize Rs.50/-
0001 2294 3989 5456 6734 8545
0052 2407 4173 5627 6958 8608
0272 2477 4177 5682 6970 8724
0548 2538 4268 5698 7096 8776
0611 2619 4321 5717 7135 9034
0667 2810 4528 5720 7182 9071
0838 2834 4534 5745 7320 9196
0898 2876 4596 5773 7344 9288
1006 2901 4626 5842 7544 9384
1010 3098 4662 5876 7555 9407
1110 3275 4712 5875 7731 9549
1504 3312 4758 5929 7765 9616
1515 3425 4769 6093 7844 9631
2012 3488 4946 6144 7942 9912
1103 3275 4943 6250 8097 9946
2034 3860 5240 6396 8112
2132 3952 5348 6598 8218

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 382268
2nd Prize Rs.7000/- 13336
3rd Prize Rs.3500/-
13138 18217 29409 29617 33201
39737 79615 88663 92868 97824
4th Prize Rs.200/-
0315 1238 1985 2216 3190
3194 3241 5929 6155 7965
5th Prize Rs.100/-
2427 2880 3349 3432 3873
5232 7391 9181 9715 9920
6th Prize Rs.50/-
0069 2191 3943 5334 7622 8980
0151 2222 4043 5436 7632 9177
0170 2260 4189 5588 7734 9204
0171 2346 4215 5715 7737 9327
0797 2444 4577 5791 7749 9389
1247 2535 4686 5874 7908 9390
1253 2548 4740 6067 7956 9435
1267 2627 4771 5694 7969 9464
1374 2767 5018 6188 8161 9577
1377 2822 5026 6357 8168 9595
1486 2826 5109 6590 8258 9728
1770 2839 5152 6658 8271 9769
1793 2997 5280 6708 8426 9782
1980 3213 5283 6830 8501 9840
2010 3361 5296 7115 8591 9934
2155 3466 5311 7130 8681
2165 3767 5315 7591 8786

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 347955
2nd Prize Rs.7000/- 69242
3rd Prize Rs.3500/-
14568 25468 36502 47130 47542
69780 69939 71806 82804 93595
4th Prize Rs.200/-
0385 1351 2951 3544 3560
5709 6349 7310 9045 9558
5th Prize Rs.100/-
0018 0134 3938 4110 6348
8221 8371 8444 8529 8682
6th Prize Rs.50/-
0037 1826 3371 4940 6822 8125
0251 1930 3546 5097 6966 8183
0301 2081 3576 5226 7036 8201
0302 2119 3717 5286 7079 8414
0421 2164 3830 5327 7130 8493
0590 2416 4087 5390 7272 8535
0877 2459 4111 5403 7388 8595
0901 2465 4217 5460 7406 8605
1001 2477 4252 5666 7406 9147
1150 2521 4305 5790 7662 9233
1280 2604 4328 6009 7692 9347
1366 2610 4399 6085 7724 9361
1420 2620 4335 6038 7693 9465
1448 2641 4375 6226 7825 9538
1505 3012 4489 6237 7846 9566
1525 3125 4544 6357 8014 9826
1644 3315 4691 6658 8019
1710 3341 4700 6774 8116

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 146350
2nd Prize Rs.7000/- 99887
3rd Prize Rs.3500/-
06590 08618 09046 09694 16853
28597 56134 66102 86412 92091
4th Prize Rs.200/-
0431 0439 1406 1473 1885
3072 3434 3759 5389 7266
5th Prize Rs.100/-
2017 2499 3040 5022 5196
5418 7624 8984 9607 9777
6th Prize Rs.50/-
0010 1198 2779 4837 6423 8526
0127 1274 3214 5360 6524 8640
0409 1307 3303 5361 6536 8655
0485 1318 3456 5531 6617 8704
0513 1333 3473 5554 6629 8721
0593 1804 3729 5589 6676 8763
0603 1852 3774 5649 6776 8782
0628 1856 3907 5760 7091 8862
0700 1879 4036 5872 7527 9108
0735 1928 4150 5895 7567 9192
0797 1970 4244 6020 7657 9499
0869 1993 4329 6048 7767 9518
0895 2015 4359 6054 8058 9781
0990 2065 4497 6115 8112 9812
1107 2275 4543 6284 8290 9913
1100 2283 4682 6283 8296
1191 2568 4702 6284 8470

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 757246
2nd Prize Rs.7000/- 38637
3rd Prize Rs.3500/-
00570 03548 12721 15514 25260
35680 59338 62130 64747 94768
4th Prize Rs.200/-
0339 1189 1230 1913 3247
5182 8264 8364 8425 9894
5th Prize Rs.100/-
0756 0803 1122 2677 4322
5878 5993 6903 7973 9462
6th Prize Rs.50/-
0058 1765 3337 4895 6643 8419
0129 2169 3400 4897 6649 8667
0280 2266 3505 5392 6691 8679
0285 2347 3529 5405 6942 8725
0437 2381 3722 5496 6945 8765
0529 2389 3774 5544 7355 8805
0585 2606 3868 5652 7403 8853
0613 2688 4245 5748 7643 8878
0644 2821 4264 5799 7957 8973
0676 2842 4458 5948 7989 9344
0816 2889 4484 5983 8036 9383
0917 2908 4528 6077 8122 9495
1066 2992 4538 6152 8167 9517
1126 3037 4607 6239 8236 9702
1198 3114 4751 6319 8274 9880
1578 3237 4894 6501 8370

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 824744
2nd Prize Rs.7000/- 68574
3rd Prize Rs.3500/-
13271 13600 24135 35288 35943
46555 57446 79224 81530 92451
4th Prize Rs.200/-
2535 2990 3253 3778 4036
5930 5997 7436 7870 8559
5th Prize Rs.100/-
0406 1539 2345 3887 4791
4807 5564 5771 5820 8409
6th Prize Rs.50/-
0021 1552 3089 4821 7162 8803
0157 1664 3252 4969 7188 8819
0166 1866 3569 5048 7489 8844
0522 2159 3611 5306 7585 8947
0612 2248 3866 5389 7594 9053
0675 2301 3965 5462 7679 9146
0826 2430 4021 5542 7737 9215
0830 2477 4082 6089 8229 9545
0883 2485 4083 6146 8325 9657
0983 2539 4132 6215 8371 9770
1137 2711 4183 6291 8394 9786
1268 2750 4247 6359 8430 9825
1277 2766 4285 6438 8612 9955
1382 2863 4305 6457 8675 9963
1406 2891 4332 6572 8734 9966
1531 2941 4565 6823 8815
1533 2980 4775 7144 8790

## తిరుమల లడ్డూ వివాదం.. సుప్రీంను ఆశ్రయించిన వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో పిల్స్ దాఖలయ్యాయి. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని స్వామి కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో గానీ, నిపుణలతో గానీ విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు తిరుమల లడ్డూపై వివాదం కొనసాగుతుండగా గత టీటీడీ పాలకమండలి నిర్ణయాలపై ఏపీ సర్కార్ విచరాణకు ఆదేశించింది. దీంతో చైర్మన్ హోదాలో తీసుకున్న నిర్ణయాలపై వివరణ ఇవ్వాలని వైవీ సుబ్బారెడ్డిని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కోరారు. దీంతో వైవీ సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. టీటీడీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం రాష్ట్ర విజిలెన్స్ విభాగానికి లేదని, టీటీడీకి స్వయం ప్రతిపత్తి ఉందని, అంతర్గత విషయాలపై విచారణ రద్దు చేయాలంటూ సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. కాగా తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. తిరుమల పుణ్యక్షేత్రంలో ఇంత అపచారం జరిగిందా అంటూ మండి పడుతున్నారు. అలాగే లడ్డూ కల్తీపై అటు కేంద్రం ఇటు ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. జగన్, ధర్మారెడ్డిలను శిక్షించాల్సిందేనంటూ అమిత్ షా, సుప్రీం కోర్టు సీజేకు పలువురు లేఖలు రాశారు. అంతే కాకుండా సుప్రీంకోర్టు జోక్యం కోరుతూ పలువురు పిటిషన్ దాఖలు చేశారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్టోర్స్ రూంలో ఉన్న నెయ్యిడబ్బాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# నాణ్యతలో రాజీ లేదు

## రాబోవు రోజుల్లో లాబ్ ధృవీకరణతోనే అనుమతి

### ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి - వార్తకు స్పందన

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి కొనుగోలు చేస్తున్న సరకుల నాణ్యతకు సంబంధించి లాబ్ ధృవీకరణతోనే అనుమతిస్తామని, నాణ్యతలో రాజీ లేదని వార్త దినపత్రిక అందించిన సమాచారంతో రాబోవు రోజుల్లో అన్ని వస్తువుల్ని పరిశీలించిన తరువాతనే స్వీకరిస్తామని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన 'శివయ్యకు వాసన లేని నెయ్యి' శీర్షికకు స్పందించిన ఎంఎల్‌ఏ ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిశీలనలు జరిపించారు. సాయంత్రం ఆలయ పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ పలుమార్లు వార్తదినపత్రికను అభినందించారు. రాబోవు రోజుల్లో లడ్డులకు తయారు చేయు సరకులు శెనగపిండి, అన్నప్రసాదానికి వాడే బియ్యం, జీడిపప్పు, ద్రాక్ష, చక్కెర ప్రతి వస్తువును నాణ్యత పరిశీలించిన తరువాతనే స్టోర్స్‌కు అందించేటట్లు వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిని ఐదేళ్ళ పాటు పరిపాలించిన నాయకుని అవినీతి దాహంతో దేవస్థానం వ్యవస్థ కుప్పకూలిందన్నారు. లంచాల మయంగా మారిందన్నారు. దళారుల అడ్డాగా మారిందని ధ్వజమెత్తారు. ప్రతి ఒక్క చోట లంచాలు కాబట్టి నాణ్యత లేని సరకులను కాంట్రాక్టర్లు అందిస్తున్నారన్నారు. తాను అధికారం చేపట్టిన వంద రోజుల్లో అవినీతి పందికొక్కులను బయటకు పంపటంతో ఆలయ ఆదాయాలు నెలకు సుమారు రూ. 2కోట్లు పెరిగిందన్నారు. వార్త సూచనలతో దిట్టం పెంచామన్నారు. అంతేకాక 'ప్రసాదా లంటే భక్తి భావం కలిగేటట్లు' బ్రాహ్మణులు మడిగట్టుకొని ఉండే వారి చేత మాత్రమే తయారు చేయిస్తామన్నారు. ఇక నెయ్యిని కాంట్రాక్టర్ ద్వారా కాకుండా సరాసరి కంపెనీల నుంచి కొనుగోలు చేయగలమన్నారు. వైష్ణవి కంపెనీకి సంబంధించి తాను ఆరా తీసానని ఈ కంపెనీ ఉత్తర భారత దేశంలో ఉందన్నారు. దాని పేరుతో కొందరు పబ్బం గడుపుకుంటున్నారని తనకు సమాచారం ఉందన్నారు. ఈ కంపెనీ పేరుతో ఖమ్మంలో బ్రాంచి ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. అయితే శ్రీకాళహస్తి దేవస్థానంకు సరఫరా చేస్తున్న నెయ్యి శ్రీకాళహస్తికి సుమారు 13 కిలో మీటర్ల దూరంలో ఉన్నట్లు తెలుసుకున్న ఎంఎల్‌ఏ అవాక్కయ్యారు. అంతా ప్రక్షాళన చేస్తున్నామని శ్రీకాళహస్తీశ్వరాలయం అన్నా, ఇక్కడ లడ్డు, పులిహోర ప్రసాదాలంటే భక్తి భావం కలిగేటట్లు తయారు చేయిస్తామన్నారు. కాగా తిరుపతి లడ్డుల వివాదం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొందరు నాయకులు వ్యవహారించారన్నారు. ప్రభుత్వం వారిని వదిలపెట్టదన్నారు.

ఐయస్ఐ ముద్ర ఉంది:

శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌మాట్లాడుతూ వైష్ణవి కంపెనీ నెయ్యిని ద్వారకా తిరుమల, కాణిపాకం, తిరుమలలో కూడా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. ఈ కంపెనీకి ఐయస్ఐ ముద్ర ఉందన్నారు. ఇక్కడ ప్రత్యేకంగా లాబ్ ఏర్పాటుకు రూ. 15కోట్లు ఖర్చు అవుతుందని తరువాత దానిని నిర్వహణకు బోలెడు ఖర్చు ఉంటుందని కాబట్టి సాధ్యం కాదన్నారు. కాబట్టి లాబ్‌ల సర్టిఫికేట్లుతోనే తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత ఐదేళ్ళ కాలంలో లంచావతారాలు తయారై భయం, భక్తి లేకుండా పోయిందని శాసనసభ్యుడు అన్నారు. ప్రస్తుతం భయం, ప్రక్షాళన దిశగా అడుగులేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గుజరాత్‌లో రాష్ట్ర బృందం పర్యటన

**సచివాలయం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పిపిపి విధానంలో రోడ్ల అభివృద్ధి, నిర్మాణం కొరకు గుజరాత్ లోని గిఫ్ట్ సిటిలోని రోడ్లను పరిశీలించనున్న రా ష్ట్ర హైలెవల్ కమిటీ బృందం వెళ్ళింది. రానున్న 6నెలల్లో ఆంధ్రలోని రహదారులను బాగుచేసే అవకాశం ఉందని ప్రభుత్వం ఇందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో పిపిపి విధానం అమలు కు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయనున్న బృందం. గుజరాత్ పర్యటనలో మంత్రితోపాటు పాల్గొన్న ఆర్ అండ్ బి శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, ఆర్ అండ్ బి శాఖ ఈఎన్‌సి నయిముల్లా, ఏపి ఆర్డీసి చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

## ప్రధాని మోడీకి మాజీ సిఎం జగన్ లేఖ

### - సిఎం చంద్రబాబు వ్యవహారాలపై ఫిర్యాదు



**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విపక్షాలను ఇబ్బంది పెట్టే రీతిలో సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, తిరుపతి లడ్డూ కల్తీ అంశంతో సహా అనేక తప్పుడు కేసులు తమ కార్యకర్తలపై పెడుతున్నారని ఆరోపిస్తూ ప్రధాన మంత్రికి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు విషప్రచారం చేస్తున్నారని లేఖ రాసారు. ప్రజలు మధ్య సున్నిత పరిస్థితులు సృష్టించే రీతిలో కథలు అల్లుతున్నారు. ఆయ ప్రభుత్వ హయంలో జరిగిన తప్పిదాలను తమ పార్టీపై వచ్చేలాగా విష ప్రచారం చేస్తున్నారని ఈ లేఖలో రాసారు. అబద్దాలకు పక్కద్రోవపట్టించి, వాస్తవాలను కప్పేదుతున్నారు. నిజాన్ని నిలువునా తొక్కేస్తున్నా రన్నారు. తిరుమల, తిరుపతి దేవస్థానం ప్రాంగణాన్ని రాజకీయవేదికగా చేస్తున్నారన్నారు. కల్తీ నెయ్యి అంటూ చంద్రబాబు చెబుతున్న నెయ్యి ఆయన పదవి చేపట్టిన తరువాతనే జరిగిందన్నారు. రాష్ట్రం ప్రతి అంశాన్ని రాజకీయంశాలతో ముడిపెట్టి చంద్రబాబు కుట్రులు చేస్తున్నారన్నారు. రాజకీయాల్లో భాగంగా ఎప్పుడో జరిగిన కేసుల్లో తమ పార్టీ కార్యకర్తలను 41 సీఆర్పీసీ ఇచ్చి అరెస్ట్‌చేసినా తప్పుడు కేసులు పెడుతున్నారు. తమ కార్యకర్తలపై జరుగుతున్న దాడు, అక్రమ కేసులు నమోదు, తిరుపతి లడ్డూ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలన్నారు. చంద్రబాబు అక్రమాలకు అడ్డకట్ట వేయాలన్నారు. ఈ వ్యవహారంపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు.

## దేవాదాయ శాఖలో 14 మంది డిప్యూటీ కమిషనర్లు బదలీ

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** దేవదాయ శాఖలో ఉప కమీషనర్లు, అదే కేడర్, వివిధ ఆలయాల ఈవోలుగా పనిచేస్తున్న 14మందిని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వివిధ ప్రధాన ఆలయాలకు చెందిన ఆరుగురు ఈఈలుచ ఇంకా కింద స్థాయి ఇంజినీర్లు, ఆలయ సిబ్బందిని బదిలీ చేస్తూ ఉత్తర్వుల జారీ అయ్యాయి, ఈ శాఖలో ఇతర క్యాడర్ అధికారులను బదిలీ చేస్తున్నారు, ఆ ప్రక్రియను పూర్తి చేసారు. బదిలీ అయిన వారంతా వెంటనే వారికి కేటాయించిన విధుల్లో చేరవలసి ఉంటుంది.

## 25న ఆరుద్ర నక్షత్రం: శాంతి హోమాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ఈ నెల 25న శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సన్నిధిలో హోమాలు, పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ, తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సోమవారం తెలిపారు. బుధవారం మహాశివుని జన్మనక్షత్రం ఆరుద్ర రోజున ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

ఆ రోజు ఉదయం 9 గంటలకు ఆచ్యుత రాయల మండపంలో లోక కళ్యాణార్థం శాంతి హోమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## శివయ్యను దర్శించుకున్న 25వేల మంది భక్తులు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి పెరటాసి నెల రద్దీ చోటు చేసుకుంది. నాలుగురోజులుగా ఆలయంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. సోమవారం భక్తుల సంఖ్య పెరిగింది. సాయంత్రం రాహుకాల సమయంలో పూజలకు భక్తులు కదలి వచ్చారు. దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయం భక్తులతో కిట కిటలాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ వివరించారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 2638 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 134 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 37 జరిగాయి. అర్చనలు 129, గోపూజలకు 71 మంది దీపారాధన 13 హోమాలు 8 జరిగినట్లు అధికారులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు.

## డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ ఆవిష్కరణ



డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ ఆవిష్కరణ దృశ్యం

**విజయవాడ.సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత రచయిత, విమర్శకుడు డాక్టర్ పైడిపాల మనస్సు కవి ఆత్రేయపై రచించిన అక్షర శిల్పి ఆత్రేయ పుస్తకావిష్కరణ విజయవాడ ఐలాపురం సభా ప్రాంగణంలో జరిగింది. పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, చలనచిత్ర దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, పుస్తక స్వీకర్త డాక్టర్ యండ్లూరి రామసుబ్బారెడ్డి, రెంటాల జయదేవ్, కొల్లూరు పాల్గొని ఆత్రేయ రచన పటిమను శ్లాఘించారు. ఆత్రేయ సాహిత్యాన్ని విశ్లేషిస్తూ వ్యాససంపుటి రాసిన పైడిపాలను ప్రసంసించారు. ఆత్రేయ రచనల్లో ఆర్ద్రత, అభ్యుదయం, విరహం, ప్రేమతో పాటు అనేక నవ్యాంశాలుంటాయన్నారు. ఆయనపై పైడిపాల లోతైన పరిశీలన చేసారన్నారు. ఆయన రచనల్లో అభ్యుదయంశాలు అంతర్లీనంగా ఉంటుం దన్నారు.

ఆత్రేయ రచన లెన్నింటినో శ్రీశ్రీ రాసారనే అభిప్రాయపడిన సందర్భాలు న్నాయన్నారు. ఆత్రేయ కవిత్వం అజరా మరం అన్నారు. ఆత్రేయ రాసిన అనేక గీతాలు ఇప్పటికి పాటల పెదాలపై పల్లవిస్తుంటా యన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, కందికొండ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యత్వం మాటున చీకటిలోకి నెట్టేసారు

### - మాజీ ఎంపి మోపిదేవి వెంకటరమణ - టిడిపిలో చేరతామని వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యసభ సభ్యత్వంపై తనకు ఆసక్తి లేదని మాజీ ఏంపీ మోపిదేవి వెంకటరమణ స్పష్టం చేసారు. తనను మాజీ సీఎం జగన్ నాలుగేళ్ళు రాజ్యసభ సభ్యత్వం మాటున చీకటిలోకి నెట్టెసారన్నారు. కనీసం నియోజకవర్గం ప్రజలకు కుడా అభివృద్ధి పనులు చేయలేకపోయా నన్నారరు. నలుగురికి సీట్లు ఇప్పించే స్థాయి నుంచి గత ఎన్నికల్లో సీటు తెచ్చుకోలేని స్థితికి వైకాంగ్రెస్ పార్టీలో దిగజార్చారన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు సభా ప్రాంగణంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మత్స్యకార సామాజిక వర్గ నేతలతో ఆత్మీయ సమావేశ: నిర్వహించారు. ఈ సమావేశంలో మోపిదేవి మాట్లాడుతూ ఇన్నేళ్ళు బాధ్యతగా రాజకీయాలు చేసానన్నారు. పార్టీ మారే నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని ఊహించలేదన్నారు. మాజీ సీఎం జగన్‌తో నా ప్రయాణం ఏలా సాగిందో అందరికి తెలుసు, కొన్ని సందర్భాల్లో అధికారంలో ఉన్నమా ? ప్రతిపక్షంలో ఉన్నామో అని ప్రశ్నించుకున్నాను. ఇంత వరకు ఒకరితో వేలెత్తి చూపించు కోవడంలేదు, ఎన్నికల్లో టికెట్ ఇవ్వ లేదన్నారు. రాజ్యసభ సభ్యత్వంపై నాకతం ఆసక్తి లేదు, ప్రజల్లో ఉండా ల నుకున్నాను. జగన్‌తో ఇంత దూరం ఏర్పడిన తరు వాత ఆయన నాయత్వంలో పని చేయడం సరికాదని ఎన్నికల ముందే పార్టీ మార దమను కున్నాను. పార్టీకి ద్రోహం చేసినట్లు అవుతుందని ఆగాను. పార్టీ నిల బెట్టిన అభ్యర్థి కోసం ఎన్నికల్లో కష్టపడ్డాను, కష్టపడి ఈ స్థాయికొచ్చాక రాజకీయాల్లోంచి వైదొలగడం సరికాదని ఆలోచించుకొని తెలుగుదేశం పార్టీలో చేరతానని ఢిల్లీలో చెప్పాను, మీ నిర్ణయం చెప్పాలనా ఈ సమా వేశం నిర్వహించా మన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లా డుతూ మత్స్యకారుల పిల్లల కోసం గురు కులాలు, 55 ఏళ్ళకు పింఛన్ ఇప్పించిన ఘనత సీఎం చంద్ర బాబుదేన న్నారు. మత్స్యకార సామా జిక వర్గాన్ని స్వర్ణయుగంలోని తీసుకెళ్తా మన్నారు. అమరావతిలో ఎకరం స్థలంలో మత్స్యకార భవనాన్ని నిర్మిస్తామన్నారు. వైకాంగ్రెస్ పార్టీలో శాసనమండలి పదవి ఇచ్చినా సమస్యలు తీర్చే అవకాశం మాత్రం ఇవ్వలేదని మాజీ ఎంఎల్‌సీ కర్రి పద్మశ్రీ అన్నారు. ఈ సమావేశంలో మోపీదేవి వెంకటరమణను ఘనంగా సత్కరించారు.



మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణను సన్మానిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

### మానవ అక్రమ రవాణాపై 26,27 తేదీలలో విజయవాడలో సదస్సు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ అక్రమ రవాణాపై ఈ నెల 26,27 తేదీలలో నేషనల్ కన్సల్టేషన్ ఆన్ సైబర్-ఎనేబుల్డ్ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై రెండు రోజుల పాటు సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రజ్వల స్వచ్ఛంధ సంస్థ సంయుక్త అధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్‌లో ఈ నెల 26,27 తేదీలలో నిర్వహించే ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరుకాను న్నారు. మానవ అక్రమ రవాణా నిరోధక చర్యలపై పోలీస్, ప్రాసిక్యూటర్స్, జ్యుడిషియల్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వారి వారి అభిప్రాయాలను ఈ సదస్సులో తెలియచేసి, కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## సర్వదోషాల నివారణకు శాంతిహోమం

### - లడ్డూలు, నైవేద్యాలకు ఎలాంటి దోషం ఉండదు - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం, సర్వదోషాల నివారణకు దేవదేవుని ఆలయంలో ఆగమోక్తంగా శాంతి హోమం నిర్వహించామని టిటిడి ఇఒ జె. శ్యామలరావు తెలిపారు. ఇకనుండి లడ్డూప్రసాదాలు, నైవేద్యాలకు ఎలాంటి దోషాలు ఉండవని, భక్తులు సంతోషంగా స్వీకరించ వచ్చని చెప్పారు. ఇటీవల లడ్డూలకు కల్తీ నెయ్యిలో భాగంగా జంతువుల కొవ్వునూనె వాడారనే భక్తుల్లో అపోహలు నెలకొనడంతో, భక్తుల్లో విశ్వాసం పెంచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో సోమవారం ఉదయం ఆలయంలో మహాశాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ చేపట్టామన్నారు. లడ్డూ ప్రసాదాలపై భక్తుల్లో ఉన్న అపోహలు పక్కన పెట్టాలని ఇఒ కోరారు. లడ్డూప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పున రుద్ధరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని బంగారుబావిచెంత ఉన్న యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాలను టిటిడి నిర్వహించింది. ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు, 8మంది ఆగమపండితులు, రుత్వికులతో ఈ శాంతి హోమం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు చేపట్టారు. యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం కుంభప్రోక్షణ నిర్వహించి, విశేష నైవేద్యం సమర్పించారు. సాయంత్రం 6గంటలకు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తమతమ ఇళ్ళల్లో దీపారాధనచేసి క్షమామంత్రాలైన "ఓంనమో నారాయణాయ, ఓంనమో భగవతే వాసుదేవాయ, ఓం నమో వేంకటేశాయ" అంటూ పఠించి శ్రీవారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకులు గోవింద రాజదీక్షితులు, కృష్ణశేషాచలదీక్షితులు, ఆగమ సలహాదారులు రామకృష్ణదీక్షితులు, సీతా రామదీక్షితులు, వేదపారాయణదారులు పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల బూందీపోటు, లడ్డూపోటు, లడ్డూవితరణశాల, నెయ్యినిల్వ ట్యాంకర్లు, ఉగ్రాణంలో పంచగవ్యప్రోక్షణ చేసి గత తప్పిదాలను దోషాలను పోగొట్టాలని వేడుకున్నారు.

## నేను తప్పుచేసి ఉంటే..

### దేవుని చెంత మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ప్రమాణం

### - అడ్డుకున్న పోలీసులు



**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ప్రియ భక్తుడిగా.... దైవచింత కలిగిన సేవకుడిగా టిటిడి బోర్డులో రెండు సార్లు ఛైర్మన్‌గా, మూడు సార్లుపాలకమండలి సభ్యుడుగా సేవలందిం చాననని, తానుగానీ తప్పుచేసి ఉంటే నేను నాకుటుం బం సర్వనాశనం అయిపోవాలని మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఉత్కంఠ నడుమ ప్రమాణం చేశారు. పవిత్ర లడ్డూప్రసాదం తయారీలో తప్పు జరిగి ఉంటే సర్వనాశనం అయిపోతాం అని ఘాటుగా వ్యాఖ్యానించారు. స్వామిచెంత సేవకుడిగానే తాను సే వలందించానని, సామాన్యభక్తులకే అదిక ప్రాధాన్యతనిచ్చానన్నారు. ఇటీవల లడ్డూప్రసాదాల తయారీలో నెయ్యికల్తీ జంతువుల కొవ్వునూనె వాడారనే వివాదంపై ఆయన సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. తన అనుచరులతో కలిసి జోరువానలోనూ స్వామివారి పుష్కరిణిలోకి దిగి స్నానమాచరించారు. తడిబట్టలతోనే ఆలయం ముందు వచ్చి శ్రీవారికి నమ స్కరించారు. తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, కుమారుడు భూమన అభినయ్‌రెడ్డి, వైసిపి కార్యకర్తలతో కలిసి వచ్చిన ఆయన అక్కడ నుండి అఖిలాండం వద్దకు చేరుకున్నారు. కొబ్బరికాయకొట్టి చేతిలో కర్పూరహారతితో స్వామివారి ఆలయం ఎదురుగా నిలబడి ప్రమాణం చేశారు. మహామూర్తి శరణాగతి తండ్రి... సర్వ జగద్రక్షకుడు అయిన వేంకటేశ్వరస్వామి లడూ ప్రసాదాలపై వస్తున్న ఆరోపణలపై కొద్ది రోజులుగా నా మనసు కలతచెందింది. ఇక్కడ క్షుద్రరాజకీయాలు మాట్లాడటం నిషేధం, అపచారం. అయితే ఆలయంలో అత్యంత పవిత్రమైన ప్రసాదాలు, లడ్డు విషయంలో కలంకితమైనది అని కలుషితరాజకీయ మను ష్యులు అత్యంత దారుణంగా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించడంతో అక్కడే ఉన్న తిరుమల పోలీసులు వెంటనే స్పందించారు, రాజకీయ వ్యాఖ్యలు చేసిన కరుణాకర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. తిరుమల డిఎస్పీ విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, పోలీసులు, టిటిడి విజిలెన్స్ అధికారులు కరుణాకర్‌రెడ్డిని అక్కడ నుండి పంపివేశారు. ఆయన గోవిందా...గోవిందా అంటూ అక్కడ నుండి అనుచరులతో కారులో వెళ్ళిపోయారు. చివరకు తిరుపతి అలిపిరి గరుడవిగ్రహం వద్ద మీడియాతో మాట్లాడటానికి పోలీసులు అనుమతించలేదు. తీరా ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈరోజు సాయంత్రం స్వామివారికి తప్పులు ఉంటే నాశ నం అయిపోవాలని వేడుకున్నానని, ఎలాంటి రాజకీయవ్యాఖ్యలు చేయలేదని అన్నారు. అయితే కల్తీనెయ్యి ఆరోపణలపై కరుణాకర్‌రెడ్డి సెంటిమెంట్‌గా ప్రమాణం చేశాడనేది భక్తుల్లో వ్యాఖ్యలు వినిపించాయి.

## స్వల్ప మార్పులతో తెలుగు రాష్ట్రాల రైల్వే వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ల బదలీలు

### - పెండింగ్ కేసులతో సహా అప్పగించాలని..

### - తక్షణమే రిలీవ్ చేయాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** తెలుగురాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వేలో వివిధ డివిజన్లలో పని చేస్తున్న పలువురు చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లను బదిలీ చేస్తూ సంబంధిత జోనల్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వారి ఆధీనంలో ఉన్న, పరిష్కారం అయిన, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, ఫైళ్లను సైతం స్వాధీనం చేసుకుని తక్షణం బదిలీ అయిన వారిని రిలీవ్ చేయాలని ఆదేశించారు. బదిలీలైన చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లు.. జోనల్ ప్రధాన కేంద్రంలో పిసిపిఓ కార్యాలయంలో చీఫ్ ఎస్‌డబ్ల్యూఐగా పని చేస్తున్న వి. సుబ్రహ్మణ్యంను సికింద్రాబాద్ డివిజన్‌కు, పని చేస్తున్న పి. నాగవర్ధనిని హైదరాబాద్ డివిజన్‌కు బదిలీ చేశారు. గుంతకల్లు సీనియర్ డిపిఓ కార్యాలయంలో పనిచేస్తున్న నాందేడ్ డివిజన్‌కు బదిలీ అయిన మీనాకుమారి, ఖాదర్ వలీలను ప్రస్తుతం విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసి సర్దుబాటు చేశారు. జోనల్ కేంద్రంలోని రైల్వే శిక్షణా సంస్థలో పని చేస్తున్న సిహెచ్ పద్మ రాజును సికింద్రాబాద్ డివిజన్‌కు, నాందేడ్ డివిజన్‌లో పని చేస్తున్న రవీంద్ర గైక్వాడ్‌ను గుంతకల్లు డివిజన్‌కు, సికింద్రాబాద్ డివిజన్‌లో పని చేస్తున్న పి. శ్రీనివాసులును జోనల్ రైల్వే శిక్షణా సంస్థకు, పద్మరాజు, రవీంద్ర గైక్వాడ్, పి. శ్రీనివాసులుల బదిలీని డిసెంబర్‌లో జరగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల వరకు వీరిబదిలీని నిలుపుదల చేస్తారు.

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

-ఖలీల్ జీబ్రాన్

# రాక్షసక్రీడను నియంత్రించలేమా?


ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృతరూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతు న్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకివస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక, వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడడం లేదు. ఇన్నేళ్ల గా ఇంతగా సాగుతున్నా ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన చర్యలు తీసుకొని నిరోధించలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు స్పష్టమైనసాక్ష్యాలతో వెలుగుచూసి నప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి కార కులకు శిక్ష వేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫ లమవుతున్నది. ర్యాగింగ్ భూతాన్ని అణచివేసేందుకు నాలుగైదు దశాబ్దాల క్రితమే చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. చట్టాలకు సామాన్యులు లోకువ అయితే సమర్థులకు చట్టాలు లోకువ అవుతున్నా యి. ఈ కారణంగా నిందితులు ఏదోరకంగా బయటపడ గలుగుతున్నారు. అందులోనూ నిందితుల్లో ఎక్కువ శాతం రాజకీయ అండదండలున్న లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడం అధికారులు వారిజోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారే మోననిపిస్తున్నది. దీంతో ఎవరు ఏం చేసినా, ఎన్ని హెచ్చరికలు చేసినా భయం లేకుండాపో యి నిరాటంకంగా ర్యాగింగ్ జరుగుతున్నది. సీనియర్ల వేధింపులపై 2019- 21 మధ్యకాలంలో విశ్వవిద్యాల యాల నిధుల సంఘం (యుజిసి)కి అందిన ఫిర్యాదులు కొద్దిగా తగ్గినట్టు కన్పించినా అది కొవిడ్ విజృంభణ వల్లనేనని తెలుస్తు న్నది. 2022లో యుజిసికి దాదాపు పదకొండువందల ఫిర్యాదులు అందితే 2023 నాటికి అది పన్నెండువందల నలభైకి చేరుకుంది. ఫిర్యాదులు అంది నమోదు చేసిన ఈ ర్యాగింగ్ సంఘటనలు మాత్రమే యుజిసికి అందు తున్నాయి. తమ కాలేజీ గౌరవం కోసం, ఇతర కారణాల వల్లనో యాజమాన్యాలు ర్యాగింగ్ సంఘటనలను కప్పిపుచ్చుతున్నారనే ఆరోప ణలను కొట్టివేయలేం. గతంలో విద్యాసంవత్సరం ఆరం భంలోనే ఇవి జరిగేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. యేడాదంతా ఎప్పుడుపడితే అప్పుడు జరుగుతూనే ఉన్నట్లు సమాచారం. అంతెందు కు వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థిని ఆత్మ హత్య, వయనాడ్‌లోని వెట్నరి వైద్యవిద్యార్థి సిద్ధార్థ బలవన్మరణం జనవరి, ఫిబ్రవరి నెలలో జరిగినవే. ర్యాగింగ్ నియంత్రణ విష యంలో విద్యాసంస్థల యాజ మాన్యాలు, ప్రభుత్వాలు అంత కఠినంగా వ్యవహరించ డం లేదనిపిస్తోంది. గత ఆరేళ్లలో దేశంలో రెండు డజన్ల మందికిపైగా మెరిక ల్లాంటి విద్యార్థులు ఈ రాక్షస క్రీడకు బలయ్యైపోయారు. కొందరు ఏకంగా చదువులకు స్వస్తి చెప్తున్నారు. ఈ ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ లాంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెప్తారు. ఇది రానురాను అన్ని కళాశాలలకు పాకింది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్య త్‌ను ఊహించుకుంటూ కాలేజీలో అడుగు పెట్టిన విద్యా ర్థులకు బెరుకు భయం పోగొట్టుకోవడానికి చేపట్టిన పరి చయ వినోద కార్యక్రమం. ఆరంభ దశలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక విద్యుత్‌కేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపో తున్నాయి. అశ్లీలసాహిత్యం నీలిచిత్రాలు, మత్తు పదార్థా లు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమాను షత్వం పరాకాష్ఠకు చేరుకున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూడా మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. అకారణంగా ఎంతో భవిష్యత్ ఉన్న తమపిల్లలను కోల్పో యిన ఆ కుటుంబాలకు గర్భశోకం ఎలా తీరుతుందో ఒక్కసారి ఆలోచించాలి. వివేచణ, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక అకృత్యాలకు పాల్పడుతూ ర్యాగింగ్ పేరుతో హింసించే వారిని విద్యార్థులంటే విద్యా ర్థుల లోకానికే అగౌరవం. ర్యాగింగ్‌ను అదుపు చేయడాని కి ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చర్చ లు, తర్జనభర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరు తున్న ఈ విషసంస్కృతిని నిరోధించేందుకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకు వచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమో దించిన ఈ ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురి చేసినవారికి ఆరునెలలు జైలుశిక్ష, వెయ్యి రూపా యలు జరిమానా విధించవచ్చు. కిడ్నాప్ చేసినా, లేక ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయినా ఐదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా,ఆత్మహత్యకు ప్రేరే పించినా జీవితకాలం లేదా పదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటిని మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయావిద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక, వారిని మరొక చోట ఎక్కడా చేర్చుకోరాదని ప్రకటనలో పేర్కొంది. చట్టమైతే చేశారు. కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే చిత్తశుద్ధి ప్రభు త్వానికి లోపించింది. దేశమంతా ఇదే పరిస్థితి ఉంది. అందుకే ఈ రాక్షసక్రీడ యేడాదియేడాదికి పెరిగిపోతున్న ది. శిక్షల శాతాన్ని పరిశీలిస్తే ఏమేరకు చట్టం అమలవు తున్నదో స్పష్టమవుతుంది. రాజకీయాలకు అతీతంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితేనే ర్యాగింగ్‌కు పాల్పడిన వారికి, ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలు అం దించగలుగుతాం. ఈ ర్యాగింగ్ భూతాన్ని పారద్రోల గలుగుతాం. ఆ దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, కేసులు అన్నీ నిష్ప్రయోజనమే.

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్.లాంగ్‌ఫెలో

నీవెవరినో చూసి అనుకరించాలనుకునే కంటే నీకు నీవు సహజంగా ఉండటం ఎంతో శ్రేయోదాయకం.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### ఒక దేశం ఒకే ఎన్నిక

కేంద్రప్రభుత్వం ఒకదేశం,ఒకే ఎన్నికల విధానానికి అంగీ కారం తెలిపింది. అది చట్టమై, కార్యరూపం దాల్చడానికి మొదటిగా అవసరమైన కేబినెట్ ఆమోదం పొందింది. అయితే ఈదిశగా ఇది మొదటి అడుగు మాత్రమే. వాస్తవ రూపం పొందాలంటే చాలాదూరం, సమయం,కృషి అవ సరమవుతాయి. నిజానికి దేశమంతా, రాష్ట్రాల, స్థానిక సంస్థలు సహాఎన్నికల్ని ఒకేసారి పూర్తి చేయాలనుకోవడం ఒక ఆదర్శం. అది ఆచరణలో పెట్టడానికి మాత్రం ఇప్పు డున్న వాతావరణం కానీ, సంసిద్ధత గానీ సరిపోదు. ఉదాహరణకి ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు. జమ్మూ కాశ్మీర్, హర్యానా, మహారాష్ట్రలకు ఒకేసారి జరపొచ్చు. కానీ పండుగలు, భద్రత పేరుతో మహారాష్ట్ర ఎన్నికల్ని ఎన్నికల సంఘం వెనక్కి పెట్టింది. మూడు రాష్ట్రాల ఎన్నికల నిర్వహణకే ముప్పయిసార్లు ఆలోచించాల్సి వస్తే దేశమంతా ఒకేసారి చేయగలగడం ఆలోచించగలమా?

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలి

ప్రకృతి వైపరీత్యాలకు తోడు ఫార్మాకంపెనీల్లో అకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటి దుష్ఫలితాలు భయం కరంగా ఉంటున్నాయి. ప్రాంతంఏదైనా కార్మికుల సంఖ్యను బట్టి లోపల ఫైర్ సేఫ్టీ పరికరాలు, అంబులెన్స్ అత్యవసర వైద్యం ఖచ్చితంగా ఉండాలి. ప్రమాదాల నివారణకు విధుల నిర్వహణలో ప్రత్యేక నిపుణత గలిగేటట్లు జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వాలి. పరిహారం ఎంత ఇచ్చినా ప్రాణం కోల్పోయి న కార్మికుడి లోటు ఎవ్వరం తీర్చలేరు. కనుక యాజమా న్యాలు తగిన చర్యలు ఏర్పాటు చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### గెజిటెడ్ హోదా కల్పించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులా లలో జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్‌పోస్టులను భర్తీ చేసింది. వీరికి గెజిటెడ్ హోదా ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌లకు గెజిటెడ్ హోదాకల్పించారు. కానీ గురుకులాలలో జూని యర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్ కు కల్పించలేదు. గురుకుల లెక్చరర్స్‌లలో చాలా మంది డాక్టరేట్ పట్ట భద్రులున్నారు. వారికికూడా గెజిటెడ్ హోదా కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### నిరుపయోగంగా 'ఇ-దర్శన్' కేంద్రాలు

దేశవ్యాప్తంగా సుమారు 100కుపైగా ముఖ్య ప్రాంతాల్లో టిటిడీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 'ఇ-దర్శన్' కేంద్రాల ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో దర్శనం, సేవ టికెట్‌లు, వసతి గదులు భక్తులు సులభంగా పొందేవారు. గత ఐదు సంవత్సరాలుగా వీటిని పూర్తిగా మూసివేయడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుమల శ్రీవారిదర్శనానికి సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఆర్జిత సేవ టికెట్‌లు, వసతి గదులు బుకింగ్ లను మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో కేటాయించడంతో సామాన్యభక్తులు శ్రీవారి దర్శనానికి అనేక ఇబ్బందులు పడుతు న్నారు. టిటిడి అధికారిక వెబ్‌సైట్, యాప్ ద్వారా స్వయంగా టికెట్‌లు బుక్ చేసుకోలేని భక్తులు బయట ఇంటర్నెట్ కేంద్రా లను సంప్రదించి అధికమొత్తంలో డబ్బులు చెల్లించి దర్శన టికెట్‌ల కోసం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ఊపిరిపీల్చుకుంటున్న శ్రీలంక

శ్రీలంక మళ్లీ ఊపిరిపీల్చుకుంటోంది. మళ్లీ కొత్త అడుగులు వేస్తోంది. లాటిన్ అమెరికా దేశాలలో లాగే ఇక్కడ కూడా ఎర్ర సూరీడు అందలం ఎక్కబోతున్న నేపథ్యంలో కొత్త ఆశలతో కొత్త ఆలోచనలతో తన ప్రయాణం సాగించడానికి శ్రీలంక ఎదురుచూస్తోంది. ఉక్కిరిబిక్కిరి అయిన ఆర్థికవ్యవస్థను, అందు వల్ల వచ్చిన జనబాహుళ్య వ్యతిరేకతను తిరిగి నమ్మకంగా మలుచుకోవడం అతిపెద్ద సవాల్. చైనా ఇచ్చిన అప్పుల ఊబిలో పడిన శ్రీలంక ఓడరేవును 99 యేళ్లపాటు లీజుకు ధారాదత్తం చేసి ఇప్పుడు బిత్తర చూపులు చూస్తోంది. ప్రజల నిర్ణయాల ఆధారంగా మాత్రమే ప్రభుత్వ పాలసీలు రూప కల్పన జరగాలి తప్ప విశృంఖల విచ్చలవిడితనం పనికిరాదు.

-భారత అవినాష్, జనగామ

### పెరిగిన మాతాశిశు మరణాలు

తెలంగాణ రాష్ట్రంలో మాతా శిశు మరణాలు అధికమైనవి అని వివిధ వర్గాలు తెలుపుతున్నాయి. దీనిపై ప్రభుత్వం నివేదిక తయారు చేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు నిర్లక్ష్యం వహించకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. రవాణా సౌకర్యం లేని మారుమూల ప్రాంతాలకి వైద్యులను కేటాయించి గర్భిణీ స్త్రీలకు వైద్యపరమైన సూచనలుచేస్తూ నాణ్యమైన, వైద్యసదుపాయాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం మాతాశిశు మరణాలరేటు తగ్గించేవిధంగా చర్యలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పెరుగుతున్న ఆత్మహత్యలను నిరోధించలేమా?

***ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ 21నవంబర్ 2022న మొదటి ఆత్మహత్యనిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025నాటికి సమర్థవంతమైన నిఘాయంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్య నిరోధక సేవలను ఏర్పాటు చేయడం, అన్ని విద్యాసంస్థలలో 2030నాటికి మానసిక ఆరోగ్యపాఠ్యాంశాలను చేర్చడంద్వారా 2030నాటికి ఆత్మహత్య మరణాలను 10శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.***

**దుంగ జయరాం**

మహారాష్ట్ర థానేలో 28యేళ్ల సివిల్ సర్వీసెస్ ఔత్సా హికుడు భవనంలోని ఎనిమిదో అంతస్తుల నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త అందరిని కలచి వేసింది. నేడు భారతదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రజా రోగ్య సంక్షోభం ఆత్మహత్య యువతలో మరణానికి ఇది ప్రధాన కారణం. ఆత్మహత్య అనేది సంక్లిష్టమైన మానవ ప్రవర్తన. మనదేశంలో ప్రతి యేడాది లక్షల మంది ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. దేశ చరిత్రలో 2022లో అత్య ధికంగా 1,70,924 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని 4 డిసెంబరు 2023న జాతీయ నేర గణాంక సంస్థ (నేషనల్‌క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) విడుదల చేసిన తాజా నివేదిక తెలిపింది. 2021తో పోలిస్తే ఇది4.2శాతంఅధికం. ఇదేకాలంలో ఆత్మహత్యల రేటు కూడా 3.3శాతం పెరిగిం ది. సంవత్సరంలో ప్రతి లక్ష జనాభాకు ఆత్మహత్యలు చేసు కున్న వారి సంఖ్యను ఆత్మహత్యల రేటుగా పిలుస్తారు. ఇది 2022లో 12.4గాఉంది. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి లో విద్యార్థులు, రైతులు కూడా ఉంటున్నారు. 2022లో వ్యవసాయ రంగంలో 5,207 మంది రైతులు, 6,083 మంది వ్యవసాయ కార్మికులు మన దేశంలో ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలోని మొత్తం ఆత్మహత్య బాధితుల్లో వీరి శాతం 6.6శాతంగా ఉంది. 22,746 (13.3శాతం) ఆత్మహత్యలతో మహారాష్ట్ర మొదటిస్థానంలో ఉండగా తమి ళనాడు 19,834 (11.16శాతం), మధ్యప్రదేశ్ 15,386 (9.0శాతం) కర్ణాటక 13,606 (8.0శాతం) పశ్చిమబెంగాల్ 12,669 (7.4 శాతం)లతో తరువాత నాలుగవ స్థానాలలో నిలిచాయి. సగానికిపైగా ఈ ఐదు రాష్ట్రాలలో నమోదవ్వగా మిగిలిన సగం23 రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల ఖాతాల్లోకి వెళ్లాయి. మన తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ 9980 (5.8శాతం)తో ఏడవ స్థానంలో ఉండగా, ఆంధ్ర ప్రదేశ్ 8908 (5.2 శాతం)తో 9వ స్థానంలోఉంది. ఆత్మ హత్యల రేటులో 43.1మంది మరణాలతో సిక్కిం ప్రథమ స్థానంలో ఉండగా అండమాన్ నికోబార్ 42.8, పుదుచ్చేరి రెండవ,మూడవ స్థానాలలోను, తెలంగాణ 26.3, ఆంధ్రప్ర దేశ్ 16.8మరణాలతో వరుసగా ఆరు,పధ్నాలుగు స్థానాల్లో ఉన్నాయి. చివరిస్థానంలో బీహార్ 0.6తో ఉంది. 2022లో జరిగిన మొత్తం ఆత్మహత్యలలో 18నుండి30 సంవత్సరాల వయస్సుగల యువకులు 35శాతం ఉన్నారు. ఇది అత్యధిక వాటా 30నుండి45సంవత్సరాల వయస్సుగల పెద్దలు 32 శాతం ఉన్నారు. 2021నుండి 2022 మధ్యకాలంలో ఆత్మ



హత్యలు మిజోరంలో 54.5శాతం అత్యధికంగా పెరిగాయి. తరువాత జమ్మూకాశ్మీర్‌లో 30.8శాతం, జార్ఖండ్‌లో 19.5 శాతం పెరిగాయి. ఈ శాన్యప్రాంతంలోని పొరుగున ఉన్న మణిపూర్‌లో అత్యధికంగా 46.9శాతం క్షీణత నమోదైంది. పెద్ద రాష్ట్రాలలో హిమాచల్‌ప్రదేశ్‌లో నివేదించబడిన ఆత్మ హత్యలలో గణనీయమైన తగ్గుదల ఉంది. 2021 నుండి 2022మధ్య 28శాతం తగ్గింది. బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో ఆత్మహత్యలు వరుసగా 15శాతం,6.2శాతం, 6.1శాతం తగ్గాయి. మొత్తం ఆత్మహత్యల సంఖ్య యేటా రెండు శాతం పెరిగితే, విద్యార్థుల ఆత్మహత్యలు నాలుగు శాతం పెరిగాయని ప్రతిష్టాత్మక ఐసి3 సంస్థ తెలిపింది. 2022లో బలవంతంగా ప్రాణాలు తీసుకున్న విద్యార్థుల సంఖ్య 13,044గా ఉంది. ఈ సంఖ్య ముందరి యేడాది 6,654, అత్యధిక విద్యార్థుల ఆత్మహత్యలతో మహారాష్ట్ర 1764అగ్రస్థానంలో ఉండగా, తమిళనాడు 1416, మధ్యప్రదేశ్ 1340, ఉత్తరప్రదేశ్ 1060, జార్ఖండ్ 824 తర్వాతిస్థానా ల్లో ఉన్నాయి. దేశంలో జరిగిన మొత్తం విద్యార్థుల ఆత్మ హత్యల్లో ఏకంగా 49 శాతం ఈ ఐదురాష్ట్రాలలో జరగడం గమనార్హం. అపఖ్యాతిపాలైన కోటా కోచింగ్ సిటీతో రాజస్థాన్ 571మంది విద్యార్థుల ఆత్మహత్యలతో పదోస్థానంలోఉంది. 31.7శాతం కుటుంబ సంబంధిత సమస్యలు, 18.4 శాతం శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు, 4.8 శాతం వివాహ సంబంధిత ఆందోళనలు, 4.5 శాతం ప్రేమ వ్యవహారాలు, 4.1 శాతం రుణభారం దివాలా, 1.9 శాతం ఉపాధి లేమి, 1.2 శాతం పరీక్షలలో వైఫల్యం, 1.2 శాతం వృత్తిపరమైన సమస్యలు, 1.2శాతం ఆప్తుల మరణాలు, 1.1 శాతం ఆస్తి తగాదాలు, 0.8 శాతం పేదరికం, 0.5 శాతం సామాజిక అపఖ్యాతి, 0.5 శాతం అక్రమ సంబంధాలు, 0.2 శాతం నపుంసకత్వం లేదా వంధ్యత్వం, 10.4శాతం తెలియని, 10.7శాతం ఇతర కారణాలతో తనువు చాలిస్తున్నారు. వర కట్న సంబంధిత కారణాల వల్ల స్త్రీలలో ఆత్మహత్య మర ణాలు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నాయి. మొత్తం ఆత్మ హత్యలలో దాదాపు 77శాతం వృత్తిపరమైన వర్గాలలో జరు గుతున్నాయి. ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతు న్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కు టుంబ సంక్షేమమంత్రిత్వశాఖ 21నవంబర్ 2022నమొదటి ఆత్మహత్యనిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025నాటికి సమర్థవంతమైన నిఘాయంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్యనిరోధక సేవలను ఏర్పాటుచేయడం, అన్ని విద్యాసంస్థలలో 2030నాటికి మానసిక ఆరోగ్య పాఠ్యాంశా లను చేర్చడం ద్వారా 2030నాటికి ఆత్మహత్య మరణాల ను 10శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ●

# అతిశీ సమర్థతకు దక్కిన అరుదైన గౌరవం



**డాక్టర్ తిరుణహరి శేషు**

ఎమ్మెల్యే అయిన నాలుగు సంవత్సరాలకి, మంత్రి అయిన 18 నెలలకే ఢిల్లీఎనిమిదవ ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన 43 సంవత్సరాల ఉన్నత విద్యావంతురాలు అతిశీ మర్లేనా సింగ్ దేశవ్యాప్తంగా వార్తలలో నిలిచారు. దక్షిణ ఢిల్లీలోని కల్కాజి శాసనసభ నియోజకవర్గం నుండి 2020లో ఆమ్ ఆద్మీపార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన అతిశీ ఢిల్లీ లిక్కర్ కుంభ కోణంలో అరెస్టు అయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా స్థానంలో విద్యాశాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే తన పనితీరుతో అటు ప్రజల్లోనూ, ఇటు పార్టీ లోను కీలకనేతగా ఎదిగారు. అదే లిక్కర్ కుంభకోణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న సందర్భంలో ప్రభుత్వ పాలనలో కీలకంగా వ్యవహరించిన అతిశీ తన సమర్థతను నిరూపించుకున్నారు. లిక్కర్ కుంభకోణంలో కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తున్న సందర్భంలో పెట్టిన కండిషన్స్‌తో కేజ్రీవాల్ ముఖ్య మంత్రిగా కొనసాగలేని నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీ వాల్ స్థానంలో అతిశీని లెజిస్లేటివ్ పార్టీనేతగా ఎన్నుకోవ డం అతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం తన సమర్థతకు దక్కిన అరుదైన గౌరవంగానే భావించాలి. అతిశీ ఆమ్ ఆద్మీపార్టీలో కార్యకర్తస్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలో 2015లో రెండ వసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అతిశి అప్పటి విద్యా శాఖ మంత్రి మనీష్ సిసోడియాకి సలహాదారుగా పని చేసే సమయంలోనే ఢిల్లీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సంస్క రణలు ప్రారంభించింది. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన విద్య ఆరోగ్య రంగంలో మొహల్లా క్లినిక్‌లు(బస్తీ దవా ఖానలు) మురికివాడలలో ప్రజలకు మౌలిక వసతులకల్పన, మహిళలకి ఆర్టీసీబస్సులలో ఉచిత ప్రయాణం, మహిళలకు నెలకి వెయ్యి రూపాయలు ఆర్థిక సహా యంలాంటి పథకాల రూపకల్ప నలో అతిశీ క్రియాశీల కంగా వ్యవహరించారు. ఢిల్లీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్ప నలో అతిశీ భాగస్వామ్యమే తనని ఒక పాపులర్ నాయకురాలుగా నిలబెట్టింది. ఢిల్లీమోడల్ దేశవ్యా ప్తంగా ప్రాచుర్యం పొందటంలో అతిశీ కృషితనని ఒకసమర్థవంత మైన నాయకురాలుగా నిలబెట్టింది. విద్యా, ప్రజాపనులు, పర్యాటక, స్త్రీ శిశుసంక్షేమంలాంటి కీలకమైన శాఖల నిర్వ హణలో అతిశీ తనదైన ముద్రవేసిందనేచెప్పాలి. పోటీచేసిన మొదటి ఎన్నికలలోనే 2019తూర్పు ఢిల్లీ లోక్‌సభ ఎన్నిక లలో బిజెపి అభ్యర్థి గౌతమ్ గంభీర్ చేతిలో ఓటమి ఎదు రైనా 2020శాసనసభ ఎన్నికలలో విజయంసాధించి అంచె లంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఆమె సమర్థత,పనితీరుకి నిదర్శనం. సునీతా కేజ్రీవాల్, గోపా ల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సోమనాథ్‌భారతి లాంటి వాళ్లని కాదని ముఖ్యమంత్రిగా అతిశీకి అవకాశం ఇవ్వటంతో కేజ్రీ వాల్ బిజెపికి గట్టిసవాలే విసిరారని చెప్పాలి. గతంలో నితీష్ కుమార్ బీహార్‌లో జితిన్ రామ్‌మాంజితో చేసిన ప్రయోగం హేమంత్ సోరెన్ జార్ఖండ్‌లోచంపయ్ సోరెన్‌తో చేసిన ప్రయోగం విఫలమైన నేపథ్యంలో అతిశీతో ఢిల్లీలోకేజ్రీవాల్ చేసిన ప్రయోగం ఎంతవరకు విజయవం తమవుతుందనే చర్చ రాజకీయవర్గాలలో జరుగుతుంది. షెడ్యూల్ ప్రకారం గా 2025ఫిబ్రవరిలో ఢిల్లీశాసనసభ ఎన్నికలు జరిగే వరకు అంటే మరొక నాలుగు నెలలు అతిశీ ఢిల్లీకి ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం ఉంటుంది. ప్రజాసమస్యలపైన తక్షణమే స్పందిస్తారనే పేరున్న అతిశీ ఈ నాలుగునెలలో తనమార్క్ పాలనను అందిస్తారనటంలో సందేహంలేదు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతపార్టీకి విధేయురాలుగా కేజ్రీ వాల్‌కి నమ్మినబంటుగా మళ్లీ కేజ్రీవాల్‌ని ఢిల్లీకి ముఖ్య మంత్రిగా చేయటమే మా కర్తవ్యం అనిచెబుతూ ఢిల్లీ ప్రజ లకు మరింత మంచిపాలన అందిస్తామనే హామీని కూడా ఇచ్చారు. దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో మమత బెనర్జీ, అతిశీ లు మాత్రమే మహిళా ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్నారు. షీలా దీక్షిత్, సుష్మాస్వరాజ్ తర్వాత ఢిల్లీ పాలనా పగ్గాలు చేపట్టిన అతిశీకి రాబోయే రోజులలో అనేక సవాళ్లు ఎదురు కాబోతున్నారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంతో ప్రతిష్ట మసక బారిన ఆమ్‌ఆద్మీపార్టీని రాబోయేశాసనసభ ఎన్నికలలో గెలి పించే పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడంతోపాటుప్రతి పక్షాల నుండి వచ్చే విమర్శలను సమర్థవంతంగా ఎదుర్కొ ని పార్టీప్రతిష్టను నిలబెట్టే బాధ్యతఇప్పుడు అతిశీపైనే ఉన్న ది. ఆక్స్‌ఫర్డ్‌లాంటి అత్యున్నత విద్యాసంస్థలో చదువుకున్న ఉన్నత విద్యావంతురాలైన అతిశీకిసవాళ్లు ఎదుర్కోవటంపెద్ద కష్టంకాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ●



ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ

# ప్రకృతి విపత్తులు నేర్పుతున్న పాఠాలు



**బోరెడ్డి అయోధ్యరెడ్డి**

కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలతో తెలుగు రాష్ట్రాలు వరదల తో అతలాకుతలం అయ్యాయి. కనీ వినీ ఎరుగని రీతిలో ఒకేరోజు 40 నుంచి 50సెంటీమీటర్ల వరకు వర్షా లు కురిసి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలను ముంచెత్తడంతో పాటుగా, విజయవాడలో ప్రళయం సృష్టించా యి. ఈ వరదల కారణంగా లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఈ కుంభవృష్టి కారణంగా బుడమేరు పొంగి విజయవాడలో 2.76లక్షల మందిని ముంచివేసింది. ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. ఒక్కో కుటుంబం లక్ష నుంచి 10 లక్షల రూపాయల వరకు నష్ట పోయింది. భద్రాచలం, మహబూబాబాద్‌లు ముంపు బారిన పడి తెలంగాణలో రూ.9వేల కోట్లు నష్టం జరిగినట్టు తేలిం ది. దీనికి ప్రధాన కారణం అక్రమ కట్టడాలే. బుడమేరు కట్ట నుంచి వంద అడుగుల వరకు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో, నీరు ప్రవహించే దారిలేక విజయవాడ వర దలపాలైంది. సిడ్నీ, బెర్లిన్, న్యూయార్క్, లండన్ వంటి నగరాలు నదుల ఒడ్డునే ఉన్నా అక్కడ ఎప్పుడూ వరదలు రాలేదు. అందుకు కారణం అక్కడ నదులను ఆక్రమించి నిర్మాణలు చేపట్టకపోవడమే. మనిషి స్వార్థంతో ప్రకృతి నాశనమవుతున్నది. ఆ ప్రకృతి మనిషిపై తిరగబడి ప్రతీ కారం తీర్చుకుంటున్నది. దాని ఫలితమే అతివృష్టి, అనా వృష్టి. వాతావరణంలో విపరీతమైన మార్పులు విపరీతమైన వేడికి కారణమవుతున్నాయి. విచ్చలవిడిగా చెట్లు నరకడం, దానికి తోడు కాలుష్యాన్ని పెంచడం మనిషి చేస్తున్నాడు. ఇసుక దోపిడీ, గనుల దోపిడీ, విచ్చలవిడిగా భూకబ్జాలు పెరిగిపోయాయి. చెరువులు, నదులు, అడవుల కబ్జాలకు పాల్పడి ప్రకృతి వనరులను దోచుకుంటున్నారు. మానవుడి స్వార్థానికి అంతులేకుండా పోయింది. దీనికితోడు వాహనా లు, ఫ్యాక్టరీల ద్వారా విపరీతమైన కాలుష్యాన్ని వాతావర ణంలోకి వదులుతున్నారు. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ సంభవించి కరవు కాటకాలు ఏర్పడుతున్నాయి. ప్లాస్టిక్ కాలు ష్యమనేది ప్రపంచానికి పెనుసవాల్‌గా తయారైంది. వాతావరణ మార్పుల కారణంగా దేశంలోని తీరప్రాంత నగరాలకు రానున్న కాలంలో భారీ ముప్పు పొంచి ఉన్నదని బెంగుళూరుకు చెందిన సెంటర్ ఫర్ స్టడీ సైన్స్ టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) తెలిపింది. ఈ అధ్యయనం ప్రకారం 2030 నాటికి ముంబై 10శాతానికి పైగా మునిగిపోతుంది. కొచ్చిన్, ఉడిపి, మంగళూరు, విశాఖ, పూరీ నగరాలకు ముంపు ముప్పు ఉన్న దని ఈ అధ్యయనం తెలిపింది. పట్టణీకరణ పెరిగిన తరు వాత నగరాలలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయి. భూముల ధరలు విపరీతంగా పెరగటంతో స్మశానాలు, పార్కులు, నదులు, చెరువులు, ప్రభుత్వ భూములను ఇష్టా నుసారం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు కట్టడం ఎక్కువైపో యింది. ఎన్ని చట్టాలున్నా వాటిని పట్టించుకోకుండా నాలా లను ఆక్రమించి హైదరాబాద్ నగరంలో విపరీతంగా నిర్మా ణాలు చేశారు. చెరువుల బఫర్‌జోన్లు ఆక్రమించి కట్టడంవల్ల వర్షాలు కురిసినప్పుడు ఆ నీరు చెరువుల్లోకి పోకుండా అడ్డం కులు ఏర్పడుతున్నాయి. దీని కారణంగా నగరంలో వర్షం పడితే రోడ్లు చెరువులుగా మారుతున్నాయి. అందుకే ఆక్ర మణలతో నాశనమైపోయిన హైదరాబాద్ నగరాన్ని పు



నరుద్ధరించటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నడుం బిగించా రు. రాజధాని నగర విస్తరణకు అనుగుణంగా ప్రజలకు విస్తృత సేవలందించేలా, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ (హైడ్రా)ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ పరిధివరకు దాదాపు 2050చదరపు కిలోమీటర్లు, 27 మున్సిపాలిటీ లు, 33 పంచాయతీలతో పాటు స్వయం ప్రతిపత్తితో హైడ్రా పేరిట మహానగరంలో కొత్త వ్యవస్థను ప్రభుత్వం తెచ్చింది. ఈ సంస్థ కమిషనర్‌గా ఐజీ స్థాయి అధికారి ఏవీ రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. చెరువులు ఆక్రమిం చి నిర్మాణాలు చేపట్టిన వాటిపై హైడ్రా చర్యలకు ఉపక్రమిం చింది. చెరువు ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం ప్రారంభించింది. బడాబాబులకు చెందిన కట్టడాలు, ఫామ్ హౌస్‌లు, ఇళ్లను కూల్చివేయటంతో వారి వెన్నులో వణుకు ప్రారంభమైంది. రెండున్నర నెలల వ్యవధిలో పలు ప్రాంతా ల్లోని చెరువులు, పార్కుల్లో 262 నిర్మాణాలను నేలమట్టం చేసింది. 111.72 ఎకరాల స్థలం స్వాధీనం చేసుకుంది. 8 వరకు చెరువులు, పార్కులు రోడ్లపై ఆక్రమణలు తొలగించా రు. నగరంలో నాలాలను ఆక్రమించుకోవటం వల్ల వర్షం దిగువకు వెళ్లలేని ప్రదేశాలను గుర్తించి అక్కడ కూల్చివేతలు చేపడతామని హైడ్రా కమిషనర్ తెలిపారు. నగరంలో పెద్ద నాలాలు 390కి.మీ. పొడవున ఉంటే వాటికి అనుబంధం గా మరో 1200 కి.మీ. పొడవున నాలాలున్నాయి. ప్రభు త్వాల నిర్లక్ష్యంతో దాదాపు70శాతం నాలాలపై అక్రమనిర్మా ణాలు వెలిశాయి. నాలాలను కాపాడాలని 300 కాలనీలకు చెందినవారు హైడ్రాకు ఫిర్యాదులు చేశారు. జంట జలాశయా ల పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఇప్పటివరకు50 ఫిర్యాదులు అందాయి. ఇవేకాదు, అక్రమ నిర్మాణాలకుఅను మతులిచ్చినఅధికారులపై ప్రభుత్వం చర్యలకు దిగింది. అటు వంటి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుచేసింది. బడా బాబులు, రాజకీయ నాయకులకు చెందిన ఫామ్‌హౌస్‌లు కూల్చివేయడంతో ప్రతిపక్షాలు గగ్గోలుపెడుతున్నాయి. అక్రమ కట్టడాల కూల్చివేతలపై ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కార్చ డంమానాలి. కూల్చివేతలకు తాము అనుకూలమని చెబు తూనే విమర్శలు చేయటం తగదు. అక్రమ కట్టడాల కూల్చి వేతల వల్ల కొంతమందికి తాత్కాలికంగా నష్టం కలిగినా, లక్ష లాది మంది ప్రజలకు ఇది మేలు చేస్తుంది. విచ్చలవిడిగా భూ కబ్జాలు జరుగుతున్నాయని, చెరువులు, నదులు ఆక్ర మణలకు గురవుతున్నాయని దశాబ్దాలుగా నిరంతరం చర్చ లు, విమర్శలు చేసుకుంటూ వస్తున్నారు. పత్రికల్లో వీటిపై పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. అయినా ఆక్రమ ణలు ఎక్కడా ఆగడం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎకరాలకు ఎకరాలు ఆక్రమించి అమ్మి సొమ్ము చేసుకొని వెళ్తున్నారు. ఆక్రమణలపై చర్యలకు ఎవరూ ఉపక్రమించటం లేదు. పిల్లిమెడలో ఎవరు గంట కట్టాలనేది ఇన్నాళ్లూ నడు స్తున్న చర్చ. దీనికి చెక్ పెడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రాను రంగంలోకి దింపి అక్రమ కట్టడాల అంతు తేలు స్తున్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లు ఉన్న వాటిలో ఇప్పటికే నివాసం ఉంటున్నట్లయితే ఆ ఇళ్లను కూల్చబోమని హైడ్రా కమిషనర్ పేదలకు భరోసా ఇచ్చారు. భారతదేశంలో 85 శాతానికి పైగా జిల్లాలు వరదలు, అనా వృష్టి, తుఫానుల వంటి ప్రకృతివైపరీత్యాలు ఎదుర్కొంటా యని ఐపీఇ గ్లోబల్, ఎస్రీ ఇండియా అధ్యయనం తేల్చింది. 2036 నాటికల్లా 147 కోట్ల మంది భారతీయులు వాతావ రణ వైపరీత్యాలను ఎదుర్కొంటారని ఈ నివేదిక హెచ్చరిం చింది. భూతాపం, కర్బన ఉద్గారాల వల్ల 2100 నాటికి ఎవరెస్టు శిఖరంపై 70.99 శాతం హిమనీనదాలు అదృశ్య మవుతాయని అంచనా. ప్రకృతిని మనం ఇదేవిధంగా నాశ నం చేసుకుంటూపోతే మన వినాశనాన్ని మనమే తెచ్చుకు న్నట్లవుతుంది. కనుక ఈ విధ్వంసాన్ని ఆపటానికి అందరూ నడుం బిగించాలి. ప్రకృతి వనరులను కాపాడటానికి ప్రభు త్వం చేస్తున్న ఈ చర్యలను అన్ని పార్టీలు, ప్రజలు స్వాగ తించాలి. నాకెందుకంటే.. నాకెందుకంటూ బాధ్యతారాహి త్యంగా ప్రవర్తించకుండా ఈ నగరం మనదంటూ అందరూ ముందుకొచ్చి నగర పరిరక్షణ కోసం కృషి చేయాలి. ●

# క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు



### మేం కోరుకునేది నియమాల ఆధారిత పాలన, సార్వభౌమ త్వాలను గౌరవిం చాల్సిందే: భారత్ పిఎం నరేంద్ర మోడీ

### జోబైడెన్, కిషిద సేవలకు కూటమి నేతల ప్రశంసలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదని భారత ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. నియమాల ఆధారిత అంతర్జాతీయ పాలనకు, ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడానికి మాత్రం ఇది కట్టుబడి ఉంటుందని చెప్పారు. అమెరికాలోని విల్మింగ్టన్‌లో క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగిస్తూ పరోక్షంగా చైనాను ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారు. 'ప్రపంచాన్ని ఉద్రిక్తతలు, సంఘర్షణలు చుట్టుముట్టిన పరిస్థితిలో భాగస్వామ్య విలువల ఆధారంగా క్వాడ్‌తో కలిసి పనిచేయడం మొత్తం మానవాళికి చాలా ముఖ్యం. అన్ని అంశాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. ఆరోగ్య భద్రత, అధునాతన సాంకేతికతలు, వాతావరణ మార్పులు, సామర్థ్య పెంపు వంటి రంగాల్లో సమ్మిళిత చొరవలకు మేం అనేక సానుకూల చర్యలు చేపట్టాం' అని మోడీ వివరించారు.

**సహకారం.. తదుపరి అడుగులపై చర్చలు**

కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సముద్రయాన భద్రత, లాజిస్టిక్స్ వ్యవస్థ, మానవతా సాయాన్ని బలోపేతం చేయడం, విపత్తుల సమయంలో పునరావాస చర్యల్లో సహకరించుకోవడం పైనా చర్చించుకున్నారు. ఉత్తర కొరియా పోకడపైనా ప్రస్తావనకు వచ్చింది. త్వరలో పదవీకాలాలు ముగియబోతున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిద ఈ కూటమికి అందించిన సేవలను నేతలు శ్లాఘించారు. 2025లో క్వాడ్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుండటం సంతోషకరంగా ఉందని మోడీ చెప్పారు. ఆయన విడివిడిగా జపాన్ ప్రధాని ఫుమియో కిషిద, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌లతో సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, రక్షణ, హరిత ఇంధనం సహా మరిన్ని రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించారు. భారత్-జపాన్‌ల సంబంధాలు ప్రపంచ శ్రేయస్సుకు తోడ్పడతాయని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంత శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.

**సంయుక్త ప్రకటన విడుదల**

సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మంచికి ఇదొక శక్తిగా నిలుస్తోందని, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి సానుకూల ఫలితాలను అందిస్తుందని తెలిపింది. దాపరికం లేని అంతర్జాతీయ వ్యవస్థ, మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటామని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది. కేన్సర్‌పై మూకుమ్మడి పోరుకు సహకరించుకుంటామని తెలిపింది. ఇండో- పసిఫిక్ విద్యార్థుల కోసం 5లక్షల డాలర్ల ఉపకార వేతనాలు ఇస్తామని భారత్ ప్రకటించింది.

**సదస్సులో తడబడిన యుఎస్ ప్రెసిడెంట్ బైడెన్**

క్వాడ్ సదస్సులో మోడీని పరిచయం చేసే క్రమంలో బైడెన్ తడబడ్డారు. 'నేను మీ అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నాను. ఇప్పుడు ఎవరిని పరిచయం చేస్తున్నాను..?' అంటూ ఒక్క క్షణం ఆగిపోయారు. తదుపరి ఎవరు? అంటూ తన సిబ్బందిని గట్టిగా మరోసారి అడిగారు. ఇబ్బందికర పరిస్థితి నుంచి బయటపడేందుకు వారు తంటాలు పడ్డారు. 'చైనా మనల్ని పరీక్షిస్తోంది' అంటూ మైక్ ఆన్‌లో ఉండగా ఆయన ఇతర నేతలతో చేసిన వ్యాఖ్య కూడా చర్చకు తావిచ్చింది.



# శ్రీలంక కొత్త అధ్యక్షుడుగా దిసనాయకే ప్రమాణం

**కొలంబో, సెప్టెంబరు 23:** శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనురాకుమార్ దిసనాయకే ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి సచివాలయంలో ప్రధాన న్యాయమూర్తి జయంత జయసూర్య ఆయనతో ప్రమాణం చేయించారు. కాగా శ్రీలంకకు అనురాకుమార్ దిసనాయకే తొమ్మిదో అధ్యక్షుడు. గత ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే సాధించిన ఆయన.. ఈ ఎన్నికల్లో మార్పు, అవినీతి వ్యతిరేక సమాజ నిర్మాణం వంటి నినాదాలతో విస్తృతంగా ప్రచారం చేసి అపూర్వ జనాదారణ పొందారు. ఎన్నికల ప్రసంగాల్లో గత పాలకుల అవినీతి, వైఫల్యాలను ఎత్తిచూపుతూనే జవాబుదారీతనం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.
శ్రీలంక ఆర్థిక సంక్షోభం, రాజపక్సే రాజీనామా వంటి పరిణామాలతో ఏర్పడిన నాయకత్వ శూన్యత, ప్రజల్లో నిరుత్సాహం కమ్ముకొని ఉన్న పరిస్థితుల్లో వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటున్న యువతను.. అవినీతి వ్యతిరేక వైఖరితో ఆకట్టుకున్నారు. ఆవిధంగా అవినీతిపై పోరాటమే ప్రచార అస్త్రంగా చేసుకొని 42.31 శాతం ఓట్లు సాధించి, సమీప ప్రత్యర్థి సాజిత్ ప్రేమదాస సమగి జనవేగయ (ఎస్‌జెబి)పై సంచలన విజయం సాధించారు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శనివారం జరగగా ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదట తొలిప్రాధాన్య ఓట్లను లెక్కించినప్పటికీ అందులో విజయానికి అవసరమైన 50 శాతానికిపైగా ఓట్లు ఓ అభ్యర్థికీ రాలేదు. దీంతో గెలుపును నిర్ధారించేందుకు రెండో రౌండ్‌కౌంటింగ్ చేపట్టారు. ఇందులో కుమార దిసనాయకే విజయం సాధించారు. మొత్తం 1.7 కోట్లమంది నమోదిత ఓటర్లలో 75 శాతానికిపైగా ప్రజలు ఓట్లు వేశారు. ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది.


**1987లో రాజకీయాల్లోకి..**

దిసనాయకే 1987లో మార్క్సిస్టు ప్రభావిత జనతా విముక్తి పెరమున (జెవిపి)లో చేరి, రాజకీయాల్లో ఆరంగేట్రం చేశారు. 1998 నాటికి పొలిట్‌బ్యూరోలో చోటు దక్కించుకున్నారు. 2000లో ఎంపిగా బాధ్యతలు చేపట్టారు. 2004లో శ్రీలంక ఫ్రీడమ్ పార్టీతో కలిసి జెఎన్‌పి ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. చంద్రికా కుమారతుంగ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించారు.

# ప్రపంచ ఘర్షణల పరిష్కారంలో మీ కృషి ప్రశంసనీయం

### నరేంద్రమోడీ ఉక్రెయిన్ పర్యటనకు జోబైడెన్ కితాబు

### భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాలి: అమెరికా



### యుఎస్ ప్రెసిడెంట్ నివాసంలో ఇరువురు నేతల చర్చలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** యుద్ధ కల్లోలిత ఉక్రెయిన్‌సహా ప్రపంచవ్యాప్త సవాళ్లకు పరిష్కార విషయంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చూపిస్తున్న చొరవను అమెరికా అధ్యక్షుడు జో బైడెనన కొనియాడారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిని సంస్కరించి భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడం సహా అలాంటి సంస్థల్లో భారత్ అభిప్రాయం ప్రతిఫలించేలా మార్పులు చేసేందుకు అమెరికా అండగా నిలుస్తుందని ప్రకటించారు. అమెరికా పర్యటనకు వచ్చిన మోడీకి విల్మింగ్టన్‌లోని తన వ్యక్తిగత నివాసంలో ఆతిథ్యం ఇచ్చిన బైడెన్ ఆయనతో జరిపిన చర్చల సారాంశాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్‌మిస్రీ విలేకరులకు వెల్లడించారు. ఉక్రెయిన్ ఉద్రిక్తత చల్లార్చడం సహా అనేక ముఖ్యమైన అంశాలపై వేర్వేరు వ్యక్తులతో భారత్ సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి శాంతియుత పరిష్కాం వైపే భారత్ నిలుస్తోందని మోడీ ఈ సందర్భంగా తెలిపారు. సంక్షోభాన్ని కొలిక్కి తీసుకువచ్చేందుకు వ్యక్తిగతంగానూ తగినంత కృషి చేసేందుకు సిద్ధమని చెప్పారు. సెమీకండక్టర్లు, శుద్ధ ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారానికి వారు ప్రతిన బూనారు.

**భారత్ చొరవపై ప్రశంసల జల్లు**

ప్రధానంగా ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేతలు చర్చలు జరిపినా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పరిస్థి తులు చైనా ఆధిపత్య యత్నాలు వంటివీ ప్రస్తా వనకు వచ్చాయని ఈ భేటీ అనంతరం విడు దలైన వాస్తవాల పత్రం (ఫ్యాక్ట్‌షీట్) వెల్లడిం చింది. ఈ సందర్భంగా ప్రపంచ వేదికలపై భారత్ చొరవపై బైడెన్ అత్యంత సంతృప్తితో అభినందనలు తెలిపారని పేర్కొంది. జి-20, క్వాడ్ వంటి కూటముల ద్వారా సుసంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం ఎలాంటి దాపరికం లేనిరీతిలో భారత్ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. పోలండ్, ఉక్రెయిన్‌లలో మోడీ పర్యటించి శాంతి సందేశం ఇవ్వడాన్ని, ఉక్రెయి న్‌కు మానవతా సాయం అందించడాన్ని బైడెన్ పలుమార్లు కొనియాడారని తెలిపింది. మాస్కో, కీవ్‌లలో చేసిన పర్యటనపై అగ్రరాజ్యాధిపతికి మోడీ వివరించినట్లు సమాచారం. ఉక్రెయిన్ విషయంలో భారత్ ఏమైనా శాంతి ప్రతిపాదన చేసిందా అనే ప్రశ్నకు మిస్రీ సమాధానమిస్తూ- అనేక రకాల మధ్యవర్తులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. సెమీకండక్టర్ల తయారీ విభాగం ఏర్పాటు, దేశ భద్రత, తదుపరి తరం టెలికమ్యూనికేషన్లు, హరిత ఇంధన అనువర్తనాలపైనా మోడీ, బైడెన్ చర్చించుకున్నారు. ఫోర్డు మోటార్ కంపెనీకి చెన్నైలో ఉన్న కర్మాగారాన్ని విదేశీ ఎగుమతులకు వినియోగించుకోవడం సహా పలు అంశాలను నేతలిద్దరూ ఆహ్వానించారు. అమెరికా నుంచి 30ఎంక్యూ-9బిడ్రోన్లను భారత్ కొనగోలు చేసే విషయంలోనూ సానుకూల అడుగులు పడుతున్నాయని బైడెన్ తెలిపారు. త్వరలో పదవీకాలం ముగియబోతున్న బైడెన్‌తో ఇదే చివరి సమావేశం కావడంతో కొంత భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. గత నాలుగేళ్లుగా ఇద్దరి మధ్య స్నేహబంధం కొనసాగింది.


ఇండో- పసిఫిక్ ప్రాంతంలో గర్భాశయ ముఖద్వార కేన్సర్‌పై పోరుకు 75 లక్షల డాలర్లు అందజేసేందుకు మోడీ హామీ ఇచ్చారు.

**మన భాగస్వామ్య బంధం బలమైనది**

భారత్‌తో అమెరికా భాగస్వామ్యం ఎంతో బలమైనది, సన్నిహితమైనది. చరిత్రలో ఎన్నడూ లేనంత గతిశీలమైనది కూడా. నేను, మోడీ ఎప్పుడు కలిసి కూర్చొన్నా సరికొత్త రంగాల్లో సహకారానికి ప్రయత్నిస్తుంటాం. ఈరోజు కూడా అదే జరిగిందని బైడైన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

**మరింత పరిపుష్టత దిశగా అడుగులు**

పరస్పర ప్రయోజనకర అంశాల్లో భాగస్వామ్యాన్ని పరిపుష్టం చేసుకునే దిశగా చర్చలు ఎంతో ఫలప్రదంగా సాగాయి. నాకు చక్కని ఆతిథ్యం లభించింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో పాటు ప్రపంచదేశాల సంబంధిత విషయాలపైనా ఇరువురం అభిప్రాయాలు వ్యక్తం చేసుకున్నామని మోడీ 'ఎక్స్'లో పోస్టు చేశారు.



# అంతరిక్ష కేంద్రం కమాండర్‌గా వ్యోమగామి సునీతా విలియమ్స్ మళ్లీ ఎంపిక

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లో సునీతా విలియమ్స్ చిక్కుకున్న విషయం తెలిసిందే. 8 రోజుల మిషన్ కోసం వెళ్లిన ఆమె బోయింగ్ స్టార్‌లైనర్‌స్పేస్‌క్రాఫ్ట్ సమస్య వల్ల 8 నెలలుగా అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు ఆ స్పేస్ స్టేషన్‌కు కమాండర్‌గా మారింది సునీతా విలియమ్స్. రష్యా కాస్మోనాట్ ఓలెగ్ కోనెనెంకో ఆ కమాండ్‌ను సునీతాకు అప్పగించినట్లు నాసా ప్రకటించింది. కమాండర్ బాధ్యతలు అప్పగింత సమయంలో స్పేస్ స్టేషన్‌లో ఓ సెర్మనీ కూడా జరిగింది. కోనెనెంకో స్పేస్ స్టేషన్‌కు వెళ్లి ఏడాది కావస్తోంది. అతనితో పాటు ట్రేసీ డైసన్, నికోలయి చుబ్‌లు కూడా త్వరలో భూమికి తిరిగిరానున్నారు. స్పేస్ స్టేషన్‌లోని మైక్రోగ్రావిటీ ల్యాబ్‌లో సునీతా వర్క్ చేస్తున్నది. మానవ, రోబోటిక్ మిషన్స్‌కు చెందిన టెక్నాలజీపై ఆమె సైంటిఫిక్ స్టడీ చేస్తున్నది. స్పేస్ స్టేషన్ కమాండ్‌ను సునీతా స్వీకరించడం ఇది రెండోసారి. 12 ఏళ్ల క్రితం కూడా ఆమె ఆ బాధ్యతలు నిర్వర్తించారు. స్పేస్ స్టేషన్‌లో భద్రతను చూసుకోవడమే ఆమె కీలక బాధ్యత అవుతుంది.

# పని ఒత్తిడిపై నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలు వివాదాస్పదం

### ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్, శివసేన



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. విద్యార్థులకు చదువుతో పాటు పని ఒత్తిడిని జయించడం గురించి కూడా విద్యా సంస్థలు బోధించాల్సిన అవసరం ఉందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిచ్చాయి. దీంతో కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. చెన్నైలోని ఓ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. విద్యార్థులకు మంచి విద్య అందించడం, వారికి కొలువులు వచ్చేలా సన్నద్ధత చేయడంతో పాటు వారికి పనిఒత్తిడి నిర్వహణ మీదా బోధన జరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సిఏ చదివిన ఓ యువతి పని ఒత్తిడి తాళలేక మరణించారన్న వార్త తనను కలచివేస్తుందని పేర్కొన్నారు. అయితే కంపెనీ పేరు గానీ, ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి పేరు గురించి ప్రస్తావించకుండా ఆమె మాట్లాడారు. దైవత్వాన్ని నమ్ముకుంటే పని ఒత్తిడిని జయించొచ్చు. దేవుడి మీద నమ్మకంఉంచితే దేవుడి అనుగ్రహం ఉంటే సహజంగానే క్రమశిక్షణ అలవడుతుంది. అప్పుడే ఆత్మశక్తి పెరుగుతుంది. తద్వారా మనోబలం సమకూరుతుంది అని నిర్మలాసీతారామన్ అన్నారు. విద్యా సంస్థలు దైవత్వాన్ని, ఆధ్యాత్మికతను బోధిస్తే పిల్లలు మనోబలంతో వృద్ధిలోకి రాగలరని తాను విశ్వసిస్తానని పేర్కొన్నారు. క్షీణిస్తున్న పని పరిస్థితుల గురించి మాట్లాడకుండా పని ఒత్తిడి జయించడం గురించి మాట్లాడటం పట్ల పలువురు సోషల్ మీడియా యూజర్లు సైతం నిర్మలా సీతారామన్‌ను నిందిస్తున్నారు. కార్పొరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడు మాత్రమే ఆర్థికమంత్రి పట్టించుకుంటారని, కార్పొరేట్ శ్రమదోపిడీకి గురైన అన్నా సెబాస్టియన్ వంటి బాధలు పట్టవంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధితురాలికి అండగా నిలవాల్సింది పోయి ఆమెదే తప్పన్నట్లు మాట్లాడటం సరికాదని వ్యాఖ్యానించారు. క్లిష్టమైన కోర్సుల్లో ఒకటైన ఛార్టర్డ్ అకౌంటెన్సీ డిగ్రీని పూర్తి చేసిన అమ్మాయికి పని ఒత్తిడి గురించి చెప్పాల్సిన అవసరం వీలైతే పని విధానం, సుదీర్ఘ పని గంటలు వంటి అంశాల గురించి చర్చించండి. లేదంటే సున్నిత అంశాల జోలికెళ్లకుండా ఉండండి అంటూ శివసేన నేత ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# కంగనవి నిరాధార ఆరోపణలంటూ మండిపడిన కాంగ్రెస్

### క్షమాపణ చెప్పాలని డిమాండ్

**సిమ్లా, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని బిజెపి ఎంపి కంగనా చేసిన ఆరోపణలను రుజువు చేయాలని లేదంటే నిరాధార ఆరోపణలు చేసినందుకు సోనియాకు క్షమాపణలు చెప్పాలని అనవసరమైన ఆరోపణలు చేసినందుకు సోనియాగాంధీకి క్షమాపణ చెప్పాలి. లేదంటే కంగనాపై పరువునష్టం దావా వేస్తాం అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి విక్రమాదిత్య సింగ్ సవాల్ విసిరారు. ఎమర్జెన్సీ సినిమాకు సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో బాధలో ఉన్న ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. హిమాచల్‌లోని మండీ ఎంపిగా ఉన్న కంగనారనౌత ఆ రాష్ట్ర ప్రభుత్వంపై ఇటీవల తీవ్రస్థాయిలో విరుచుకు





డిమాండ్ చేసింది. లేనిపక్షంలో పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించింది. కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె మానసిక స్థితిని తెలియజేస్తున్నాయి. ఆమెకు పెద్దగా జ్ఞానం లేదని ఆమె వ్యాఖ్యల్లోనే తెలుస్తోంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని చెప్పడం కంటే తెలివితక్కువ ప్రకటన మరొకటి ఉండదు. కనీసం ఒక్క రూపాయి దారి మళ్లించినట్లు నిరూపించాలి. లేదా ఇటువంటి నిరాధారమైన, పడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని ఆరోపిం చారు. ఆ డబ్బులతోనే ఎన్నికల్లో కాంగ్రెస్ ధారాళంగా ఖర్చుపెడుతోందని ఆక్షేపించారు. ఈ చర్యలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయిందని వ్యాఖ్యానించారు. ఇలా కంగనా చేసిన వ్యాఖ్య లను ఖండించిన కాంగ్రెస్ వాటిని నిరూపిం చాలని సవాల్ విసిరింది.

# 'కుల గణన' పేరు చెప్పడానికే భయపడుతున్న ప్రధాని

### ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపాటు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపిపై మండిపడ్డారు. బిజెపి బహుజన వ్యతిరేకి అని ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. కులగణన పేరుచెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని, బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక బిజెపి ఎన్నిక అబద్ధాలు వ్యాప్తి చేసినా రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతి వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఒబిసిలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్‌గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికి పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మహారాష్ట్రలో లోయలో పడిన బస్సు నలుగురు మృతి

**ముంబయి, సెప్టెంబర్ 23:** మహారాష్ట్రలో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. అమరావతికి సమీపంలోని మేలేఘాట్ వద్ద ప్రయాణికులతో వెళుతున్న బస్సు లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అమరావతికి అత్యంత సమీపంలో ఉన్న మేలేఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రయాణికులతో అమరావతి నుంచి ధరణివైపు వెళుతోంది. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో సేమడోహ సమీపంలోని భూత్‌ఖోరా ప్రాంతంలో ప్రమాదకరమైన వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు అదుపుతప్పి వంతెనపై నుంచి లోయలోకి పడిపోయింది. ప్రమాదసయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, 30 మందికిపైగా గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూటీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులను హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.






# అఘాత్యాలను నిరోధించాలి



**ప్రభాతవార్త ఉమ్మడి పశ్చిమ గోదావరి :** మహిళలు, చిన్నారులపై జరుగుచున్న అఘాయిత్యాల నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి సాయని అన్నారు సోమవారం తాడేపల్లిగూడెం నిట్ కళాశాల సెమినార్ హాల్ లో స్పందన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పని ప్రదేశాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రత అనే అంశంపై నిర్వహించిన చర్చ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి సాయిని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ చర్చ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులపై జరుగుచున్న అఘాయిత్యాలు, బహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రత అంశాలపై ఆ అంశాలలో నిష్ణాతులు అయిన మేధావులతో చర్చించి వారి అభిప్రాయాలను స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి సాయిని మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు మరియు పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా పని ప్రదేశాలు, పరిశ్రమలు, పాఠశాలలు, వసతి గృహాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందన్నారు. అఘాయిత్యాల కేసులు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని, సత్వర చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారులు, బాలురు, ట్రాన్స్ జెండర్స్ పై జరుగుతున్న అఘాయిత్యాలను సంబంధిత శాఖలు సమన్వయంతో వారికి న్యాయం అందించడానికి, సత్వర ఆర్థిక సాయం అందించడంలో తోడ్పాటునివ్వాలన్నారు. ప్రతి సంస్థలోనూ మహిళల భద్రత కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించి అనుమాన స్పందనంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తే ఆటకాయిలు, పోకిరీలు రాత్రి సమయాల్లో విచ్చలవిడిగా తిరగకుండా ఉంటారన్నారు. కుటుంబ వ్యవస్థలో సరైన పెంపకం లేకపోతే సమాజంలో సంఘ వ్యతిరేక వ్యక్తులుగా తయారయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రతి తల్లిదండ్రులు సామాజిక బాధ్యతగా ఆడవారిపై గౌరవ భావాలు పెంపొందించేలా పిల్లలను పెంచాలన్నారు. మహిళలపై జరుగుచున్న అఘాయిత్యాలు రోజురోజుకు ఎక్కువైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలు పురుషులు వేరువేరు కాదు సమానము అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో కూడా స్త్రీలపై ఇలాంటి వివక్షతలు జరగకూడదని అన్నారు. 1993 నుండి ఒక లక్ష 68 వేల కంపెనీల్లో స్త్రీలపై లైంగిక వేధింపులు జరిగినట్లు కేసులు నమోదు అయ్యాయన్నారు. అలాంటి వారికి ఆరు కోట్ల యాభై లక్షలు రూపాయలను బాధితులకు పరిహారంగా అందజేయడం జరిగిందని తెలిపారు. భారతదేశంలో దాదాపు 48 శాతం స్త్రీలు అక్షరాసులు ఉన్నారని రాను రాను ఇంకా మహిళలు ముందుకు వెళ్తారని అన్నారు. సైన్సు టెక్నాలజీ లో పబ్లిక్ సర్వీస్ లో 34 శాతం, కార్మిక రంగంలో 37 శాతం ఉన్నారన్నారు. మహిళలు ముందడుగులో

7వ పేజీలో

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు కసరత్తు

- అక్టోబర్,7వ తేదీ నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం-జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి
- గోనెసంచుల,తేమశాతం లెక్కింపు, రవాణా వాహనాలలో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు



ఏలూరు, ప్రభాతవార్త జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సేకరించేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా రైతులకు అవసరమైన నాణ్యమైన గోనెసంచులు అందించడం, తేమశాతం లెక్కించడం, ధాన్యం రవాణాకు వాహనాలు ఏర్పాటు అంశాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం జిల్లా స్థాయి ధాన్యం సేకరణ కమిటీ సమావేశం జేసీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్, 7వ తేదీ నుండి ప్రారంభించేందుకు పూర్తిస్థాయిలో సంసిద్ధులై ఉండాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 5 లక్షల 77 వేల 642 మెట్రిక్ ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయడం జరిగిందని, అందుకు తగిన విధంగా ధాన్యం కొనుగోలుకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 25వ తేదీ నుండి రైతులకు గోనెసంచుల అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్ పోర్టల్ లో రైస్ మిల్లర్లు రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలన్నారు. ఈ-పంట నమోదు, రైతుల ఈ-కెవైసి నూరుశాతం పూర్తి కావాలన్నారు. రైతులు వారు కోరుకున్న రైస్ మిల్లులకే ధాన్యం పంపించేందుకు చర్యలు తీసుక్కడుంటున్నామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించేందుకు ఈనెల 24వ తేదీ నుండి రైతు సదస్సులు నిర్వహించాలన్నారు. సేకరించిన ధాన్యం రవాణాకు ఉపయోగించే వాహనాలకు జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రైతు సేవా కేంద్రం నుండి ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించే సమయంలో తేమశాతం ఖచ్చితంగా లెక్కించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణలో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలని జేసీ అధికారులను ఆదేశించారు. ముందుగానే గోనెసంచుల నాణ్యతను పరిశీలించాలని, పాడైపోయిన గోనెసంచులను ఎట్టిపరిస్థితులలోనూ రైతులకు అందించవద్దన్నారు. రైతులకు అందించే గోనెసంచుల విషయంలో రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణలో ఫిర్యాదులు నమోదుకు ఏలూరు జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేయాలని, వాహనాల కదలికలు, రైతుల నుండి వచ్చే ఫిర్యాదులపై చర్యలను కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ ను జిల్లాలోని రైతులందరికీ తెలియజేయాలన్నారు. రైతు సేవా కేంద్రంలో తేమ శాతం కొలిచే యంత్రాలు, తూనికలు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. మండల స్థాయిలో ఎక్కడా రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తహసీల్దార్లు, ఎంపిడిఓ లు ధాన్యం సేకరణను పర్యవేక్షించాలన్నారు. రైసుమిల్లులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, లారీ యజమానులు అసోసియేషన్ ప్రతినిధులతో అధికారులు సమన్వయము చేసుకుని జిల్లాలో ధాన్యం సేకరణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ ఎన్ .ఎస్. కె. ఖాజావలి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. సత్యనారాయణ రాజు, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మంజుభార్గవి, వ్యవసాయ శాఖ,మత్స్య శాఖల జాయింట్ డైరెక్టర్లు హబీబ్ భాషా, నాగలింగాచారి, ఉప రవాణా కమీషనర్ ఎస్. శాంతకుమారి, జిల్లా సహకారశాఖాధికారి శ్రీనివాస్, తహసీల్దార్లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్, లారీ యజమానులు అసోసియేషన్ ప్రతినిధులు, ప్రభృతులు పాల్గొన్నరు.

# అక్రమ అరెస్టులతో అణగదొక్కలేరు
## –తణుకు మాల మహానాడు యూత్



తణుకు (ప్రభాత వార్త) : నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు చించేసిన సంఘటన పట్ల జరిగిన అన్యాయాన్ని శాంతియుతంగా నిరసించినందుకు అరెస్టులు చేయించడం ద్వారా మమ్ములను అణగద్రొక్కలేరని తణుకు మాల మహానాడు యూత్ కమిటీ అన్నారు. ఏలూరుపాడు సంఘటన పట్ల శాంతియుత నిరసన చేసిన ఆల్ ఇండియా పూలే అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు న్యాయవాది పొట్ల సురేష్ మరియు సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు న్యాయవాది గొల్లపల్లి అంబేద్కర్ అరెస్టు అప్రజాస్వామ్యం అని తెలియజేస్తూ ఈ చర్యని తీవ్రంగా ఖండిస్తున్నామంటూ వారికి సంఘీభావం తెలపడానికి వచ్చిన జై భీమ్ యూత్ సభ్యులు మరియు వివిధ సంఘ నాయకులతో సురేష్ ఇంటి దగ్గర మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శనివారం ఉండి నియోజకవర్గం ఏలూరుపాడులో అంబేద్కర్ ని అవమానించిన ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుని దేశద్రోహం చట్టం కింద అరెస్ట్ చేయాలనీ, అదేవిధంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఎస్సీ ఎస్టీ చట్టం కింద అరెస్ట్ చేయాలనే డిమాండ్ తో స్వేచ్ఛాయుతంగా, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగబద్ధంగా దేశంలోని పౌరులందరికీ సమానంగా ఉందన్నారు. అలాంటి పోరాటం ద్వారా మన హక్కుల్ని మనం కాపాడుకోవాలని ఆ విధంగా యువత ముందుకు రావాలని అక్రమ అరెస్టులు తీవ్రం ఖండిస్తూ ముందుగా రఘురాం కృష్ణంరాజుని పంతం నానాజీ అరెస్ట్ చేసి ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మాట్లాదారు ఈ కార్యక్రమంలో రాజేష్ సోమశేఖర్ రాజశేఖర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రుస్తుంబాధలో మంచి ప్రభుత్వం ప్రోగ్రాం



ప్రభాతవార్త నరసాపురం రూరల్ :నరసాపురం నియోజకవర్గం లో రుస్తుంబాద గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 100 రోజుల్లో పెద్దల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రూ.5 లతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటెన్లను ప్రారంభించారని నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతు మెగా డీఎస్సీ తో 16437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీని చేపటడం, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులు భద్రత కలిపించారు ప్రతి నెల ఒకటో తరికునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. రూ.16774.47 కోట్లు ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతలను అదుకున్నారు విజయవాడ నగరం వర్ధలతో విలవిలలాడుతున్నాడు 10 రోజులు పాటు బసులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడుకున్నారు చంద్ర బాబు గారు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్టంలో మరియు నరసాపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి తెలిపారు. అలాగే నరసాపురం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని త్రాగు నీరు సమస్య లేకుండా చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ పొత్తూరి రామరాజు, ఆకన చంద్రశేఖర్ వలవల నాని, గుబ్బల మారాజు , బందెల రవీంద్ర, బందెల భారతి, మైలబత్తుల సోనీ,గంట కృష్ణ, వట్టిప్రోలు సతీష్ ,నిప్పులేటి తారకరామారావు, పులి భుజంగరావు, మండ శ్రీను,బెల్లంకొండ రాంబాబు,నక్క ఆనందబాబు, పులి శ్రీనివాస్, గ్రంధి నాని ,నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుకొండల పై వారి హయాంలో ఎన్నో తప్పులు

## లడ్డు విషయంలో ఘోర అపరాధం - జనానికి జగన్ క్షమాపణ చెప్పాలి - నరసాపురంలో నిరసన



ప్రభాతవార్త నరసాపురం :తిరుపతిలో జరిగినటువంటి అపరాధ నిమిత్తం నరసాపురం పట్టణం శ్రీ వరాల వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగిన నిరసన ర్యాలీ. కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు , బిజెపి నరసాపురం ఇంచార్జ్ మేకల సతీష్ పాల్గొన్నారు. అనంతరం దోషులను కఠినంగా శిక్షించాలని కలెక్టర్ ఆఫీసులో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తెలుగు మహిళలు,వీర మహిళలు, జనసైనికులు బ్రాహ్మణ సంఘాలు మరియు నరసాపురం ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

# వర్గీకరణ పై పార్లమెంటుకే సర్వహక్కులు

## సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసిన శ్రీధర్



ప్రభాతవార్త నరసాపురం: నరసాపురం మానవుల న్యాయ పోరాట సమితి అధ్యక్షులు న్యాయవాది చోడదాసి శ్రీధర్ మాలల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 20 సంవత్సరాలుగా ఎటువంటి మార్పు లేని చోట ఏ విధంగా సుప్రీంకోర్టు ఈ అంశంలో తీర్పు ఇవ్వగలరని ప్రశ్నించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయవాది భరత్ చే ఆయన రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. ఉన్న స్థితిని కొనసాగించాలని ఆయన కోర్టును కోరారు. ఇటువంటి చట్టాల్లో మార్పులు చేయడానికి కేవలం పార్లమెంటుకు మాత్రమే సంపూర్ణ అధికారాలు ఉంటాయి తప్ప కోర్టు ఎటువంటి తీర్పు ఇలాంటి అంశాలపై ఇవ్వడం సాధ్యం కాదన్నారు.

# జంగారెడ్డిగూడెంలో 70శాతం పూర్తైన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ బిజెపి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు నిర్వహణలో బిజెపి 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమం బుట్టాయిగూడెం రోడ్డు రామాలయం గుడి వద్ద ప్రముఖ్ సూరిభట్ల సుబ్బయ్య చారి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. దేశవ్యాప్తంగా 15 కోట్ల మంది సభ్యులను బిజెపిలో చేర్చాలనే లక్ష్యం కాగా, ఒక్క జంగారెడ్డిగూడెం పట్టణంలో 70 పూరైందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి మూడేళ్లకు ఒకసారి జరుగుతుందని. దానిలో భాగంగా ప్రజలు ఎవరైనా దేశం కోసం, సమర్థవంతమైన నాయకత్వం కోసం జాతీయ భావాలతో బిజెపిని బలపరచాలన్నారు. 8800002024 అనే నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వటం ద్వారా సభ్యత్వం పొందవచ్చునని తెలిపారు. అలాగే సీనియర్ నాయకులు మల్లాది సీతారామారావు మాట్లాడుతూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఉండటం వల్ల రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలు పివి రామలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం అపవిత్రం చేయటం బాధాకరమన్నారు. ప్రసాదంలో పంది, చేప, సోయాబీన్ ఇలాంటి కొవ్వుతో తయారుచేసిన ప్రసాదాన్ని ఇచ్చి ప్రపంచవ్యాప్తంగా హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసేవిధంగా గత ప్రభుత్వాలు పని చేశాయని ఆమె దుయ్యబట్టారు. తక్షణమే సిబిఐ ఎంక్వయిరీ వేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. బుచ్చయ్య చారి మాట్లాడుతూ, మూడు పార్టీలు కలిసి కూటమిగా పని చేస్తున్నందున ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి కుళాయిలు, పెన్షన్లు ప్రధానమంత్రి ఇల్లు ఏది రాకపోయినా నిరభ్యంతరంగా నిలదీయవచ్చునని ఆ స్వేచ్ఛ ప్రజలకు ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కోన కళ్ళ వెంకటేశ్వరరావు, పట్టణ సభ్యత్వ సహ ప్రముఖ్ లు అడపా రత్తయ్య, తాటికొండ సుధాకర్, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్, కుంచాడ దుర్గాప్రసాద్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## టపాసులు అమ్మటానికి లైసెన్సులు షురూ

ఏలూరు, సెప్టెంబరు, 23: అక్టోబరు, 31వ తేదీన జరగబోవు దీపావళి పండుగ సందర్భంగా ఏలూరు రెవిన్యూ డివిజన్ పరిధి లోని మండలాల నందు తాత్కాలికంగా దీపావళి బాణా సంచా సామాగ్రిని అమ్ముకొనుటకు తాత్కాలిక లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకునేవారు ది 25.09.2024 నుండి 15.10.2024 తేదీ లోపు ఏలూరు రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయము, నందు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి సోమవారం తెలిపారు. ధరఖాస్తుతో పాటు దరఖాస్తు దారుని ఆధార్ కార్డు, పాన్ కార్డు, చలానా ఒరిజినల్ మరియు దరఖాస్తుదారుడు తప్పనిసరిగా జిఎస్ టి చెల్లించి సదరు రసీదును జతపరచాలన్నారు. సదరు ప్రభుత్వ ఉత్తర్వులనుసరించి లైసెన్సులు మంజూరు చేయబడతాయన్నారు.

# శంషాబాద్ కు రైట్.. రైట్

## బస్సు ప్రారంభించిన నాయకర్



ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం నుండి హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టు కు నూతన బస్ సర్వీస్ ను జెండా ఊపి ప్రారంభించిన నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ . ఈ కార్యక్రమంలో టిడిపి నర్సాపురం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు , ఆర్. టి. సి డిపో మేనేజర్ సుబ్బ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ టి. ధనలక్ష్మి, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ,వలవల నాని, కొల్లు పెద్దిరాజు,కౌన్సిలర్ లు తోట అరుణ, కొప్పాడ కృష్ణవేణి, కోటిపల్లి సురేష్, బందెల రవీంద్ర, గంట కృష్ణ, నిప్పులేటి తారకరామారావు, పోలిశెట్టి సాంబ, పొన్నాల నాగబాబు,తిరుమాని వెంకటరాజు, ఒడుగు ఏసుబాబు, వట్టిప్రోలు సతీష్, కొప్పాడ అనంత, కాగిత వెంకటేశ్వరరావు, మరియు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్



ఏలూరు, సెప్టెంబరు, 23: ప్రభాతవార్త: స్థానిక ఏలూరు సర్వజన హాస్పిటల్ నందు సోమవారం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో భాగంగా ఏర్పాటు చేయబడిన ఎబిహెచ్ఎ రిజిస్ట్రేషన్ కౌంటర్లను హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. సిహెచ్. సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయుష్మాన్ భరత్ హెల్త్ ఎకౌంటు (ఎబిహెచ్ఎ) నమోదు వలన లభించే లాభాలను తెలిపారు. అదే విధముగా ఎబిహెచ్ఎ ఎపిపి నందు నమోదు చేసుకొని, టోకెన్ పొందే విధానము, వైద్య సేవలను పొందు విధానముల గురించి ఎబిడిఎం నోడల్ అధికారిణి డా. వి. ఉషాకిరణ్ సవివరముగా తెలిపారు. అలాగే డిప్యూటీ సూపరింటెండెంట్ డా. మల్లికార్జున, ఆర్ఎంఓ డా. దుర్గ కుమార్, ఎబిహెచ్ఎ రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతనుగూర్చి వివరించారు. కార్యక్రమములో వివిధ వైద్య విభాగాదిపతులు (డాక్టర్స్), నర్సింగ్ సూపరింటెండెంట్లు, హెడ్ నర్సు, జిజిహెచ్, ఏలూరు ఎబిడిఎం టీం, ఎబిహెచ్ఎ పర్యవేక్షణ సిబ్బంది, ఈ-హాస్పిటల్ రోల్-అవుట్ మేనేజర్లు, ఫార్మసీ సుపర్వైసర్, బయోమెడికల్ సిబ్బంది, మరియు ఇతర ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్యాన్ని ప్రతి ఒక్కరూ మెరుగు చేయాలి

ప్రభాతవార్త నరసాపురం :కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న "స్వచ్ఛత హి సేవ" పక్షం (15 )రోజుల క్యాంపెయినంగ్ లో భాగంగా రేపు(24.09.2024) ఉదయం 9:30 గంటలకు నరసాపురం పురపాలక సంఘ కార్యాలయం నందు పని చేయుచున్న పబ్లిక్ హెల్త్ వర్కర్లకు గవర్నమెంట్ హాస్పటల్ నందు హెల్త్ క్యాంప్ గౌరవ శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ గారు ,గౌరవ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ జయరాజు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నది ,కావున ఈ హెల్త్ క్యాంప్ నందు గౌరవ వైస్ చైర్ పర్సన్లు గౌరవ వార్డు మెంబర్లు మరియు గౌరవ కో ఆప్షన్ సభ్యులు హాజరవుతారు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 4.గంటలకు నరసాపురం పురపాలక సంఘము ప్రధాన రక్షిత మంచినీటి సరఫరా విభాగంలోని వాటర్ క్లారిఫ్లోక్యూలేటర్ క్లీనింగ్ జరుగుతుంది కావున అందరు పత్రిక మిత్రులు మరియు మీడియా మిత్రులు రావలసిందిగా కోరుచున్నాము

# కొత్తపల్లి ని కలిసిన కమిషనర్



ప్రభాతవార్త నరసాపురం :మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం . అంజయ్య . వారితో మున్సిపల్ రివెన్యూ ఆర్.ఐ. నానాజీ.ఏఈ సునీల్ ఉన్నారు. కొత్తపల్లి పట్టణంలో గల సమస్యలను కమిషనర్ దృష్టికి తెచ్చారు. మెరుగైన పారిశుధ్యన్ని అందించాలని సూచించారు. పట్టణ సమస్యలు పరిష్కారంలో తన సహకారం ఎప్పుడూ ఉంటుంద ని తెలిపారు.

# కిశోర్ బాలికలు పోషకాహారం తీసుకోవాలి



అత్తిలి – సెప్టెంబర్ 23 ( ప్రభాత వార్త ): కిశోర్ బాలికలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం. శ్రీదేవి అన్నారు. అత్తిలి మండలం తిరుపతి పురం గ్రామం లో పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. చిరు ధాన్యాల ఉపయోగాలను తెలిపారు . గ్రామ సర్పంచ్ కాండూరి మణికంఠ, టీడీపీ నాయకులు బోబ్బా చంటి ,గంటా వెంకటేశ్వరరావు ,సామాన సత్తిబాబు, జోగి వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .అనంతరం గ్రామం లో ర్యాలీని నిర్వహించారు.

# కుట్టు శిక్షణ పొందిన మహిళల కుట్లు ప్రదర్శన .

అత్తిలి – సెప్టెంబర్ 23 ( ప్రభాత వార్త ):పిఠాపురం విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం డాక్టర్ ఉమర్ ఆలీషా వారి అనుగ్రహంతో ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ దండు పద్మావతి సౌజన్యంతో ఉచిత కుట్టు శిక్షణ రెండవ శిబిరం ముగింపు సందర్భంగా శిక్షణ పొందినవారు వారు నేర్చుకున్న అనేక రకాలైనజాకెట్లు, వివిధ రకాల డ్రెస్ డిజైన్లను ప్రదర్శించారు. ఈ శిక్షణ తమకు ఎంతగానో ఉపయోగపడిందని వారందరూ ఆనందం వ్యక్తం చేశారు. శిక్షణ ఇప్పించిన డాక్టర్ పద్మావతి కి కృతజ్ఞతలు తెలిపారు.

# కొనాల వెంకటేశ్వర రెడ్డికి సత్కారం



పెనుమంత్ర–ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు శ్రీ వేణుగోపాల రెడ్డిని పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ బాస్కెట్బాల్ కోర్టులో సీనియర్ బాస్కెట్బాల్ ప్లేయర్ కొనాల వెంకటేశ్వర్ రెడ్డిని ప్రతిరోజు బాస్కెట్బాల్ మ్యాచ్లను నిర్వహించారు. గణపతి నవరాత్రుల్లో పాల్గొంటూ అనేక సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటున్న సందర్భంలో ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనాల వెంకటేశ్వర రెడ్డిని ఆహ్వానించి ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ నందు సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఇంటర్నేషనల్ బాస్కెట్బాల్ ప్లేయర్ అయిన సత్తి సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర్ రెడ్డి ఏ కార్యక్రమం తలపెట్టిన తన వంతు సహాయ సహకారాలు అందజేస్తారని అన్నారు. జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ కర్రి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పెద్దలపట్ల గౌరవ భక్తి బావాలతో మెలుగుతూ క్రీడా స్ఫూర్తితో అందరి ఆశీస్సులను అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, కర్రి మురళి శ్రీనివాస రెడ్డి, సత్తి సత్యనారాయణ రెడ్డి, గొలుగూరి సత్యనారాయణ రెడ్డి ,కర్రి వినాయక రెడ్డి, వెలగల సత్తిరెడ్డి, వెలగల నగేష్ రెడ్డి, కర్రి కృష్ణారెడ్డి, ద్వారంపూడి సోమరెడ్డి, జి ఎన్ వి ఎస్ కృష్ణారెడ్డి (వేణు) తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ దిశగా పాలన సాగుతోంది - తెలుగు మహిళ అధ్యక్షురాలు చంద్రకళ



జనార్ధనవరం(చాట్రాయి), సెప్టెంబర్23, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసి సంక్షేమ పాలన అందిస్తోందని చాట్రాయి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదాసు చంద్రకళ అన్నారు. చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసించి భారీ మెజారిటీతో విజయం చేకూర్చారని అందువల్ల అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ కొనసాగుతోందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజుల్లోనేఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగుతున్న కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జనార్ధన వరం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగమల్లి వెంకటేశ్వరరావు, బొద్దు వెంకటేశ్వరరావు, కోవిలంపాటి రామారావు, రత్తయ్య, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామంలో విజయ మిల్క్ డైరీ డైరెక్టర్ బొట్టు రామచంద్ర రావు ఆధ్వర్యంలో వంద రోజులు పాలనపై ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.

# తణుకు టీం రెడీ - 200 మందితో వివిధ క్రీడల టీములు

తణుకు (ప్రభాత వార్త) :జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ పోటీలలో పాల్గొని విజేతలు కావడానికి తణుకు నియోజకవర్గం నుంచి వివిధ క్రీడల టీములను సిద్ధం చేసినట్లు నియోజకవర్గ సమన్వయకర్త సంకు సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన క్రీడాకారుల వివరాలను విలేకరులకు అందించారు. తణుకు నియోజకవర్గం స్కూల్ గేమ్స్ ఎంపికలలో భాగంగా మొదటి రోజు అథ్లెటిక్స్, చెస్, బాడ్మింటన్ క్రీడలంలో పోటీలు నిర్వహించి నియోజకవర్గం జట్టును ఎంపిక చేసినట్టు నియోజకవర్గం కోర్డినేటర్ సంకు సూర్య నారాయణ తెలిపారు. ఈ పోటీల్లో తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు హాజరు అవగా వారిలో ప్రతిభ ఆధారం గా 60 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్టు వారు తెలిపారు. ఈ పోటీలను వ్యాయమ ఉపాధ్యాయులు బి. జూన్సన్, టీ. వినోద, వై. సోమయాజులు, ఎమ్. నాగరాజ్యం, కె. సుబ్బారావు, ఎన్. అప్పారావు, జి. రవి, కె. శ్రీనివాస్, జి. తాతారావు, జి. శ్రీతల్లి, కె. సంధ్యారాణి,పి. చిట్టితల్లి, వి. సుమలత, జి. ప్రసాదరెడ్డి, ఆర్. అరుణ, కె. బాబురావు, పి. నీలవేణి, పి. ప్రసాద్, ఎస్. సతీష్ బాబు, పి. జయమ్మ,,కె. అనిల్, పి. కళ్యాణ్ పర్యవేక్షించారు.

# శాంతి హెూమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అపచారానికి నివృతిగా లఘు సంప్రోక్షణ మహా శాంతి హెూమం చిన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శాంతి హెూమం, పంచాంగవ్యాలతో సంప్రోక్షణ నిర్వహించిన అర్చకులు హెూమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆవాహన కార్యక్రమం శ్రీవారి దగ్గర దినుసులు చల్లి కుంభ ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హెూమంలో పాల్గొన్నారు. అనంతరం లడ్డు తయారీ విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఉద్యోగులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,మండల అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను, బిజెపి నాయకులు వాసు జనసేన పార్టీ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన జడ్పీ చైర్మన్ పద్మశ్రీ

ఏలూరు, సెప్టెంబర్, 23: ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ సోమవారం ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. వెట్రిసెల్వి ని కలుసుకున్నారు. ఈ సందర్భంగా, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పెదపాడు మండలంలోని కొన్ని గ్రామాల్లో పంట పొలాలు మునిగిపోయాయని, కావున రైతులు క్రొత్త పంట వేసుకోనుటకు వీలుగా కృష్ణా కాలువ ద్వారా నీటిని విడుదల చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో, కలెక్టర్ గారు తక్షణమే ఎస్.ఈ. ఇరిగేషన్ అధికారిని ఫోన్ చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ చర్యలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని పద్మశ్రీ తెలిపారు.

# అఘాత్యాలను నిరోధించాలి

ఉన్నారని అన్నారు. ఇస్రోలో ప్రధాన పాత్ర పోషించింది ఒక మహిళనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధానమంత్రి ముద్ర యోజన మహిళలకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు ఖర్చులకు రుణాలు స్వీకరించడంలో పురుషుల కన్నా స్త్రీలు ముందు ఉన్నారని ఆమె పేర్కొన్నారు. అన్ని రంగాలలో ముందున్న స్త్రీలపై దాడులు జరుగుతూనే ఉన్నయని అన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు జాతీయ మానవ హక్కుల కమిషన్ ద్వారా సత్వర న్యాయం అందేలా సహకరిస్తామని అన్నారు. నిష్టాత్తులు, విజ్ఞానవంతులు ఇచ్చిన అభిప్రాయాలను ఒక నివేదిక రూపంలో ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ విజయ భారతి సాయిని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కళాశాలలో, సంస్థలలో కౌన్సిలింగ్ ఇచ్చే ప్రొఫెసర్లను నియమించాలని అన్నారు. కుటుంబాలలో ఆడ, మగ అనే లింగ బేధం లేకుండా చూడాలన్నారు. స్త్రీలపై అఘాయిత్యాలు జరగకుండా షార్ట్ ఫిలింలో అడ్వర్టైజ్మెంట్ల ద్వారా సంస్థల్లోనూ, కాలేజీల్లోనూ, బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించడం ద్వారా అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన ఫౌండేషన్ భోగిరెడ్డి ఆదిలక్ష్మి, నిట్ కళాశాల రిజిస్టర్ దినేష్ శంకర్ రెడ్డి, హార్టికల్చర్ యూనివర్సిటీ సైంటిస్ట్ కరుణశ్రీ, స్త్రీలపై జరిగే వివక్షతలపై మాట్లాడారు. రవీంద్ర భారతి, డివైఈవో బాపయ్య శర్మ, అడ్వకేట్ శ్యాంప్రసాద్, ప్రిన్సిపల్ లక్ష్మీ సరోజ, డాక్టర్ చిట్యాల సురేంద్ర, ఎన్ఐటి ప్రొఫెసర్ కార్తీక శర్మ, విద్యార్థులు, వివిధ సంస్థలకు చెందిన వారు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఇన్చార్జి ఆర్డీవో మరియు కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, స్పందన ఫౌండేషన్ భోగిరెడ్డి ఆదిలక్ష్మి జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఎడ్లబండితో ర్యాలి



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అనే కార్యక్రమం చింతలపూడి నియోజకవర్గం ఆడమిల్లి కేశవరావు, నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని సేకరణ కేంద్రం దగ్గర నుండి ఎడ్లబండితో ర్యాలీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజ్ఞప్తి చేశారు. సాయంత్రం చింతలపూడి, లింగగూడెం కార్యక్రమంలో ఎమ్మెల్యే రోషన్కుమార్ పాల్గొననున్నారని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది గ్రామంలో స్థానిక సర్పంచ్ గూడపాటి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, వీరాంజనేయులుల సమక్షంలో గోద్రెజ్ గెలల ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని గ్రామాలలో జరిగే ఇది మంచి ప్రభుత్వం ప్రకటనలో తెలిపారు.

## పౌష్టికాహార మహెూత్సవాలు



పోడూరు, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త: పోడూరు మండలం పోడూరు సెక్టార్ చంద్రరాజు చెర్వు అంగన్వాడి కేంద్రం నందు పౌష్టికాహార మాసోత్సవాలు సూపర్వాజర్ మోహన్ రాణి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు సమతుల్య ఆహారమైన పౌష్టికాహారం తీసు కోవాలన్నారు. ప్రతిరోజు ఆహారంలో గుడ్లు, పాలు, ఆకుకూరలో ఉండాలన్నారు. రక్తహీనతకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు వైద్య సిబ్బంది ఇచ్చే సూచనలు సలహాలు పాటించాలన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం అందించే పౌష్టికాహారం కిట్లు, బాలామృతాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ వి. లక్ష్మి నరసింహా , కె. శ్రీరంగ తదితరులు పాల్గొన్నారు.

## మద్ది ఆలయ ఈవో బదిలి



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : జంగారెడ్డి గూడెం మండలం గుర్వాయి గూడెం గ్రామంలో ఉన్న మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈవో ఆకుల కొండలరావు కృష్ణాజిల్లా గుడివాడ సమీపంలో కొండాలమ్మ దేవాలయానికి బదిలీ అయ్యారు.

# భేటీ బచావో –బేటీ పడావో కార్యక్రమం



పెనుమంట్ర– ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు విద్యార్థి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు భేటీ బచావో –బేటీ పడావో కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పిసి, పి ఎన్, ఓటి,యాక్ట్ పై అవగాహన, ఆరోగ్య విద్య భోదన కార్య క్రమము ఏర్పాటు చేయడం జరిగినది. బే టీ బచావో –బేటీ పడావో, కిషోర బాల బాలికల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, రక్త హీనత వలన కలిగే నష్టాలు, పౌష్టికాహారం, బాల్య వివాహముల పై అవగాహన, ఆడపిల్లల పై జరిగే అత్యచారాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రామారావు, పీహెచ్ఎన్ ఉమాదేవి, విద్యార్థి స్కూల్ యొక్క యాజమాన్యం పి వెంకట్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు .తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో కరపత్రం విడుదల



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం కొత్త మున్సిపాలిటీ కార్యాలయం పక్కన వేంచేసి యున్న శ్రీ చక్ర సహిత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఈమని శశి కుమార్ చేతుల మీదుగా ధన కుమార్ ఆధ్వర్యంలో దసరా ఆహ్వాన కరపత్రాలు సోమవారం ఆవిష్కరించారు. దసరా శరన్నవరాత్రులు ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం ఆలయం నిర్మాణ కర్తలు బవిరిశెట్టి మురళి కృష్ణ పద్మ కుమారి దంపతుల, ఆలయ కమిటీ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ విశిష్టతను కె విజయ శర్మ వివరించారు. శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు 100 సంవత్సరాలు పూర్వం పైగా వెలసిన దేవత అని తెలిపారు. ఈ కార్యక్రమానికి బవిరిశెట్టి నాగేశ్వరావు, సత్యనారాయణ, కొత్త గుండ శ్రీనివాస్, రొక్కం ఆదినారాయణ రావు, నారాయణరావు రాములు తదితరులు అమ్మ వారిని దర్శించుకొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గంగానమ్మ అమ్మవారి కరపత్రం ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం పట్టణ నడిబొడ్డులో వేంచేసి ఉన్న పట్టణ ప్రజల ఇలవేల్పు గంగానమ్మ అమ్మవారి దసరా నవరాత్రులు ప్రారంభమవుతున్న సందర్భంగా ఆహ్వాన కరపత్రాలను పట్టణ ప్రముఖులు, విలేకరుల సమక్షంలో మన గంగానమ్మ ఆలయం వద్ద సోమవారం ఆవిష్కరించారు. ఆలయ అర్చక స్వాములు పెద్దింటి నరసింహాచార్యులు, వాడపల్లి శేషాచార్యులు దసరా నవరాత్రులలో అమ్మవారి ప్రాముఖ్యతను, గంగానమ్మ అమ్మవారి దసరా విశిష్టతను, తదితర అంశాలను వివరిస్తూ ఆహ్వాన కరపత్రములను ఆవిష్కరించి దసరా నవరాత్రులలో జరుగు పూజా కార్యక్రమాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కాకాని శ్రీహరిరావు, ఆలయ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.


ఆర్.ఓజిపి.నెం.83/2007/ఎ1

పురపాలక సంఘ కార్యాలయం.
నరసాపురం, తేది. 23-09-2024.

**బహిరంగ వేలం నోటీసు**

నరసాపురం పురపాలక సంఘమునకు సంబంధించి ఈ దిగువ తెలిపిన వివిధ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సుల యందు గల ఖాళీగా ఉన్న షాపు రూములను మూడు సంవత్సరముల కాలపరిమితికి లీజుకిచ్చుటకు గాను ది.08-10-024 వ తేది మంగళవారం ఉదయం. 11.00 గంటలకు పురపాలక సంఘ కార్యలయంనందు శ్రీ కమీషనర్ వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. కావున సదరు వేలమును ఆమోదించుటకు గాని లేక ఎట్టి కారణములు చూపకయే నిరాకరించుటకు గాను గౌరవ కౌన్సిల్ వారికి అధికారము కలదు.

| క్రమ సంఖ్య | షాపింగ్ కాంప్లెక్స్ వివరములు | షాపు రూము నెం. | సాల్వేన్సీ రూ. | ధరావత్తు రూ. |
|---|---|---|---|---|
| 1. | శిధిలావస్థకు చేరి తొలగింపబడిన విలేజి చావడి మరియు యర్రమిల్లి నారాయణ మూర్తి మునిసిపల్ కాంప్లెక్స్ స్థానంలో నూతనముగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ | గ్రౌండ్ ఫ్లోర్ నందలి షాపు : - జనరల్ - 11 నెంబరు గల షాపు | రూ. 1,00,000/- | రూ. 75,000/- |
| | | ఫస్ట్ ఫ్లోర్ నందలి షాపు :- జనరల్: - 13 మరియు 16 నెంబర్ గల షాపులు | రూ. 1,00,000/- | రూ. 50,000/- |
| 2. | డా॥ కొప్పర్తి వేణుగోపాలరావు మున్సిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ | గ్రౌండ్ ఫ్లోర్ నందలి షాపులు : - జనరల్: - 3 ,4,9,12,17 మరియు 24నెంబర్లు గల షాపులు | రూ. 75,000/- | రూ. 75,000/- |
| | | ఫస్ట్ ఫ్లోర్ నూందలి షాపులు : - జనరల్: - 1,3,5,9,10,12,14,15, 17,19,20,21,23,24 నెంబర్లు గల షాపులు. | రూ. 75,000/- | రూ. 50,000/- |
| | | ఫస్ట్ ఫ్లోర్ నందలి షాపులు : - షెడ్యూలు కులము : -16 నెంబర్ గల షాపు | -- | రూ.50,000/- |
| | | ఫస్ట్ ఫ్లోర్ నందలి షాపు : షెడ్యూలు తెగలు - 8 నెంబర్ గల షాపు | | |
| | | ఫస్ట్ ఫ్లోర్ నందలి షాపు : వికలాంగులు - 6 నెంబర్ గల షాపు | రూ. 75,000/- | రూ. 50,000/- |
| 3. | 12వ వార్డు పార్క్ రోడ్డులో గల మునిసిపల్ స్థలములో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ రేకుల షెడ్డు షాపు రూములు | జనరల్ షాపు : 1 నెంబరు గల షాపు | రూ.1,00,000/- | రూ. 50,000/- |
| 4. | శిధిలావస్థకు చేరి తొలగింపబడిన శ్రీ మండా సత్యనారాయణ మూర్తి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు ఫిష్ మార్కెట్ స్థానంలో నూతనముగా నిర్మించిన శ్రీ మండా సత్యనారాయణ మూర్తి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు ఫిష్ మార్కెట్. | జనరల్ షాపులు : 4,5,7,8,33,34,36,37,38 నెంబరు గల షాపులు | రూ.1,00,000/- | రూ. 1,00,000/- |
| | | షెడ్యూలు తెగలు - 6 నెంబర్ గల షాపు | -- | రూ. 1,00,000/- |
| | | నాయీ బ్రాహ్మణులు- 31 నెంబర్ గల షాపు | రూ.1,00,000/- | రూ. 1,00,000/- |
| | | వికలాంగులు - 32 నెంబర్ గల షాపు | రూ. 1,00,000/- | రూ. 1,00,000/- |
| 5. | శ్రీ జవహర్ లాల్ నెహ్రూ మునిసిపాల్ షాపింగ్ కాంప్లెక్స్ | జనరల్ షాపులు - 3,6 మరియు 7 నెంబరు గల షాపులు. | రూ. 50,000/- | రూ. 25,000/- |

షరతులు:1).గెజిట్ నోటిఫికేషన్ నెం.72,తేది 03.11.2021,గెజిట్ నోటిఫికేషన్ నెం.110,తేది 07.07.2009 మరియు గెజిట్ నోటిఫికేషన్ నెం.28, తేది 16.08.2019 మరియు గెజిట్ నోటిఫికేషన్ నెం.13,తేది 22.01.2024 గల షరతులకు లోబడి సదరు వేలం పాటయందు పాల్గొనవలెను. 2).పై తెలిపిన షాపు రూములలో రిజర్వుడు కేటగిరికీ చెందిన షాపు రూములకు గాను 6నెలల లోపుగా తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రములోతో పాటుగా ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే అర్హులు అగుదురు. 3)పై తెలిపిన షాపింగ్ కాంప్లెక్స్ నందలి 6మరియు 32వ నెంబర్ షాపులు వికలాంగులకు చెందినవై యున్నందున సదరన్ సర్టిఫికేట్తో ధరఖాస్తు చేసుకున్న వికలాంగ అభ్యర్థులు మాత్రమే అర్హులు అగుదురు. 4)పురపాలక సంఘమునకు బకాయిలు ఉన్న యెడల అట్టివారు వేలమునందు పాల్గొనుటకు అనర్హులు. 5) బహిరంగ వేలంలో పాల్గొను షెడ్యూలు కులము మరియు షెడ్యూలు తెగలకు చెందిన అభ్యర్థులు సాల్వేన్సీ సర్టిఫికేట్ దాఖలు పరచవలసిన అవసరం లేదు.

అందుపై సదరు పాటలో పల్గొనదలచిన వారు పై తెలిపిన విధముగా సాల్వేన్సీ సర్టిఫికేట్ మరియు ధరావత్తు సదరు వేలం పాటకు దాఖల పరచి వేలంలో పాటలో పాల్గొనవచ్చును. యితర వివరములు కొరకు కార్యాలయపు పని వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును. ఇందుకు సంబంధించి పొందుపరచబడిన నిబంధనలు మరియు షరతులకు లోబడి వేలం పాటలో పాల్గొనవలెను.

(సం). ఎమ్.అంజయ్య
కమీషనరు.
నరసాపురం పురపాలక సంఘం.


# అశోక్కు వైఎస్ఆర్సిపీ నాయకుల ఘన నివాళి



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్బాబు వైకుంఠ సమారాధన కార్యక్రమంలో మాజీ ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, కారుమూరి. సునీల్ కుమార్, ఏలూరు జిల్లా అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు, చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ కంభం విజయరాజు, వైఎస్ఆర్సిపి ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ జయప్రకాష్, ఏలూరు మాజీ ఏఎంసీ చైర్మన్ నెరసు చిరంజీవి తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

# వేల్పూరు సీనియర్ టైలర్ వెంకట్రావు మృతి



తణుకు (ప్రభాత వార్త) :టైలరింగ్ వృత్తి నైపుణ్యంలో పేరుగాంచిన సీనియర్ కుట్టుమిషన్ మెకానిక్ గుత్తికొండ వెంకట్రావు సోమవారం మృతి చెందారు. వేల్పూర్ గ్రామంలో వెంకట్రావు మొదటి టైలర్ అన్ని వందల మందికి బట్టలు కుట్టడం నేర్పించాడని పేరు గడించాడు. ఆయన మరణ వార్త తమ మనసును కలసివేసిందని . వేల్పూరు టైలర్స్ వర్కర్స్ సంఘం గౌరవ అధ్యక్షులు బళ్ళ చిన వీరభద్ర రావు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక టైలర్స్ వర్కర్స్ ఆధ్వర్యంలో గుత్తికొండ వెంకట్రావు ఇంటి వద్ద ఆయన చిత్రపటానికి ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వీరభద్రరావు మాట్లాడుతూ తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన వెంకట్రావు తన పినతండ్రి గుత్తికొండ మల్లయ్య వద్ద వృత్తి వారసత్వాన్ని అందిపుచ్చుకొని దాదాపు 60 సంవత్సరాలకు పైగా టైలర్స్ కు అందుబాటులో ఉండి గ్రామంతో పాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా. కృష్ణ. తూర్పుగోదావరి జిల్లాల నుండి అనేకమంది టైలర్స్ కుట్టు మిషన్లు తీసుకొచ్చి గ్రామంలో రెండు మూడు రోజులు మకం ఉండి రిపేరు చేయించుకుని వెళ్లేవారని అటువంటి వారికి తన ఇంట్లోనే నివాసం తో పాటు.భోజనం వసతి కూడా కల్పించేవారని. వీరభద్రరావు గుర్తు చేశారు. తన వృత్తి లో నైపుణ్యం కలిగి గుర్తింపు పొందిన వెంకట్రావు మరణం పట్ల సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. కార్యక్రమములో మల్లేశ్వరపు నాగరాజు. వాసా వెంకటేశ్వరరావు. తాడిశెట్టి కోట వెంకటేశ్వరరావు కుడకా వీరభద్ర రావు. కరేళ్ల మల్లికార్జునరావు. కోటి చుక్కల నాగేంద్ర కుమార్. కరేళ్ల రాంబాబు. తిప్పా శివ. విశ్వనాథం సుబ్రహ్మణ్యం. ఆనందం గణేష్. పర్వతం నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# లడ్డును అపవిత్ర పరచడం హేయమైన చర్య - వెలిచెర్ల నాగదత్త శర్మ



తణుకు (ప్రభాత వార్త):కలియుగ వైకుంఠధామం అయిన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డును అపవిత్ర పరచడం హేయమైన చర్య అని సమరసత సేవా ఫౌండేషన్ సాంస్కృతిక విభాగ సహ ప్రముఖ్ వెలిచెర్ల నాగదత్త శర్మ అన్నారు. తిరుపతి లడ్డులో అత్యంత హేయమైన గొడ్డు కొవ్వును కలపడం అనేది క్షమించరాని నేరమని ఆలనాడు చోళరాజు వంటి మహా చక్రవర్తులనే శిక్షించిన వెంకటేశ్వర స్వామి ఉపేక్షించడని. ప్రతి ఒక్క హిందువు బయటకు వచ్చి ఆయా గ్రామాల్లో దేవాలయ కేంద్రంగా తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయాలని ఈ నేరానికి పాల్పడిన ప్రతి ఒక్కరిని కఠినాతి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు, వాసుదేవ వసంతరాయుడు, జక్కం శెట్టి సత్యనారాయణ, ఆత్మూరి రామకృష్ణ, పచ్చి పులుసు సత్యనారాయణ, శ్రీమతి తణుకు జానకీ బాల, ఇతర సభ్యులు, పైడిపర్రు శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మరియు,నల్లజర్ల రామకృష్ణ, కొమ్ముల సోమేశ్వర్రావు ,మరియు భక్తజనులు మహిళా మూర్తులు పాల్గొన్నారు...

# అశోక్కు నాయకుల ఘన నివాళి



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: కామవరపుకోట మండలం కళ్ళచెరువులో మాజీ రాజ్యసభ సభ్యులు డా. కేవీపీ రామచంద్రరావు బావమరిది మాజీ ఏఎంసి చైర్మన్ మేడవరపు అశోక్ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు తదితరులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఖాళీగా ఉన్న కో-ఆప్షన్ సభ్యులు పదవులకు నామినేషన్ దాఖలు

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: ఏలూరు నగరపాలక సంస్థ పాలకవర్గంలో ఖాళీగా ఉన్న 3 కో–ఆప్షన్ సభ్యుల పదవులకు టిడిపి అభ్యర్థులు మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం,మాజీ కౌన్సిలర్, మాజీ కో–ఆప్షన్ మెంబర్ కొల్లేపల్లి రాజు, మాజీ కార్పొరేటర్ జాల సుమతిలు సోమవారం అదనపు కమిషనర్ జి.చంద్రయ్యను ఆయన చాంబర్లో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు. వీరివెంట నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు పెద్దిబోయిన శివప్రసాద్, చోడే బాలసుబ్రమణ్యం(బాలు) తెలుగుదేశం నాయకులు నెరుసు గంగరాజు, జంప సూర్యనారాయణ, మారం హనుమంతరావు, జాల బాలాజీ తదితరులు ఉన్నారు.


**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# పుష్ప-2 ది రూల్ కౌంట్‌డౌన్ స్టార్ట్

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టి పుష్ప-2 దిరూల్ మీదే. ఈ సినిమాకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా భారతీయ సినీ పరిశ్రమ యావత్ ఎదురుచూస్తున్న సినిమా ఇది. అది మన తెలుగు సినిమా కావడం గర్వకారణం. ఇక 'పుష్ప-2'ది రూల్ డిసెంబర్ 6న ప్రారంభం కానున్న పుష్ప రాజ్ రూల్‌కు కౌంట్ స్టార్ట్ అయ్యింది. మరో 75 రోజుల్లో అంటే డిసెంబర్ 6న పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ప్రతి సీన్‌కు గూజ్‌బంప్స్‌తో పాటు పుష్ప ది రూల్‌కు అందరూ ఫిదా అయిపోవాల్సిందే అంటున్నారు చిత్ర మేకర్స్. పుష్ప దిరైజ్‌తో బార్డర్‌లు దాటిన ఇమేజ్‌తో అద్వితీయమైన నటనతో ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకుపోతున్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2లో మైస్మరైజింగ్ నటన కోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్, మేకింగ్ కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యమైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవిశ్రీ ప్రసాద్ అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 ది రూల్ నుంచి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతోంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్‌పరంగానే కాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో ఉండబోతుంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్ పరంగానే కాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో ఉండబోతోంది.




# 'హరి హర వీర మల్లు' కొత్త షెడ్యూల్

సినీ రంగంలో తిరుగులేని కథానాయకుడిగా పేరు సంపాదించుకున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రాజకీయ రంగంలోనూ అదే స్థాయిలో రాణిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్, ప్రజాసేవలో పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. దీంతో సినిమాలకు ఆయన సమయం కేటాయించలేక పోతున్నారు. పవన్ కళ్యాణ్‌ను మళ్లీ వెండితెరపై చూసుకొని, థియేటర్లలో అసలుసిసలైన పండుగ వాతావరణాన్ని తీసుకురావాలని, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకుఅభిమానుల ఎదురు చూపులు ఫలించబోతున్నాయి. వారిసుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలుకుతూ, ప్రతిష్టాత్మక చిత్రం హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ 2025 మార్చి 28న భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. హరి హర వీర మల్లు చిత్రంలో పవన్ కళ్యాణ్ మొదటిసారి చారిత్రాత్మక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత, ఈసినిమా యొక్క మిగిలిన చిత్రీకరణను పూర్తిచేయడానికి పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగారు. చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ ఆయన విలువైన సమయాన్ని వృథా చేయకుండా పక్కా ప్రణాళికతో చిత్రీకరణకు ఏర్పాట్లు చేశారు. హరి హర వీర మల్లు సినిమా కొత్తషెడ్యూల్ సెప్టెంబర్ 23న విజయవాడలో ప్రారంభమైంది. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. దిగ్గజ కళా దర్శకుడు తోటతరణి ఆధ్వర్యంలో చిత్ర బృందం భారీ సెట్‌ను నిర్మించింది. ఈభారీ యుద్ధ సన్నివేశాలను, 400మంది ఫైటర్లతో పాటు, భారీ సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులతో చిత్రీకరిస్తున్నారు. సీనియర్ నటులు నాజర్, రఘు బాబు, అయ్యప్ప పి.శర్మలతో పాటు సునీల్, నర్రాశ్రీను, నిహార్ వంటి ప్రముఖ నటులు కూడా ఈ చిత్రీకరణలో భాగంకానున్నారు. ఈ భారీ యుద్ధ సన్నివేశాలను మును పెన్నడూ చూడని స్థాయిలో అత్యద్భుతంగా తెరకెక్కించడానికి ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస, విఎఫ్‌ఎక్స్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ మోహన్‌ల తో కలిసి యువ దర్శకుడు జ్యోతి కృష్ణ పూర్తి ప్రణాళికలతో సిద్ధమయ్యారు.



# తెలంగాణకు మహేష్‌బాబు రూ.50 లక్షల విరాళం

తెలంగాణలో ఇటీవల వచ్చినభారీ వర్షాలు వరదల వల్ల పలు ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. విపత్తు నుంచి బయటపడేందుకు సాయం అందించడానికి పలువురు ప్రముఖులు, టాలీవుడ్ హీరోలు ముందుకొచ్చారు. ఈ క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు తన సతీమణి నమ్రత శిరోద్కర్‌తో కలిసి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షల విరాళం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఎంతో కలిసి ఫోటోలు కూడా దిగారు. మహేష్ చేసిన విరాళం గురించి సిఎం స్పందిస్తూ, ప్రముఖ సినీ నటుడు జి.మహేష్ బాబు దంపతులు ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు విరాళం అందచేశారు. ఎఎంబి తరపున మరో రూ.10 లక్షల విరాళం అందచేశారు. వారికి నా



అభినందనలు అని తెలిపారు. అన్నట్లు మహేష్‌బాబు అటు ఆంధ్రప్రదేశ్ సిఎం సహాయనిధికి కూడా రూ.50లక్షల విరాళం ప్రకటించిన విషయంవిదితమే. మహేష్‌బాబు చేసిన ఈ సహాయం పునరావాస కార్యక్రమాలకు ఎంతో ఉపయోగ పడుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# డైరెక్టర్‌గా రవితేజ వారసుడు

స్టార్ హీరో కుమారుడు సహజంగా హీరోగా ఎంట్రీ ఇవ్వాలని అనుకుంటారు. కానీ హీరో రవితేజ వారసుడు మహాధన్ భూపతిరాజు మాత్రం భిన్నంగా ఆలోచించాడు. మహాధన్ ప్రస్తుతానికి డైరెక్షన్ ఫీల్డ్‌ను ఎంచుకున్నాడు. పాన్ ఇండియా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దగ్గర మహాధన్ భూపతిరాజు అసిస్టెంట్ డైరెక్టర్‌గా జాయిన్ అయ్యాడు. సందీప్ రెడ్డి డైరెక్షన్ అంటే మహాధన్‌కి చాలా ఇష్టం అట. అందుకే ఆయన దగ్గర సహాయకుడిగా జాయిన్ అయినట్లు తెలుస్తోంది. మరి భవిష్యత్‌లో మహాధన్ డైరెక్టర్ గానే సెటిల్ అవుతారో, లేక హీరోగా మారతారో చూడాలి. రవితేజ ఫ్యాన్స్ మాత్రం మహాధన్ భూపతిరాజు హీరో కావాలని పోస్ట్‌లు పెడుతున్నారు. రవితేజ కూడా మొదట అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశాడని, అలాగే మహాధన్ భూపతిరాజు కూడా ప్రస్తుతానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసినా, భవిష్యత్తులో కచ్చితంగా హీరో అవుతాడని ఫ్యాన్స్ మెసేజ్‌లు పెడుతున్నారు.



# 'జాక్-కొంచెం క్రాక్' షూటింగ్

నేపాల్‌లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోన్న స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తోన్న చిత్రం 'జాక్-కొంచెం క్రాక్' శరవేగంగా జరుగుతోన్న షూటింగ్, సెట్స్‌లో డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ బర్త్ డే సెలబ్రేషన్స్. సిద్ధు జొన్నలగడ్డ రీసెంట్‌గా డిజె టిల్లు చిత్రానికి సీక్వెల్ స్క్వేర్తో బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం విదితమే. ఈయన కథాయకుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాక్ కొంచెం క్రాక్' ట్యాగ్ లైన్. విలక్షణమైన సినిమాలు చేయడానికి ఇష్టపడే సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో మరో కొత్త జోనర్ మూవీగా జాక్ తెరకెక్కుతోంది. ఆడియెన్స్‌కు ఓ సరికొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను అందించే చిత్రంగా ఇది రూపొందుతోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్.ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నేపాల్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రకాష్ రాజ్, వైష్ణవి చైతన్య తదితరులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాయి. సోమవారం చిత్ర దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ పుట్టినరోజు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఆయన బర్త్‌డే సెలబ్రేషన్స్ జరిగాయి. హీరో సిద్ధు జొన్నలగడ్డ, హీరోయిన్ వైష్ణవి చైతన్య, నిర్మాత బి.వి.ఎస్.ఎన్‌ప్రసాద్, ప్రకాష్ రాజ్ సహా చిత్ర యూనిట్ పాల్గొనగా బొమ్మరిల్లు భాస్కర్ కేట్ కట్ చేశారు. జాక్- కొంచెం క్రాక్ సినిమా 80



శాతం పైగానే చిత్రీకరణ పూర్తయ్యింది. అచ్చు రాజమణి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. సరికొత్త జోనర్. ఫ్రెష్ కామెడీ, వావ్ అనిపించే సౌండ్ ట్రాక్‌ను అచ్చు రాజమణి సిద్ధం చేస్తున్నారు. సినిమాపై మంచి అంచనాలున్నాయి. సిద్ధు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌ను పోషిస్తున్నారు. తనే క్రాక్ గాడు ఎందుకుంటాడనేదే తెలియాలంటే మాత్రం సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. లాఫింగ్ రైడ్‌లా సినిమా ఉంటుంది. బేబి సినిమా ఫేమ్ వైష్ణవి చైతన్య ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియచేస్తామని మేకర్స్ తెలిపారు.




# 'మజాకా' ఫస్ట్ లుక్ లాంచ్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమాకి ధమాకా మేకర్ త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. ఈ హెల్తీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, రిలీజ్ టైం రివిల్ చేయడం ద్వారా మేకర్స్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఎస్‌కె30కి 'మజాకా' అనే టైటిల్ పెట్టారు. టైటిల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ పర్ఫెక్ట్ సంక్రాంతి బుల్లోడుగా కనిపించారు. సంప్రదాయ పట్టు పంచె, చొక్కా ధరించి, తన భుజంపై పెద్ద టేప్ రికార్డుతో కుర్చీపై కూర్చుని కనిపించారు. సంక్రాంతి పండుగని తలపించిన ఈ ఫస్ట్ లుక్ అదిరిపోయింది. కలర్‌ఫుల్‌గా ఉన్న ఫస్ట్ లుక్ ప్లజెంట్ ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తుంది. ఈ మూవీలో రావు రమేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. నిర్మాతలు అనౌన్స్ చేసినట్లు, ఈచిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు సంక్రాంతి పర్ఫెక్ట్ సీజన్. రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, దర్శకుడు త్రినాధరావు నక్కినతో అసోసియేషన్ని కొనసాగిస్తూ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్‌లు రాశారు. లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. మేకర్స్ త్వరలో మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభిస్తారు. ఈ చిత్రానికి నిజార్ షఫీ సినిమాటోగ్రఫీ, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: సందీప్ కిషన్, రావు రమేష్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: త్రినాధ రావు నక్కిన, బ్యానర్లు: ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్, నిర్మాత: రాజేష్ దండా, కథ, స్క్రీన్ ప్లే, మాటలు: ప్రసన్న కుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీ గుత్తా, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ పోపూరి, సంగీతం: లియోన్ జేమ్స్, డివోపి: నిజార్ షఫీ.



# 'మిస్టర్ సెలెబ్రిటీ' మెలోడీ సాంగ్ రిలీజ్

ప్రస్తుతం కొత్త తరం తీస్తున్న, నటిస్తున్న చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అవుతున్నాయి. కొత్త కాన్సెప్ట్, కథలకే ఆడియెన్స్ మొగ్గుచూపుతున్నారు. ఈక్రమంలో సుదర్శన్ పరుచూరి హీరోగా మిస్టర్ సెలెబ్రిటీ అనే సినిమా రాబోతోన్న విషయం విదితమే. ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్.పాండు రంగారావు నిర్మాతలుగా రాబోతోన్న ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్యపాత్రలను పోషించారు. ఇది వరకు మస్టర్ సెలెబ్రిటీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. తాజాగా మిస్టర్ సెలెబ్రిటీ నుంచి ఓ మెలోడీ పాటను మాచో స్టార్ గోపీచంద్ రిలీజ్ చేశారు. నీ జతగా అంటూ సాగే ఈ మెలోడీ పాటను గణేశా రచించగా, జావెద్ అలీ ఆలపించారు. వినోద్ యాజమాన్య చక్కటి సోల్ ఫుల్ బాణీని అందించారు. ఇక ఈ పాటను రిలీజ్ చేసిన అనంతరం గోపీచంద్ మాట్లాడుతూ, పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు హీరోగా చేస్తున్నాడు. ఈ మూవీ టీజర్‌ను చూశాను. చాలా బాగుంది. ఇప్పుడు పాటను రిలీజ్ చేశాను. అది కూడా చాలా బాగుంది. చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్. చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఇక త్వరలోనే మిస్టర్ సెలెబ్రిటీ అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.



# 'మత్తువదలరా2' ప్రెస్ మీట్

'మత్తువదలరా2'ను ఊహించిన దాని కంటే పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు, మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు. సినిమా ఇంకా స్ట్రాంగ్‌గా రన్ అవుతోంది. పార్ట్3 కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాం. బ్లాక్ బస్టర్ ప్రెస్‌మీట్‌లో మత్తువదలరా2 టీం. శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిలేరియన్స్ థ్రిల్లర్ మత్తువదలరా2. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి, హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. సెప్టెంబర్ 13న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన హిలేరియస్ బ్లాక్‌బస్టర్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈసందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్‌ని నిర్వహించారు. బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్‌లో హీరో శ్రీ సింహ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మేము ఎక్స్‌పెక్ట్ చేసిన దాని కంటే సినిమా పెద్ద హిట్ అయినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఆడియన్స్ అందరికీ థాంక్స్ యూ. నేను వర్క్ చేసిన బెస్ట్ టీం ఇది. చాలా పాషనేట్‌గా వర్క్ చేసే టీం ఇది. ఇంత పాషనేట్ టీంలో నేను పార్ట్ అయినందుకు చాలా హ్యాపీగా ఉంది. పార్ట్3 కోసం మీలానే నేను ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను. డైరెక్టర్ రితేష్ త్వరగా చేయాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్స్ యూ అన్నారు. హీరోయిన్ ఫారియా అబ్దుల్లా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా చాలా అద్భుతంగా ఆడుతోంది. సినిమాతో పాటు నా పెర్ఫార్మెన్స్‌కి వండర్ ఫుల్ రెస్పాన్స్ రావడం చాలా సంతోషంగా ఉంది. చెర్రీకి చాలా థాంక్స్ యూ. రవి థాంక్స్. మైత్రీతో ఫ్యూచర్‌లో ప్రాజెక్ట్స్ చేయాలని కోరుకుంటున్నాను. రితేష్ మూడో పార్ట్‌లో నన్ను ఎంపిక చేయాలని కోరుతున్నాను. అందరికీ థాంక్స్ యూ అన్నారు. డైరెక్టర్ రితిష్ రానా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీడియాకి థాంక్స్ యూ. సినిమా చూసి ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. నిర్మాత చెర్రీ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా ఫస్ట్ కాపీ చూపినప్పుడు డెఫినెట్‌గా బాగా ఆడుతుందని నమ్మకం ఉండింది. రిలీజ్ అయిన తర్వాత ఈ సినిమాని ఇంత పెద్దఎత్తులో ఆదరించిన ప్రేక్షకులందరికీ నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ప్రేక్షకులందరూ చాలా పెద్ద హిట్ చేశారు అన్నారు. నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమాని ఊహించిన దాని కంటే పెద్ద హిట్ చేసిన ఆడియన్స్ అందరికీ ధన్యావాదాలు. సినిమాని బిగినింగ్ నుంచి ఎంతో సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్యూ. ఈ సినిమా మా అంచనాలను క్రాస్ చేసింది



# రివెంజ్ సేవింగ్స్ ట్రెండ్



'రివెంజ్ సేవింగ్స్'.. వినడానికి ఈ పదం కొత్తగా ఉంది కదూ. ఖర్చును పరిమితం చేయాలనే లక్ష్యంతోనే ఇది మొదలైంది. అకస్మాత్తుగా తెరపైకి వచ్చిన ఈ ట్రెండ్.. ప్రస్తుతం చైనాలో ఎక్కువగా వినిపిస్తోంది. ఇందులో భాగంగానే సోషల్ మీడియాలో కొనసాగుతున్న 'సేవింగ్ పార్టనర్' విధానాన్ని మహిళలే ఎక్కువగా అనుసరిస్తున్నారట. ఏ దేశమైనా కుటుంబ ఆర్థికపరిస్థితి మెరుగ్గా ఉండాలంటే ఆ ఇంటికి మహిళే ఆర్థికమంత్రి కావాల్సి ఉంది. అయితే అక్కడివారు పాటిస్తున్న విధానాలు తెలుసుకుని మనమై ఈ ట్రెండ్‌ను ఫాలో అవుదామా..

లాక్‌డౌన్ తర్వాత ఆ దేశంలో జీరో కొవిడ్ విధానం, అప్పటివరకూ విధించిన కఠిన చర్యలను ఆ ప్రభుత్వం ఎత్తివేసింది. దాంతో అంతా విలాసవంతంగా ఖర్చు చేశారు. తీరా ఇప్పుడు అక్కడి ఆర్థికవ్యవస్థ బలహీనపడే సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో ఓ ఉద్యమంలా మొదలైన 'రివెంజ్ సేవింగ్స్ పిలుపులో ఇప్పుడు ఎక్కువగా మహిళలే ఉన్నారట. నగదు పొదుపులో వీళ్లంతా కొత్త మార్గాలనూ వెతుకుతున్నారట. దీనికి అనుసంధానంగా సేవింగ్ పార్టనర్ హ్యాష్‌ట్యాగ్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చినదానికి 17 లక్షలకుపైగా వ్యూస్ వచ్చాయని ఓ డేటా విశ్లేషణ సంస్థ తెలిపింది. ఆన్‌లైన్ గ్రూప్స్‌లో వేలమంది ఈ పొదుపు పార్టనర్‌ను వెతకగా, వీరిలో 20-40 ఏళ్ల మధ్య ఉన్న మహిళలే ఎక్కువ శాతం ఉన్నట్లు తేలింది. పెనుభారంగా మారిన పిల్లల చదువులతోపాటు ప్రస్తుతం దేశార్థిక వ్యవస్థ బాగా లేకపోవడంతో రానున్న రోజుల్లో ఉద్యోగం పోవడం, జీతం తగ్గడంవంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్త వంటివే తమను పొదుపువైపు అడుగులేసేలా చేశాయని మహిళలు ఈ సర్వేలో చెప్పారు.

**పొదుపు ఎలా అంటే...** సేవింగ్ పార్టనర్ వెబ్‌సైట్స్‌లో చాలా పొదుపు సంఘాలుంటాయి. ఇందులో మహిళలు సభ్యులుగా చేరి తాము రోజూ ఎంత దాచుకున్నాం, ఎంత ఖర్చు చేశామన్నది రికార్డు చేస్తుంటారు. సభ్యుల్లో ఒకర్ని ఒకరు సంప్రదించుకుని ఖర్చుల్ని తగ్గించుకుంటారు. సహచరుల సూచనలు పాటించి నెలవారీ ఖర్చుల్లో దాదాపు 40 శాతాన్ని ఆదా చేయగలుగుతున్నారు. మరికొందరైతే ఆన్‌లైన్‌లో ఆర్డరు తెప్పించుకోవడం మానేసి బుద్ధిగా వంట చేసుకుంటున్నారు. ఇలా తమ దుబారాను తగ్గించారు. కొందరైతే ఫోన్‌లో చెల్లించే విధానానికి దూరంగా ఉంటూ, నగదునే వినియోగిస్తున్నారు. దీంతో తమ ఖర్చెంతో తెలుస్తోందని చెబుతున్నారు. అంతేకాదు, పొదుపునకు సంబంధించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అందులో రోజూ ఎంతో కొంత నగదు వేస్తున్నారు. ఈ యాప్‌ను లక్షలమంది మహిళలు ప్రస్తుతం అనుసరిస్తున్నారు. గతంలో షాపింగ్‌కెళ్లి అవసరం లేని వస్తువులనూ కొనే పద్ధతి కాకుండా, ముందుగానే అవసరమైనవాటిని మాత్రమే కాగితంపై రాసి మరీ తెచ్చుకోవడం మొదలుపెట్టారట. వీటిని మనమూ అనుసరిద్దామా! ◻

# ఆసియాలోనే తొలి కాఫీ టేస్టర్..



**అర్ధ శతాబ్దం క్రితం.. ఓ అమ్మాయి ఫుడ్ టెక్నాలజీలో పిజి చేయడమే విశేషమైతే, కాఫీ టేస్టర్‌ని అవుతానంటే.. తల్లిదండ్రులు ఒప్పుకోవడం అంతకన్నా గొప్ప విషయం.కాబట్టే ఆసియాలోనే తొలి కాఫీ టేస్టర్‌గా నిలిచారు.. సునాలినీ మీనన్. ఈ రంగంలో ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డుల్నీ అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ కాఫీ ఫెస్టివల్‌కి ముఖ్య అతిథిగా వచ్చిన ఆమె గుర్చి తెలుసుకుందాం..**

**కుటుంబ నేపథ్యం..** మాస్టర్స్‌కి వెళ్లేందుకు మీసాకోసం ఎదురుచూస్తోంటే.. టేస్టర్ కావాలన్న కాఫీ బోర్డు నోటిఫికేషన్ చూసి అప్లై చేశా. ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూల్లో మంచి మార్కులొచ్చినా డాక్టరేట్ లేదనీ, పెళ్లి చేసుకుని వెళ్లాపోతుందనీ సభ్యులు వద్దన్నారు. కానీ ఛైర్మన్‌కి నా సమాధానాలు నచ్చడంతో ఉద్యోగం వచ్చింది. అయితే కాఫీ టేస్టర్ కావడానికి మా నాయనమ్మా కారణమే. తను కాఫీ ప్రియురాలు. వారానికోసారి మార్కెట్‌కి వెళ్లి లియో కాఫీ గింజల్ని ఎంచి మరీ తెచ్చుకునేది. ఉదయన్నే వాటిని గ్రైండ్ చేస్తోంటే ఆ వాసనకి అక్కడే తిరిగేవాళ్లం. నానమ్మ చెంబుతో తాగుతూ మాకు గ్లాసులో ఇచ్చేది. ఇక, మా అంకుల్ ఒకరు మున్నార్‌లో టీ టేస్టర్. టీ సిప్ చేశాక ఆయన పుక్కిలించడం గమ్మత్తుగా అనిపించి మేమూ అలాగే చేసేవాళ్లం. బహుశా అదీ నన్ను ప్రభావితం చేసి ఉండొచ్చు.

కాఫీ టేస్టర్‌గా ఎన్నో రుచి చూస్తూ ఉంటాను. మీకేది నచ్చుతుంది... ఫిల్టర్ కాఫీ, బ్లాక్ కాఫీలంటే ఇష్టం. రోజూ కనీసం 3 కప్పుల బ్లాక్ కాఫీ తాగుతా. స్టార్ బక్స్ సైతం ఫిల్టర్ కాఫీని ప్రవేశపెట్టడం మనకెంతో గర్వకారణం. ఇథియోపియా ఫేవర్ బాగా నచ్చుతుంది. కాంగో బేస్డ్ బటర్‌కప్ కాఫీ ఇష్టం. దీని సువాసన అద్భుతం. క్రీమీగా ఉండే ఈ కాఫీ తాగేశాక ఆ రుచి చాలాసేపు నోట్లోనే ఉంటుంది.

**కెరియర్ ఇలా సాగింది?..** పురుషాధిక్య రంగంలో ఎన్నో సవాళ్లని సమర్థంగా ఎదుర్కొన్నా. కాబట్టే అసిస్టెంట్ టేస్టర్ నుంచి క్వాలిటీ కంట్రోల్ హెడ్ స్థాయికి ఎదిగా. చిన్నవయసులో ఉన్నతస్థాయికి చేరినా అమ్మాయిని కాబట్టి నా సలహాలు పట్టించుకునేవారు కాదు. అయినా 20 ఏళ్లకుపైగా చేసి బయటికొచ్చా. ఆ సమయంలోనే లిబరలైజేషన్ కారణంగా రైతులు నేరుగా పంటని అమ్ముకునే అవకాశం వచ్చింది. అయితే కాఫీ గింజల నాణ్యతకి ఏ జాగ్రత్తలు తీసుకోవాలో వాళ్లకు అవగాహన లేదు. అందుకే కాఫీ ల్యాబ్ లిమిటెడ్‌ను ప్రారంభించాం. నేను గింజల్ని చూసి ఎక్కువ ఎండాయా లేదా ఆవుల కొట్టంలో ఎండబెట్టారా గ్రహిస్తా. గింజల ప్రాసెసింగ్‌లో ఫెర్మంటేషన్, రోస్టింగ్, స్టోరేజ్.. ఇవన్నీ ముఖ్యమే వాటి గురించి రైతులకి సలహాలిస్తా. వీళ్లతోపాటు బ్రాండ్ల వరకూ అంతా మా క్లయింట్‌లే.

**ఈ రంగంలో నైపుణ్యం ఎలా..?** ఓసారి ఇటలీలో ట్రీస్టే ఫెయిర్‌కి వెళ్లాను. భారత్ నుంచి ఏకైక ప్రతినిధిని నేనే. చీరకట్టులో ఉన్న నన్ను ఒక పెద్దాయన ఆశ్చర్యంగా చూసి పలకరించారు. ఆయనే డాక్టర్ ఎర్నెస్టో ఇలీ. సుప్రసిద్ధ ఇలీ కాఫీ ఛైర్‌పర్సన్. తన రోస్టరీకి పిలిచి కాఫీ కెమిస్ట్రీ గురించి వివరించారు. ఆయనే నా గురువు. ఇథియోపియో, గ్వాటెమాలా, యూఎస్‌ఎ నిపుణుల నుంచీ నేర్చుకున్నా. క్రమంగా వాసన, రూపాన్ని బట్టి కాఫీ రుచిని అంచనా వేసే స్థాయికి ఎదిగాను.



నిజానికి అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల బాగా కష్టపడతారు. మా దగ్గరా చూస్తుంటా. వర్కు ఉంటే పూర్తి చేసి వెళతాం అని మహిళలంటే.. అబ్బాయిలు మర్నాడు చేస్తామంటారు. కాఫీ రంగంలోనూ మహిళలకు అవకాశాలు పుష్కలం. కావాల్సిందల్లా ప్రయోగాలు చేసే ధైర్యమే. అది ఉన్నవాళ్లు స్టార్టప్స్‌తో వస్తున్నారు. ఒక్కటైతే నిజం.. అమ్మాయిలకి జ్ఞానమే శక్తి.. అది ఉంటేనే పురుషాధిక్య రంగాల్లో ఎదగగలం. రోజూ వంద కాఫీలైనా రుచి చూస్తా. ఎప్పుడూ వెగటు అనిపించలేదు. ఎందుకంటే..రుచి చూడటం అనేది శాస్త్రీయ పద్ధతిలో జరుగుతుంది. ఒక్కో ఉష్ణోగ్రత దగ్గర రుచి ఎలా ఉందీ ఎలా మారిందీ.. ఇలా అన్నీ గుర్తుపెట్టుకోవాలి. దీనికి ఏకాగ్రత అవసరం. అర్థవంతంగా ఆస్వాదించడం.. ఇలా ఎన్నో నేర్పింది. ఎందరినో స్నేహితుల్ని చేసింది. ◻

# ఇంట్లో ఏం నేర్పుతున్నారు?



**వేప విత్తును నాటి.. మామిడి పళ్లు ఆశించడం సమంజసమేనా? పిల్లల అలవాట్లకు, వారి వ్యక్తిత్వానికి పునాది.. కుటుంబమే ఇంట్లో వారు చేసేవే. వ్యక్తిత్వంగా మారతాయి. నేర్చుకునేవే..**

అలవాట్లగా రూపాంతరం చెందుతాయి. ఇంట్లో మీరు పాటించే విలువలే వారి భవిష్యత్తును నిర్దేశిస్తాయి. అందుకే పిల్లలకు ఏదైనా నేర్పాలనుకున్నప్పుడు, అలాంటి వాతావరణం ఇంట్లో ఉందా అన్నది గమనించండి!

**సూత్ర బంధం:** మీది చిన్న కుటుంబమైనా.. ఉమ్మడిగా ఉంటున్నా.. సమష్టిగా కొన్ని నిర్ణయాలుండాలి. ఏ సమయంలోగా లేవాలి, ఎప్పుడు ఏ పని చేయాలో సూత్రీకరణ జరగాలి. ఫోన్ వాడకం.. ఆటల సమయం.. **యోగా.. డ్యాన్స్..** ఇలా ప్రతిదానికీ సమయపాలన ఉండాలి. అవి పిల్లలకు స్పష్టంగా తెలియాలి. వీటిని కుటుంబ మంతా ఆచరిస్తుంటే అదే చిన్నారులకూ అలవాటుగా మారుతుంది. ఇది పిల్లల ఎదుగుదలలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

**ఎవరితో ఎలా:** అమ్మతో ఎలా మాట్లాడాలి అమ్మమ్మతో ఎంత ప్రేమగా ఉండాలి.. నాన్నను ఎలా అడగాలి. తాతను ఎలా గౌరవించాలి. ఇవన్నీ మిమ్మల్ని చూసే పిల్లలు నేర్చుకుంటారు. వారి ప్రవర్తనకు కుటుంబమే మార్గదర్శి. మాట, నడవడిక, వ్యక్తిత్వం అన్నీ వారిని ప్రభావితం చేసే విషయాలే.. కాబట్టి ఇంట్లో మంచి వాతావరణం ఉండేలా చూసుకోవడం మీ బాధ్యత.

**సానుకూల దారిలో..** ఎదగడానికెందుకురా తొందర.. అని పిల్లలకు వెనకడుగులు నేర్పకండి. ఎదరబతుకంతా చిందరవందర.. అంటూ వారిని గందరగోళానికీ గురికానీయకండి. వారు అందమైన భవిష్యత్తును కలగనేలా ప్రోత్సహించండి. పసివయసులో వారి మనసులో ఏర్పడ్డ చిత్రణలు తర్వాత గొప్ప సంకల్పాలుగా మారొచ్చు. అవి వారి భవిష్యత్తుకే కాక.. సమాజానికీ మేలిమలుపు కావచ్చు.. అందుకే వారిని సానుకూల దృక్పథంతో సాగిపోనివ్వండి. ఎట్టిపరిస్థితుల్లోనూ నెగెటివ్ ఆలోచనల బీజాలు నాటకండి.

**వినమని చెప్పండి..** అందరితో కలిసిమెలిసి ఉండడం.. మాట్లాడడం పిల్లల పెరుగుదలలో చాలా ముఖ్యాంశం. భిన్నమైన దృక్కోణాలు వారు వినడం ద్వారా ఆయా విషయాలపై వారిదైన అంచనాకు వస్తారు. ఇక్కడో విషయం పిల్లలకు మాట్లాడడం కంటే వినడం ద్వారా ఎక్కువ పరిజ్ఞానం వస్తుంది కాబట్టి వారు ఎక్కువ వినేలా.. నేర్చుకునేలా ప్రోత్సహించండి. ◻

# తేన్పులతో ఇబ్బందా..



తేన్పులతో కొన్నిసార్లు చాలా ఇబ్బందిగా ఉంటుది. కడుపు, చాతీలో మంటగా అనిపిస్తుంది. తిన్న ఆహారం అరగదు, ఆస్తమానూ తేన్పులూ వస్తుంటాయి. ఈ సమస్యకు లవంగాలు చక్కని పరిష్కారాన్ని చూపిస్తాయి. వీటిని తినడం వల్ల నోట్లో లాలాజలం ఎక్కువగా ఊరుతుంది. జీర్ణక్రియ మెరుగు పడు తుంది. తల నొప్పి, సైనస్, జలుబుల నుంచీ ఉపశమనం కలిగిస్తాయి. రోగనిరోధక వ్యవస్థనూ మెరుగు పరుస్తాయి. ◻

# పొడవైన కురులకు..



వాలు జడ చాలామంది అమ్మాయిల కల. కానీ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది నెరవేరని వారే ఎక్కువ. అలాంటివారు ఈసారి స్టార్ అనీస్ లేదా అనాసపువ్వు ప్రయత్నించండి. బిర్యానీకి ఘుమఘుమలు అందించే ఈ దినుసులు కురులు వేగంగా పెరగడంలో చాలా బాగా సాయపడు తుందట. ఇంతకీ ఎలా వాడాలంటే.. ఈ పువ్వుల్లోని విత్తనాలను ఓ పదింటిని కచ్చా పచ్చాగా దంచి, ఒక గాజు సీసాలో వేయాలి. తరవాత అరకప్పు కొబ్బరినూనెను ఆ పొడి మునిగేలా పోసి, ఎండలో ఉంచాలి. నూనె వేడెక్కాక నేడే పాత్రలోకి వడపోయాలి. తలస్నానం చేసే ముందురోజు రాత్రి పెట్టుకుంటే సరి. లేదంటే అరకప్పు కొబ్బరిపాలకు స్పూను చొప్పున ఆలివ్ నూనె, అనాస పువ్వు నూనె, కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ కలిపి, తలకు పట్టించి, అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరి. వీటిల్లో నచ్చినదాన్ని వారానికి రెండుసార్లు ప్రయత్నిస్తే చాలు. స్టార్ అనీస్ విత్తనాల్లోని షికిమిక్ యాసిడ్. కెరటిన్ పెరుగుదలలో సాయపడుతుంది. దీంతో కురులు వేగంగా పెరుగుతాయి. వీటల్లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుకీ చెక్ పెట్టేస్తాయి. అంటే రెండిందాలా

# మీ కూరల్లో పోషకాలు ఉంటున్నాయా?



చాలా మంది ఆహారంలో ఏం తింటున్నామనే దానిపైన చేపేంత శ్రద్ధ.. వాటిని ఎలా వండుతున్నారనే దానిపై పెట్టరు. ఇదే చాలా ముఖ్యమంటున్నారు పోషకాహార నిపుణులు. అందుకోసం వాళ్లు ఏం జాగ్రత్తలు చెబుతున్నారంటే.. సమయాభావంతోనో, పని వెసులుబాటు కోసమో కూరగాయలూ, పండ్లను ముందే ముక్కలుగా కోసి పెట్టుకుంటారు కొందరు. కానీ అది మంచి విధానం కాదంటారు నిపుణులు. పండ్లూ, కూరగాయల్ని కోసం ఉంచడంవల్ల. సమయం గడిచేకొద్దీ వాటిల్లోని విటమిన్లూ, ఖనిజలవణాల విలువ తగ్గడం మొదలవుతుంది. ఫ్రోజెన్ వెజిటబుల్స్‌ని అమ్మే సంస్థలు వాటిలోని పోషకాలు పోకుండా కొన్ని చర్యలు చేపట్టినా.. వండే ముందు కోసిన వాటి లోనే పోషకాలు ఎక్కువ.

◆. కూర గాయల ముక్కలు రెడీమేడ్‌గా దొరుకుతున్నాయి. వీటిలో పోషకాల తరుగుదలతో పాటు పరి శుభ్రతా సమస్యగా ఉంటుందంటారు. అందుకని తాజా పండ్లూ, కూరగాయల్ని నేరుగా కొని శుభ్రపరిచి తినడం, వండుకోవడం ముఖ్యం. ఇలా చేయడంవల్ల వాటిపైన ఉండే హానికర బ్యాక్టీరియా, రసాయనాలు పోవడమే కాదు, పోషకాల్నీ పూర్తిస్థాయిలో పొందొచ్చు.

◆ నిల్వ ఉండే పండ్లూ అందుబాటులో ఉన్నాయి. క్యాన్‌లో ఉంచే పైనాపిల్, స్ట్రాబెర్రీలు అలాంటివే. అయితే నిల్వ ఉండేందుకు వీటిలో హెచ్చుస్థాయిలో పంచదార, ఉప్పు కలుపుతారు. ఇవి ఆయా పదార్థాల పోషక విలువల్ని తగ్గిస్తాయి.

◆ వంట చేయడమంటే సమయాన్ని ఆదాచేయడం కాదు, మన ఆరోగ్యాన్ని పెంచుకోవడానికి పోషకాల్ని అందించడం. వండే విధానాన్నిబట్టీ పోషకాలు ఉండటం, తగ్గటం జరుగుతుంది. పదార్థాల్ని ఉడికించాక వాటినుంచి నీటిని వేరుచేస్తే ఆ నీటితోపాటు పోషకాలూ పోతాయి. కూరగాయల్ని ఆవిరి విధానంలో ఉడికిస్తే.. పోషకాలు తగ్గకుండా ఉంటాయి.

◆ కూరగాయల్ని పెద్ద ముక్కలుగా కోసి వండినప్పుడు వాటిలో పోషకాలు తగ్గే ముప్పు తక్కువ. చిన్నవిగా కనిపించినా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంలో ఇవన్నీ చాలా ముఖ్యమైన అంశాలు. ◻

# నిండు నూరేళ్లు



చావు, మరణం లాంటి పదాలు వింటేనే మనకు దడ పుడుతుంది. మృత్యువు నుంచి అమృతత్వానికి నడవాలంటుంది బృహదారణ్య ఉపనిషత్తు. యముడి గురించి ఋగ్వేదంలో ఓ యమధర్మరాజూ! నీ త్యాగంతనఉ. మాకు జ్ఞానోదయం కలిగించావు. సూర్యుడి పుత్రుడివైన నువ్వు మృత్యువును సైతం ఎదిరించి, ఉన్న స్థానం అలంకరించావు. నువ్వే మార్గదర్శివి అనడం చూస్తాం. శరీరాన్ని త్యాగం చేసి మృత్యుంజయుడయ్యాడు యముడు. పితృదేవతలు యమలోకంలోనే ఉంటారు. ఒక సందర్భంలో అమృతత్వం సాధించేలా దీవించమని కణ్వుడి సంతతికి చెందిన ఇరింబతి మహర్షి కోరాడు. మానవమాత్రులైన మనకు అది సాధ్యం కాదు కనుక.. ధర్మమార్గాన్ని అనుసరించి జీవన్ముక్తి సాధించాలి. అదే పరమార్థ సాధన. ధర్మాత్ములను ధర్మమే రక్షిస్తుంది. ధర్మరాజుకు తోడుగా స్వర్గానికి వెళ్లింది ధర్మమే. సాధన అంటే ప్రయత్నం. అభ్యాస యోగం. నేను పరబ్రహ్మ స్వరూపాన్ని.. ఓంకారం నా నిజరూపం అని మనసులో భావిస్తూ ధ్యానిస్తే.. లోపలున్న దైవత్వం మేల్కొంటుందని పెద్దలు చెబుతారు. అదే మృత్యువును జయించే మార్గం అంటుంది వేదసూక్తం. భూలోకం అన్ని లోకాల కన్నా మిన్న అని పేర్కొంది అథర్వ వేదం. భూమాత గొప్పతనాన్ని వివరించింది భూమి సూక్తం. అందువల్ల సత్యం, ధర్మం, తపం, దీక్ష, యజ్ఞం ఈ దివ్యకర్మలు ఆచరిస్తూ నిండు నూరేళ్లు జీవించి జీవితాన్ని సార్థకం చేసుకోవడమే మన కర్తవ్యం. ◻

ఆధ్యాత్మికం


# పండంటి నిద్రకు..

**రోజంతా పనిచేసి, అలసటతో పడక మీదకి చేరతాం. తీరా కంటిపై కునుకు వచ్చేసరికి వేకువజాము అవుతుంది. ఈ సమస్యకు నిపుణులు చెబుతున్న పక్కా ఫార్ములా 10-3-2-1 గురించి తెలుసుకుందాం..**

◆ పడక మీదకి చేరడానికి 10 గంటల ముందు కాఫీ, టీ వంటి పానీయాలు తీసుకోకూడదు. వీటిలోని కెఫీన్ నాడీవ్యవస్థను ప్రేరేపించి సహజ నిద్రకు అంతరాయాన్ని కలిగిస్తుంది. మితిమీరిన కెఫీన్ తీవ్ర ఆందోళననూ దరిచేరుస్తుంది. మధ్యాహ్నం తర్వాత వీటికి దూరంగా ఉంటేచాలు. నిద్రలేమి సమస్య ఉండదు.

◆. ఇంటి పని లేదా ఆఫీసు పనిని నిద్రకు '2' గంటల ముందే ఆపేయాలి. లేదంటే వాటి తాలూకు ఒత్తిడి మెదడుపై పడి నిద్రను దూరం చేస్తుంది. అలాకాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తే చాలు.

◆. నిద్రపోవడానికి '3' గంటల ముందు త్వరగా జీర్ణమయ్యే డిన్నర్ తీసుకోవాలి. దీంతో జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేసి పొట్ట తేలికగా ఉన్న భావన కలుగుతుంది. పడకపైకి చేరిన వెంటనే హాయిగా అనిపిస్తుంది.




◆. నిద్రకు '1' గంట ముందే స్క్రీన్ చూడటం ఆపేయాలి. ఫోన్ ఛాటింగ్, టివి చూడటం వంటివాటిని ఆపేయాలి. వీటి నుంచి విడుదలయ్యే నీలికాంతి కళ్లపై ప్రభావాన్ని చూపుతుంది. మెదడుకూ ఇబ్బంది దీంతో నిద్రలేమికి కారణమవుతుంది. ◻

# వర్షాల్లో పిల్లలు జబ్బు పడకుండా !



వర్షాకాలం బోలెడు వ్యాధులను వెంట పెట్టుకొస్తుంది. ఈ కాలంలో వాతావరణంలో తేమ శాతం పెరగడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు ముప్పేట దాడి చేస్తాయి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వీటికి తోడు దోమలు, కలుషిత నీరు-ఆహారం పిల్లల ఆరోగ్యాన్ని మరింత ప్రమాదంలోకి నెడతాయి. అందుకే ఈ కాలంలో తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహించాలంటున్నారు వైద్య నిపుణులు.

**జ్వరమా?..** వర్షపు నీటిలో ఎక్కువగా ఆడుకోవడం, బయట దొరికే ఆహారపదార్థాలను తినడం, కాస్త తేమగా ఉన్న దుస్తులు ధరించడం..



ఇలా వర్షాకాలంలో పిల్లలు చేసే కొన్ని పొరపాట్లు వివిధ అనారోగ్యాల్ని తెచ్చిపెడతాయి. ఇక వాతావరణంలోని అధిక తేమ దోమల వ్యాప్తికి కారణమవుతుంది. ఫలితంగా పిల్లలు డెంగ్యూ, మలేరియా, న్యుమోనియా.. వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి మొదలైనవి. కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. ముఖ్యంగా డెంగ్యూ, న్యుమోనియా విషయాల్లో ఏమరపాటు తగదని గుర్తుపెట్టుకోండి.

**ఆహారం, నీళ్లు కూడా...** వర్షాకాలంలో దోమల వ్యాప్తి కారణంగా ఆహారం, నీరు కూడా కలుషితమయ్యే అవకాశం ఉంది. ఇలా కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల టైఫాయిడ్, డయేరియా, కామెర్లు వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. వర్షాకాలంలో పూర్తిగా ఆరని దుస్తులు-చెప్పులు వేసుకోవడం వల్ల పిల్లల్లో గజ్జి, తామర వంటి చర్మ సమస్యలు కూడా తలెత్తుతాయి. ఇక వాతావరణంలో మార్పుల వల్ల జలుబు, దగ్గు.. వంటి సీజనల్ సమస్యలు తలెత్తడం సహజం. అయితే ఆస్తమా వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలున్న పిల్లలపై ఇవి మరింత ప్రతికూల ప్రభావం చూపుతాయి.



**పిల్లలను ఇలా కాపాడుకుందాం...** వర్షాకాలంలో పిల్లల్లో తలెత్తె ఇలాంటి అనారోగ్యాల నుంచి వారిని కాపాడుకోవాలంటే తల్లులు కొన్నిప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

- ✦ పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగేలా పండ్లు, పాలు, గుడ్లు, నట్స్.. మొదలైనవి ఎక్కువగా తినిపించాలి.
- ✦ కూరగాయలు, పండ్లను ఉప్పు నీటితో శుభ్రం చేసిన తర్వాతే పిల్లలకు అందించాలి.
- ✦ భోజనానికి ముందు, వాష్‌రూంకు వెళ్లొచ్చిన తర్వాత పిల్లలు తమ చేతులు శుభ్రంగా కడుక్కునేలా జాగ్రత్త వహించాలి.
- ✦ ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండేందుకు వీలుగా పిల్లలు తడి దుస్తులు, చెప్పులు, సాక్స్‌లు ధరించకుండా చూడాలి.



- ✦ దోమ కాటు నుంచి రక్షణ పొందేందుకు వీలుగా ఫుల్ స్లీవ్స్ ఉన్న దుస్తులనే పిల్లలకు తొడగాలి.
- ✦ తులసి, లావెండర్.. వంటి మొక్కలను ఇంటి ఆవరణలో పెంచుకుంటే దోమల బెడద నుంచి తప్పించుకోవచ్చు.
- ✦ పూలకుండీలు, ఇంటి చుట్టుపక్కల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.
- ✦. ఇంట్లోని చెత్తను ఏరోజుకారోజు బయట పడేయాలి.
- ✦. ఆహార పదార్థాలు, తాగేనీటిపై దోమలు వాలకుండా మూతలు పెట్టాలి.
- ✦. వర్షాకాలంలో సీజనల్ అలర్జీలు సాధారణమే అయినప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి క్రమంగా డెంగ్యూ న్యుమోనియా వంటి వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉంది. కాబట్టి వెంటనే వైద్యులను సంప్రదించడం మేలు. ◻

# అందనంత ఎత్తులో భారత్



## వరల్డ్ టెస్టు టేబుల్లో టాప్ ప్లేస్

### 71.67 పాయింట్ల పర్సంటేజీతో నంబర్ వన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి)-2025 పాయింట్ల పట్టికలో భారత్ ఎవరికీ అందనంత ఎత్తుకు చేరింది. తాజాగా బాంగ్లదేశ్‌పై విజయంతో పాయింట్ శాతంలో టీమిండియా అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ప్రస్తుతం భారత్ 71.67 పాయింట్ల పర్సంటేజీతో నెంబర్ వన్ స్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా 62.50 పర్సంటేజ్‌తో రెండో ప్లేస్‌లో కొనసాగుతోంది. దీంతో తొలి రెండో స్థానాల్లో ఉన్న భారత్-ఆస్ట్రేలియా మధ్య దాదాపు 10 పర్సంటేజ్ తేడా ఉంది. ఈ లెక్కన ఆస్ట్రేలియా కంటే భారత్ చాలా దూరంలోఉంది. ఇక తాజామ్యాచ్‌లో ఘోర ఓటమి మూటగట్టుకున్న బంగ్లాదేశ్ 39.29 పాయింట్ల పర్సంటేజ్ 6వ స్థానంలో ఉంది. 2023-25 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో టీమిండియా ఇప్పటి వరకూ 10 మ్యాచ్‌లు ఆడగా, అందులో 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. మరో రెండు మ్యాచ్‌లు ఓడిపోగా, ఒక మ్యాచ్ డ్రా చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు నమోదు చేయగా, 3 మ్యాచ్‌ల్లో ఓడి, 1 మ్యాచ్ డ్రా చేసుకుంది. ఇక న్యూజిలాండ్ 50 పాయింట్ శాతంతో మూడో ప్లేస్‌లో ఉంది. అలాగే వరుసగా శ్రీలంక 42.86 పాయింట్ పర్సంటేజ్, ఇంగ్లాండ్ 42.19 పర్సంటేజ్, బంగ్లాదేశ్ 39.29 పర్సంటేజ్, దక్షిణాఫ్రికా 38.89 పాయింట్ల పర్సంటేజ్‌తో ఉన్నాయి.

ఇక ప్రస్తుత సిరీస్‌లో బంగ్లాదేశ్‌తో భారతన మరో టెస్టు మ్యాచ్‌ను ఆడాల్సి ఉంది. దీని తర్వాత న్యూజిలాండ్‌జట్టు భారత్ పర్యటనకురానుంది. ఈ పర్యట నలో కివీస్‌తో టీమిండియా స్వదేశంలోనే మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత బోర్డర్ గవస్కర్ ట్రోఫీలో విదేశీ గడ్డపై టీమిండియా 5 మ్యాచ్‌లు ఆడనుంది. ఇలా 2025 జనవరి వరకూ టీమిండియా వరుసగా టెస్టు మ్యాచ్‌లుఆడనుంది. డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో టాప్-2గా నిలిచిన రెండు జట్ల మధ్య వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు జరగనుంది.



## తొలి టెస్టులో శ్రీలంక విజయం

### న్యూజిలాండ్ 63 పరుగుల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** తొలి టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను శ్రీలంక చిత్తుగా ఓడించింది. గాలే వేదికగా చివరి రోజు న్యూజిలాండ్ గెలవాలంటే 68 పరుగులు అవసరం కాగా, శ్రీలంక గెలుపునకు కేవలం 2 వికెట్లు మాత్రమే కావాల్సి ఉంది. ఈ దశలో ఐదో రోజు ఆటను ప్రారంభించిన న్యూజిలాండ్ ఓవర్ నైట్ స్కోర్ 8 వికెట్ల నష్టానికి 207 పరుగులకు మరో 4 పరుగులు మాత్రమే జోడించి మిగిలిన రెండు వికెట్లు కోల్పోయింది. ఆఖరి రోజు తొలి నాలుగు ఓవర్లలో న్యూజిలాండ్ చేతులెత్తేయడం నిరాశ కలిగించింది. ఓవర్ నైట్ బ్యాటర్ రచిన్ రవీంద్ర 91 పరుగులో పోరాడతాడని అందరూ అనుకున్నా అది జరగ లేదు. అతను ఓవర్ నైట్ స్కోరుకు మరో ఒకే పరుగు జోడించి 9వ వికెట్‌గా వెనుదిరిగాడు. ప్రభాత జయసూర్య రచిన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. చివరి వికెట్ విలియమ్ ఒరూర్క్‌ను కూడా జయసూర్యనే క్లీన్ బౌల్డ్ చేశాడు. 344 పరుగుల లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 211 పరుగుల వద్ద ముగిసింది. జయసూర్య 5 వికెట్లు తీసి న్యూజిలాండ్ పతనాన్ని శాసించాడు. రమేశ్ మెండిస్ 3 వికెట్లు, అశిత ఫెర్నాండో, ధనంజయ డిసిల్వ తలో వికెట్ పడగొట్టారు న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో రచిన్‌తో పాటు, టామ్ లాథమ్ 28 పరుగులు, కేన్ విలియమ్సన్ 30 పరుగులు, టామ్ బ్లండెల్ 30 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అంతకు ముందు శ్రీలంక సెకెండ్ ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌట్ అయింది. కరుణ రత్నే 83 పరుగులు, చండీమల్ 61 పరుగులు, ఏంజెలో మాథ్యూస్ 50 పరుగులు చేసి అర్ధ సెంచరీతో రాణించారు. అజాజ్ పటేల్ 6 వికెట్లు తీసి లంక ఇన్నింగ్స్‌ను దెబ్బ కొట్టాడు. విలియమ్ ఒరూర్క్ 3 వికెట్లు, సాంట్నర్ ఒక వికెట్ పడగొట్టారు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో టామ్ లాథమ్ 70 పరుగులు, కేన్ విలియమ్సన్ 55 పరుగులు, డారిల్ మిచెల్ 57 పరుగులతో అర్ధ సెంచరీ చేసి రాణించారు. ఫలితంగా ఆ జట్టు 340 పరుగులకు ఆలౌట్ అయింది.. గ్లెన్ ఫిలిప్స్ 49 పరుగులతో నాటౌట్‌గా, రచిన్ రవీంద్ర 39 పరుగులు, టామ్ బ్లండెల్ 25 పరులుగు చేసి ఓ మోస్తరు స్కోర్లు చేశారు. లంక బౌలర్లలో జయసూర్య 4 వికెట్లు, రమేశ్ మెండిస్ 3 వికెట్లు, దనంజయ 2 వికెట్లు పడగొట్టారు. కాగా ఈ మ్యాచ్ తొలుత బ్యాటింగ్ చేసిన లంక తొలి ఇన్నింగ్స్‌లో 305 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కమిందు మెండిస్ 114 పరుగలతో సెంచరీ, కుసాల్ మెండిస్ 50 పరుగులతో అర్ధ సెంచరీ చేసి లంకకు గౌరవ ప్రదమైన స్కోర్ అందించారు.

## పరువు నిలుపుకొన్న దక్షిణాఫ్రికా

### అఫ్గాన్‌పై 7 వికెట్ల తేడాతో విజయం

**న్యూఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆఫ్ఘనిస్థాన్ చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి ఎట్టకేలకు దక్షిణాఫ్రికా తప్పించుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-2 తేడాతో కోల్పోయింది. షార్జా వేదికగా జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. తద్వారా ఆఫ్ఘన్ల చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి తప్పించుకుని పరువు నిలుపుకొంది. రెండో వన్డేలో సెంచరీ హీరో ఈ మ్యాచ్‌లో కూడా రాణించినప్పటికీ, అఫ్ఘాన్‌కు పరాజయం తప్పలేదు. తొలుత బౌలర్లు, ఆ తర్వాత మార్క్రమ్ నిలకడగా ఆడి దక్షిణాఫ్రికాకు ఎట్టకేలకు విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ 34 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌట్ అయింది. రహ్మానుల్లా గుర్బాజ్ మరో మంచి ఇన్నింగ్స్‌తో 89 పరుగులు చేసి ఆఫ్ఘనిస్థాన్‌కు చెప్పుకోదగ్గ స్కోరు అదించాడు. గురార్బజ్ మినహా ఆఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఏ ఒక్కరూ రాణించ లేదు. అల్లా ఘజన్‌ఫర్ 31 పరుగులు, షాహిది 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగిడి, నకాబా పీటర్, ఫ్లెహుక్వాయో తలో 3 వికెట్లు పడగొట్టగా, ఫోర్టుయిన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 33 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.



## పోలిష్ ఇంటర్నేషనల్ టైటిల్ సాధించిన అన్మోల్ ఖర్బ్

**న్యూఢిల్లీ:** భారత్ బ్యాడ్మింటన్ యువ సంచలన అమ్మాయి అన్మోల్ ఖర్బ్ మరోసారి సత్తా చాటింది. కొద్ది రోజుల క్రితమే బెల్జియం ఇంటర్నేషనల్‌ను గెలుచుకున్న ఈ 17 ఏండ్ల అమ్మాయి తాజాగా నేడు పోలండ్‌లోని లుబ్లిన్ వేదికగా ముగిన పోలిష్ ఇంటర్నేషనల్-2024 మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్లో అన్మోల్ 21-12, 21-8తో స్విట్జర్లాండ్‌కు చెందిన మిలెనాను ఓడించి వరుసగా రెండో టైటిల్‌ను నెగ్గింది.

## ఇంగ్లండ్‌పై ఆసిస్ హిస్టారికల్ విక్టరీ

### వన్డేల్లో వరుసగా 14వ విజయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. లీడ్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 44.3 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేజింగ్‌లో ఇంగ్లండ్ జట్టు 40.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఫిల్ సాల్ట్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. తొలుత ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్‌కు 46 పరుగులు జోడించారు. హెడ్ 29 పరుగులు చేసి ఔటైన తర్వాత మంచి ఫామ్‌లో ఉన్న కెప్టెన్ మిచెల్ మార్ష్ బ్యాటింగ్‌కు దిగాడు. 59 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. కాగా స్టీవ్ స్మిత్ 4 పరుగులు, మార్నస్ లాబుషాగ్నే 19 పరులతో నిరాశపరిచారు. ఒకానొక సమయంలో 155 పరుగుల స్కోరు వద్ద కంగారూ జట్టులోని ఐదుగురు కీలక బ్యాట్స్‌మెన్లు పెవిలియన్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో అతని బ్యాట్ నుండి 8 ఫోర్లు, 3 సిక్సర్లు వచ్చిన తదుపరి ఓలీ స్టోన్ చేతిలో ఔటయ్యాడు. ఇక ఆరోన్ హార్డీ 23 పరుగులు అందించాడు. పూర్తి ఓవర్లు ఆడడంలో ఆస్ట్రేలియా విఫలమై 44.4 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్‌అయింది. ఇంగ్లండ్ తరపున బ్రేడన్ క్రాస్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. రిప్లై ఇన్నింగ్స్‌లో ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్స్ పేలవ ప్రదర్శన కనపరిచారు. ఆతిథ్య జట్టులోని ఏ బ్యాట్స్‌మెన్ కూడా 50 పరుగుల మార్క్‌ను దాటలేకపోయాడు. ఇంగ్లండ్ జట్టు ఆరంభంలోనే



దారుణంగా విఫలమైంది. ఫిల్ సాల్ట్ 12 పరుగులు, బెన్ డకెట్ 32 పరుగులు, హ్యారీ బ్రూక్ 4 పరుగులతో చెత్త ప్రదర్శన చేయగా, విల్ జాక్వెస్, లియామ్ లివింగ్‌స్టోన్‌లు అసలు ఒక్క పరుగు కూడా చేయకుండా వెనుదిరగడంతో స్కోరు 65 వద్ద పెవిలియన్‌కు చేరుకున్నారు. ఇక్కడి నుండే ఆస్ట్రేలియా విజయం దాదాపు ఖాయమైంది. ఇంగ్లండ్ తరపున వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ జేవీ స్మిత్ 49 అత్యధిక పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ బౌలింగ్ ధాటికి ఇంగ్లండ్ జట్టు మొత్తం 40.2 ఓవర్లలో 202 పరుగులకే కుప్పకూలడంతో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో సులువుగా గెలిచింది. స్టార్క్ 3 వికెట్లు తీయడంలో సఫలమయ్యాడు. కాగా వన్డేల్లో అక్టోబరు, 2023 నుండి ఇప్పటి వరకూ ఆస్ట్రేలియాకు ఇది వరుసగా 14వ విజయం కావడం గమనార్హం. వన్డే క్రికెట్‌న చరిత్రలో వరుసగా అత్యధిక మ్యాచ్‌ల్లో గెలిచిన ఆస్ట్రేలియా రెండో స్థానానికి చేరుకుంది.

# వాణిజ్యం

## నిమిషాల్లోనే మన్బా ఫైనాన్స్ సబ్‌స్క్రిప్షన్ పూర్తి

**ముంబై, సెప్టెంబర్ 23:** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ మన్బా ఫైనాన్స్ ఐపిఒ క్షణాల్లో పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సోమవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా, కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపిఒలో భాగంగా రూ.151 కోట్లు సమీకరించేందుకు 1.26 కోట్ల షేర్లను కంపెనీ విక్రయానికి ఉంచింది. ధరల శ్రేణిని రూ.114-120గా నిర్ణయించింది. కనీసం 125 ఈక్విటీ షేర్లకు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా వచ్చిన మొత్తాలను కంపెనీ భవిష్యత్ మూలధన అవసరాలకు వినియోగించనుంది. మన్బా ఫైనాన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగానే ఎన్ఐఐ కోటా నుంచి మంచి డిమాండ్ అందుకుంది. రిటైల్ పోర్షన్ కూడా క్షణాల్లో పూర్తయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు ఎన్ఐఐ కోటా 20 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, రిటైల్ పోర్షన్ 13.41 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది.




క్యూఐబీ కోటా 1.16 రెట్లు బిడ్లు అందుకుంది. 25వ తేదీ వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉండనుంది. దీంతో మరిన్ని బిడ్లు దాఖలయ్యే అవకాశం ఉంది. మన్బా సహా ఈ వారం మొత్తం 11 సంస్థలు ఐపిఒకు రానుండగా, 14 సంస్థలు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కానున్నాయి. ఐపిఒకు వస్తున్న వాటిలో రెండు మెయిన్ బోర్డు, మిగిలినవి ఎస్ఎంఇ సెగ్మెంట్‌కు చెందినవి ఉన్నాయి.

## పెట్టుబడులకు కేంద్రంగా భారత్: పీయూష్ గోయల్

**ముంబై, సెప్టెంబర్ 23:** వికసిత భారత్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తూ ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను ఏర్పరచుకుంటోంది. ఈ తరుణంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సిడ్నీలో పారిశ్రామిక ప్రముఖులు అండ్ ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. ఇందులో భారత్, ఆస్ట్రేలియా మధ్య పెరుగుతున్న ఆర్థిక సంబంధాలను గురించి ప్రస్తావించారు. భారత్, ఆస్ట్రేలియా భాగస్వామ్య ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ, ఇరు పక్షాల మధ్య సహకారం,



భవిష్యత్ అవకాశాల గురించి చర్చించడం ఆనందంగా ఉందని గోయల్ అన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సంబంధలను బలోపేతం చేయడానికి కొత్త మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు. గోయల్ తన పర్యటనలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని ప్రముఖ డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సిఇఒ 'రాబిన్ ఖుదా'తో కూడా సమావేశమ య్యారు. ఈ సమావేశంలో ఇండియాలో డిజిటలైజేషన్ వృద్ధి గురించి మాత్రమే కాకుండా భారత్-ఆస్ట్రేలియా మధ్య డేటా మౌలిక సదుపాయాల రంగంఓ సహకారం కోసం గణనీయమైన సంభావ్యత గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను కూడా తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. భారత్ డిజిటలైజేషన్‌లో వేగంగా పురోగమిస్తోంది. కాబట్టి డేటా సెంటర్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్, టెక్నాలజీతో నడిచే మౌలిక సదుపాయాల వంటి వాటి పెట్టుబడులకు దేశం కేంద్రంగా మారింది. ఇండియా గ్లోబల్ డిజిటల్ హబ్‌గా మారాలంటే, టెక్ రంగంలో జాయింట్ వెంచర్లు, భాగస్వామ్యాల సంభావ్యత చాలా అవసరమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. గరిష్టాల వద్ద సూచీలకు కాస్త అమ్మకాల ఒత్తిడి ఎదురైనప్పటికీ, రికార్డు గరిష్టాల వద్ద ముగియడం విశేషం. సెన్సెక్స్ 85వేలు, నిఫ్టీ 26వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 339.19 పాయింట్ల లాభంతో 84,883.50 పాయింట్ల




వద్ద నిలిచింది. నిఫ్టీ 148 పాయింట్లు పెరిగి 25,939 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.55గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.62 డాలర్లు, బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. 4జి-5జి నెట్‌వర్క్ పరికరాల కోసం నోకియా, ఎరిక్సన్, శాంసంగ్ కంపెనీలకు రూ.30వేల కోట్ల విలువైన కాంట్రాక్టులు ఇచ్చిన నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు సోమవారం రాణించాయి.ఇంట్రాడేలో 14శాతం మేర లాభపడ్డ షేరు చివరికి 3.72 శాతం పెరిగి 10.86 రూపాయల వద్ద నిలిచింది.




## ప్రియారిటీ రంగాలకు బ్యాంకులు రుణాలివ్వాలి: ఆర్థికవేత్తలు

**ముంబై, సెప్టెంబరు 23:** దేశీయంగా బ్యాంకులు అవసరమైన, ప్రయారిటీ రంగాలకు రుణాలు ఇవ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకి చెందిన ఆర్థికవేత్తలు సూచించారు. దీనివల్ల బ్యాంకుల ఆస్తుల నాణ్యత మెరుగుపడేందుకు సహాయ పడుతుందని స్పష్టం చేశారు. 2006, మార్చి నుంచి 2023 మార్చి మధ్య బ్యాంకుల డేటాను అధ్యయనం చేసిన తర్వాత ఈ విషయం స్పష్టమైందని, ముఖ్యంగా స్థూల నిరర్థక ఆస్తుల (ఎన్‌పిఎ) ఆధారంగానే బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా ఉందని ఆర్థిక వేత్తలు వివరించారు. బ్యాంకుల మొత్తంరుణ పోర్ట్ ఫోలియోలో ప్రయారిటీ రంగాల రుణ వాటా ఆస్తుల నాణ్యతపై ఆధారపడి ఉంటుందని గుర్తించినట్లు ఆర్‌బిఐఆర్థిక, విధాన పరిశోధనా విభాగానికి చెందిన శాంభవి ధింగ్రా, అర్పితా అగర్వాల్, స్నేహాల్ హెర్వాడ్కర్ ముగ్గురూ ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చారిత్రాత్మకంగా ప్రాధాన్యేతర రంగాల కంటే ప్రాధాన్యత రంగాలు ఎక్కువ ఎన్‌పిఎలను కలిగి ఉన్నాయి. అయితే 2015 తర్వాత అసెట్ క్వాలిటీ రివ్యూ తర్వాత ట్రెండ్ రివర్స్ అయ్యిందని అధ్యయనం స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా కొనసాగేందుకు ప్రాధాన్యత రంగాలకు రుణాలివ్వడం ముఖ్యమని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు.

## ఉల్లి బఫర్ స్టాక్ విడుదలకు కేంద్రం ఓకే..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** దేశంలో ఉల్లి ధరలను నియంత్రించడానికి కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదివరకే సేకరించి ముందస్తుగా నిల్వ చేసిన స్టాక్‌ను హోల్‌సేల్ మార్కెట్లోకి విడుదల చేయాలని నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో దేశీయంగా ఉల్లి రిటైల్ ధరలు పెరుగుతుండడంతో కేంద్రం చర్యలు చేపట్టింది. ఢిల్లీతో పాటు మరికొన్ని ప్రధాన నగరాల్లోని హోల్‌సేల్ మార్కెట్లోక బఫర్ స్టాక్‌ను విడుదల చేయాలని నిర్ణయించినట్లు వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే సోమవారం పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రాయితీ ఉల్లిని రిటైల్‌గా విక్రయించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ఎగుమతుల సుంకం ఎత్తివేసిన నేపథ్యంలో ఉల్లి ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాం. దీంతో 4.7 లక్షల టన్నుల బఫర్ స్టాక్ విడుదలకు నిర్ణయించాం. దీంతో పాటు ఖరీఫ్‌లో పెరిగిన ఉల్లి విస్తీర్ణంతో ఉల్లి ధరలకు కళ్లెం పడుతుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఉల్లి ఎగుమతులపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తూ కేంద్రం పది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. టన్నుకు 550 డాలర్లుగా ఉన్న కనీస ఎగుమతి ధరను తొల గించింది. దేశీయంగా ఉల్లి రైతులకు మెరుగైన ధర దక్కా లన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ముడి పామాయిల్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని పెంచింది. ఈ క్రమంలోనే



దేశీయంగా ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో రూ.55 పలుకుతోంది. ముంబైలో రూ.58, చెన్నైలో రూ.60 చొప్పున విక్రయిస్తున్నారు. ఇతర ప్రధాన నగరాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉల్లిపై ఆంక్షలు ఎత్తివేసినప్పటి నుంచి ఎన్‌సిసిఎఫ్, నాఫెడ్ ద్వారా ఢిల్లీ సహా ఇతర రాష్ట్ర రాజధానుల్లో రూ.35కే కిలో చొప్పున మొబైల్ వ్యాన్ల ద్వారా కేజీ ఉల్లిని కేంద్రం విక్రయిస్తోంది. జాతీయ సగటు కంటే ఉల్లి ధర ఎక్కువగా ఉన్న నగరాల్లో రాయితీ ఉల్లి విక్రయాలు చేపట్టనున్నట్లు చెప్పారు.

## 16వ సారి డిఫెన్స్ స్టాక్ డివిడెండ్..

**ముంబై, సెప్టెంబర్ 23:** స్టాక్‌మార్కెట్లో దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు ఎల్లప్పుడూ డివిడెండ్‌ఆఫర్ చేసే కంపెనీల కోసం వెతుకుతూ ఉంటాయి. క్రమం తప్పకుండా రాబడులు అందించే కంపెనీలకు మార్కెట్లలో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటూనే ఉంటుంది. అలాగే ఇటీవలి కాలంలో డిఫెన్స్ కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్న వేళ ఒక కంపెనీ మాత్రం మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించిన డిఫెన్స్ కంపెనీల్లో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఒకటిగా దూసుకుపోతోంది. కంపెనీ తన పెట్టుబడిదారులకు డివిడెంట్ అందించడంలో పెద్ద రికార్డును కలిగి ఉంది. అయితే ఇప్పుడు కూడా కంపెనీఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇవ్వబోతోందని ప్రకటించడంతో చాలామంది పెట్టుబడిదారులు తమదృష్టిసారిస్తున్నారు. ఈక్రమంలో కంపెనీ దాదాపు 16వ సారి తన ఇన్వెస్టర్లకు డివిడెండ్ అందిస్తోంది. ఈ క్రమంలో ఒక్కో షేరుపై రూ.2.25 డివిడెండ్ ఇవ్వబోతున్నట్లు స్టాక్ మార్కెట్లకు అందించిన సమావేశంలో వెల్లడించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.